

ఆంధ్ర సచిత్ర వారపత్రిక





నీగ్రోబాలుడు

ఫొటో—పి. సి. ఎం. ఈశ్వరబాబు (మద్రాసు)



తిరువారూర్ శ్రీ త్యాగరాజుగుడి

కా ర్టూ ను లు

"[illegible]" గారి కార్టూనులు [illegible] 26—4—61 లో "[illegible]— మీరు [illegible] .... [illegible]" అన్న కార్టూనును [illegible]

[illegible]

ఉ త్త రా లు


"[illegible]—[illegible]" [illegible]

[illegible]

[illegible]

[illegible] కార్టూనులు [illegible] 'ఇన్ స్టైల్' కార్టూన్ [illegible]

"[illegible]" [illegible]



సాధ్యమా ? ఆ రోజున పదింటికి తొమ్మిది మార్కులు వచ్చిందని, ఓ రకమయిన అసంతృప్తి ఉండినది. పై కార్టూన్ చూసి తొమ్మిది మార్కులతో తప్పించుకొన్నామని ఒకవిధమైన తృప్తి. చిత్రకారుడికి హృదయపూర్వకమైన ధన్యవాదములు

సురేంద్రసింగ్ (వెల్లూరు)

*   *   *

19—4—61 తేది పత్రిక 61 వ పేజీలో వేసిన "ఆడ మగ తప్ప అంతా భోజనాన్కి రండి" అన్న కార్టూను చాలా బాగుంది చిత్రకారుడు లక్ష్మన్‌కు నా అభినందనలు.

మాచిరాజు హనుమంతరావు (విజయవాడ)

*   *   *

మనమూ—మనదేహస్థితీ

మీరు ప్రచురించే "మనము—మన దేహస్థితీ" శీర్షిక చాలా విజ్ఞానదాయకముగా ఉన్నది. అది చదివి పూర్తిగా గ్రహించేవారికి చాల ఉపయుక్తముగా ఉండును. డా. గాలి బాలసుందరరావుగారికి నా కృతజ్ఞతాభివందనములు.

డి వెంకటేశ్వరరావు (యలమంచిలి)

*

పెంపుడు జంతువులు

పెంపుడు జంతువులు శీర్షికలో పిల్లిగురించి వ్రాశారు. చాలా బాగుంది అన్నీ వ్రాశారు కాని ఒక్క విషయం వదిలివేశారు. సాధారణంగా పిల్లులు నూతిలో పడిపోతూ ఉంటాయి నూతిలో పడిన పిల్లి అందులోంచి రావడానికి చాలా అల్లరి చేసేస్తూంటుంది. అలాంటప్పుడు ఏమి చెయ్యాలి ? అలాంటి సమయంలో దెబ్బలు తగిలి నీరు పట్టడం జరుగుతుంది దానికి ప్రథమ చికిత్స ఏమిటి ? ఇట్లా పెంపుడుజంతువు లన్నిటి గురించి చెప్పమని నా కోరిక ! ఇంత మంచి విషయాలు ప్రచురిస్తున్నందుకు మీకు నా అభివందనములు.

జి. సుభాదేవి (భవానీపట్నం)

*   *   *

మీ పత్రికలో "పెంపుడు జంతువులు" శీర్షిక చాలా ఉపయోగకరంగా ఉంది. మా యింట్లో ఒక 'మైనా గోరింక' ఉన్నది. కాని దాని ఆహారం విషయం మాకు సరిగా తెలియదు. మీ పత్రిక ద్వారా 'మైనాల పెంపకం' గురించి తెలిపితే చాలా కృతజ్ఞులమై ఉంటాము.

వి ఉమాదేవి (గుంటూరు)

*   *   *

బాలసాహితి

"యుక్తి" కథలో మొదటి వాక్యములో రచయిత ఎల్. వి ఆనందరావుగారు రాయలు కర్ణాటకుడు అని వ్రాయడం చరిత్రనుంచి సంగ్రహించేరా ? చరిత్రలో శ్రీ కృష్ణదేవరాయలు ఆంధ్రుడని వ్రాసిఉన్నారు కదా ? అటువంటప్పుడు రాయలు "కర్ణాటకుడు" అని ఆ రచయిత వ్రాయడం, ఆ కథ ఆంధ్రపత్రికలో ప్రకటిం

ఉత్తరాలు

... ఇంత సులువుగా లేదు. విద్యార్థి పత్రిక ద్వారానే తెల్పగలిగింది. పాఠకుల అభిప్రాయాన్ని పరిగణించ కోరుచున్నాను.

కె. ఎల్. భూషణ్ (వి. రాజుపల్లి)

* * *

కథగాని కథ

"ప్రేమ్య సంసారం" (కథగాని కథ) చదువుతుంటే 'మన్‌మోహన్‌' గారికి ఈ సంఘటన జ్ఞాపకం వచ్చి ఎలా వ్రాసుకున్నట్టుంటుందో దానికి రెట్టింపుగా నేను నవ్వానంటే నమ్మండి.

వి. రాజేశ్వరరావు (గుంటూరు)

* * *

విడాకులు

విడాకులు : మన సమాజం. అనే వ్యాసం చాలా బాగుంది. నేటి సమాజంలో స్త్రీలు ఉన్నత విద్యను పొంది, విడాకులు కావాలంటున్నారు. వివాహం విడాకుల విషయంలో మన దేశంలో కంటె విదేశాలలో స్త్రీ పురుషులకు విస్తృత మైన స్వాతంత్ర్యాలున్నాయని, అందువల్ల మన దేశం లోనూ విడాకుల చట్టం ఇంకా బాగా సవరించి వెయ్యడం అవసరమని అని వ్రాశారు. అట్లా కాక భార్యాభర్తల మధ్య పొరపొచ్చాలొస్తే వాటిని సరిదిద్దుకొని కలిసిమెలిసి ఉండమని సూచిస్తే మంచిదిగాని, విడాకులను ప్రోత్సహించడం బాగుం డదు.

కె. వి. జయసుజాత (ఇ. గోదావరి)

* * *

సందేహం

నా మిత్రులలో కొందరు శ్రీ వి. నాగేశ్వర రావును ఎన్‌టి. ఆర్. అని మరికొందరు కాదనియు వాదించుచున్నారు. ఇందును గురించిన నిజ మేమిటో తెలుపగోరుచున్నాను.

కె. సుందరం (మద్రాసు)

మీ సందేహాన్ని మేము నివృత్తి చేయ లేము.

కథలు

"ముగులు" కథ నిక ఉత్తమంగా వుంది కథా సంవిధానాన్ని చక్కగా రూపొందించిన రచయితగారికి పత్రిక ద్వారా నా అభినందనలు అందజేస్తున్నాను.

బి. జి నరసింహమూర్తి (జోహరాపురము)

* * *

"రాగరేఖలు" అను కథ పత్రికకు మణిహారమ్మైంది. తన కోసం తమ సుఖా లన్నీ వదులుకుని చదువు చెప్పించి, తనకేలోటు రాకుండా గారాబంగా పెంచి పెద్దజేసిన అన్నా వదినల ఆశలను, తనను నిర్మలంగా ప్రేమించిన ఒక అమాయుక బాలికకు చేసిన వాగ్దానంకొరకు త్రోసిపుచ్చి తన ఆశయాన్ని నెరవేర్చుకున్న ఒక ధీశాలికథను సమంజసంగా చిత్రించారు కథా రచయితయ్యైన శ్రీ చంద్రంగారికి పత్రిక ద్వారా నా అభినందనలు పంపుతున్నాను.

పిటూరి ప్రేమకుమార్ (డేహ్రాడూన్)

* * *

"రాగరేఖలు" అను కథ మనోరంజకముగ నున్నది మూఢ ఆచారములు, కుల మత భేదములతో క్రమ్మగుచున్న ప్రాచీన కాలపు మానవుల హృదయమునకు, నవీన యువకుల ఎదకుగల భేదమును చూపినందులకు రచయిత చంద్రం గారికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు

పి ధర్మపాల్ (తెనాలి)

* * *

మా అభిమాన ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఈమధ్యనుంచి మేమనుకున్నంత విధంగా లేకపోవుటకు చాలా చింతిస్తున్నాము. అందుకు కారణం మంచి కథలు లేకపోవడం, కేవలం నిరాశతో గూడిన అర్థం పర్థంలేని కథలు ప్రచురిస్తున్నారు పాఠక లోకాన్ని విసుగెత్తిస్తున్నారు. ఇకనుండైనా మంచి కథలతో ఆకర్షించే విధంగా పాఠకులకు అందిస్తారని నా ఆశ.

మందాళ వెంకటేశ్వరరెడ్డి (సంగంజాగర్లమూడి)

* * *

కా కృ శర్మగారు వ్రాసిన 'సంఘసేవ' అన్న కథ చాలా చక్కగా ఉన్నది. ఇందులో శర్మగారు స్త్రీలసహజమ్మైన లక్షణాలు విమర్శించారు. వారికి నా హృదయపూర్వక అభినందనలు.

తోట తులసీదాసు (కొత్తగూడెం)

* * *

శ్రీ కా కృ శర్మగారు వ్రాసిన "సంఘసేవ" అన్న కథ బాగుగా ఉన్నది కాని, కథ చివర మూర్తి పంతులు వారి సతీమణి దారినపోతున్న పాలవాడిని పిలిచి చిక్కటి పాలు వాడుకగా యిమ్మని నిర్ణయించుకున్నట్లు వ్రాసినారు అలా కాకుండ చిక్కటి పాలు వాడుకగా శంకరయ్య వద్ద తీసుకొనుటకు నిర్ణయించినట్లు వ్రాసిఉన్న ఎడల చాల బాగుగా ఉండెడిది.

ఆర్. డి. బాజారావు (హైదరాబాద్)

* * *

"అంతిమ విజయం" అన్న కథ బాగా ఉంది కాని రచయితగారు వాల్తేరు వాతావరణం వ్రాస్తూ "ఒరేయి రావూ, మీరు బయలుదేరుతున్న బండి పేరేమో తెలుసా "గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్" అని వ్రాశారు. వాల్తేరులో జి. టి. ఎలా వచ్చింది చెప్మా ?

కె. ఎ. రెడ్డి (నాగపూర్)

* * *

వారపత్రికలో కథలు నాలుగే అయినా కమ్మగా ఉన్నాయి. అందులో "అంతిమ విజయం" 'ప్రణయావేశం' కథలు కథకాని కథల్లా వాస్తవానికి దగ్గరలో ఉన్నాయ్ చదువుచున్నప్పుడు పాత్రలు కళ్ళ ముందు కదిలారు. రచయితలు శ్రీరంగధామ్, చంద్రం గార్లకు నా హృదయపూర్వకఅభినందనలు.

కుమారి వంకినేని అన్నపూర్ణ (ఏలూరు)

* * *

ఫిజిక్స్ విద్యార్థినైన నాకు "అంతిమ విజయం" అన్న కథలో కొన్ని అసందర్భ విషయాలు కనబడ్డాయి ప్రతి ఫిజిక్స్ విద్యార్థికి పుస్తకము "నాన్—కండక్టరు—ఆఫ్—ఎలెక్ట్రిసిటీ" అన్న విషయం తెలుసు. రచయిత వారి కథలో పుస్తకానికి అది ఉన్నట్లుగా వ్రాయలేదు అయినప్పటికి 'హిరోయిన్" గారు దానిలోకి (పుస్తకం) కరెంటును ఏ పద్ధతిని అనుసరించి పంపించారో తెలియదు. కేవలం తన కథ కోసం ఇటువంటి అసాధ్యములను సాధ్యములుగా మార్చడం శోచనీయం

కె. సంతోష్‌రెడ్డి (రాజమండ్రి)

* * *

"భ్రష్టయోగి" కథ ఎంతైనా బాగుంది, సుబ్బన్నపాత్రలో ఎక్కడా లేని మంచితనం ఎంతైనా ఉట్టిపడుతూన్నది అటువంటి వ్యక్తులు ఈ రోజుల్లో మచ్చుకు కూడా కనిపించరంటే విచిత్ర మేమీ కాదు

వుడతా రాధాకృష్ణమూర్తి (మంగళగిరి)

* * *

"భ్రష్టయోగి" కథలో పెద్దిభొట్ల సుబ్బరామయ్యగారు సుబ్బన్న నిలువవేసిన సొమ్ములో తొంబై శాతం చెల్లదని వ్రాసినారు ప్రభుత్వం పచ్చుకోడలు, అణాలు, అర్ధణాలు రద్దు చేస్తున్నట్లు ముందుగా ప్రకటించిన విషయం, ఆ ప్రకటనకు ప్రజలలో నాణముల (పచ్చువి) చలామణికి పడిన పాట్లు సుబ్బన్నకు తెలియనట్లుగా వ్రాసినారు తెలిసినట్లయితే సుబ్బన్న తప్పకుండా పచ్చునాణెములు మార్చే ఉండవలసింది. నిత్యమూ సొమ్ముతో మెలిగే వ్యక్తికి ఈ విషయం తెలియకపోవడం శోచనీయం. ఈ విషయం మినహా కథ చాలా బాగుంది


బి. సి రామారావు (రాజమండ్రి)

* * *

"భ్రష్టయోగి" కథ చాలా బాగున్నది. కథా కల్పన కానరానీయకుండా సహజత్వముట్టిపడే సరళ భాషతో చాలాభాగం వ్రాశారు. రచయిత పెద్దిబొట్ల సుబ్బరామయ్య గారికి నా ధన్యవాదాలు తెలుపగోరుచున్నాను.

డి. నాగులు నాయుడు (అరక్కోణం)

★




కాల్గేట్ వాడి నోటినించి దుర్వాసన
రాకుండా చేసుకోండి
రోజంతా దంతక్షయం
రాకుండాకూడా కాపాడుకోండి!
కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన
మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ
క్రిములను 85 % వరకు తొలగించును
DENTAL CREAM
COLGATE
TOOTH POWDER
✔ నోటి దుర్వాసనను పోగొట్టును
✔ దంతక్షయమును నిరోధించును
✔ పళ్లను మెరుస్తూ ఉండేలా ఉంచును
COLGATE DENTAL CREAM
నోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు
ప్రపంచములో ఏ యితర పళ్లు తోముకొనే క్రీమ్ కన్నా కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితము
1908

★

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపాదకుడు:
శి. రాధాకృష్ణ

★

సంపుటము 55
సంచిక 36

17-5-61
బుధవారం

ప్లవసం॥ అధిక జ్యేష్ఠ శుద్ధ తదియ

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0


★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి,
మదరాసు-1.


విషయానుక్రమణిక

ముఖచిత్రం

అభినేత్రి సావిత్రి



బలాబలాలు చూసుకుందాం!
ఆ! –
అనవసరం.
మునుగుతున్న
పడవ..
కాంగ్రెస్
OOMMEN



పగిలిన కళ్లజోడు

— చక్రవర్తి రంగస్వామి

ఏమా_వున్న కృష్ణారావును పలకాయించి చూస్తున్న లక్ష్మీకాంతమ్మగారు అతను ఇంట్లో అడుగు పెట్టగానే "మున్నేనా నాయనా, ఎవరా అ వచ్చేది—అని చూస్తున్నాను. ఈమధ్య దూరపు చూపు బాగా తగ్గిపోయినట్టుంది" అన్నది అంతలోనే.

"కంటి డాక్టరుచేత కళ్ళు పరీక్ష చేయించి మంచి కళ్ళజోడు తెప్పిస్తాను—, పదవకుండా చెప్పుతూ పెట్టుకోవాలి మరి" అన్నాడు కృష్ణారావు.

"కొన్ని తరువాత పెట్టుకోక తప్పుతుంది!" అన్నది—అనే కళ్ళజోడు ఉపయోగించటం ఇష్టం లేకపోయినా, తప్పనిసరైనందుకు విచారంగా

పూర్వకాలపు అమాయకత్వం, శుచి శుభ్రతలూ, ఆచార వ్యవహారాలూ, మాట తీరూ, అపేక్షలూ లక్ష్మీకాంతమ్మగారిలో మూర్తీభవించినట్టు కనబడతాయి

దారం గుచ్చటానికి, మునుపు చేసిన ప్పుడు పుస్తకం చూసి "రామా, కృష్ణా" అనుకో దానికి కళ్ళజోడు లేనిదే ఇక సాగదని ఆమె ఒక నిర్ణయానికి వచ్చింది

కాని డాక్టరుచేత కళ్ళు పరీక్ష చేయించుకోవా లంటే ఆమెకు ఎలాగో కష్టం అనిపించింది.

డబ్బు ఇవ్వటం, కళ్ళజోడు తెచ్చుకోవటం అనే పనికి డాక్టరు దగ్గరకే వెళ్ళటం పెద్ద అర్భాటంగా తోచింది ఆమెకు.

డాక్టరు సలహాతో తీసుకొనే కళ్ళజోడు ప్రాముఖ్యత, సారం, ఆమెకు తెలియదు

ఆమెకు తన చిన్నతనంలో పుట్టింట్లో ఉండే ఒకేఒక చత్వారపు కళ్ళజోడు అప్పటి అందరి ప్రజల చత్వారానికి ఉపయోగపడటం మెరపులా

వలసిన గురిని తప్పించివేసింది

కొడుకు నిద్దర్లో ... కొడుకు ఆఫీసుకు వెళ్ళగానే ... ఆ కళ్ళ తన ఒడికి పోయింది, కోడలు లోపల ఏదో పని చూసుకుంటోంది

లక్ష్మీకాంతమ్మగారు వీధి లోపల బయట గుమ్మంలో నిల్చొని చూస్తూ తన దృష్టి పరీక్షించుకొంటోంది

ఇంతలో ఒక కళ్ళజోడు బొట్టు వేసివున్న ట్రంకుపెట్టెను చేత పట్టుకొని ఇంటి ముందునుండి ఒకపెద్ద మనిషి పోతున్నాడు. ఆ పెద్దమనిషి కళ్ళకళ్ళజోడు పెట్టుకొని కోటు వేసుకొని ఉన్నాడు. ఆమె సత్వరంగా చూడటం గ్రహించిన అతను "మంచి కళ్ళజోళ్ళు ఉన్నాయ్ తీసుకుంటా రా, అమ్మా!" అన్నంతలో గౌరవంగా పలకరించాడు.

పగిలిన కళ్లజోడు

"ఆహా ! ఉన్నాయండీ !" అని వసారాలోకి వచ్చి కూర్చొని పెట్టె తెరిచి ఒక అర్థ చంద్రాకారంలో ఉన్న ఖాళీ ఫ్రేము ను యిచ్చాడు. ఆ ఫ్రేమును అతను చెప్పిన విధంగా పెట్టుకొని అతను యిస్తున్న కళ్లద్దాలను మారుస్తూ, చివరకు తనకు సరిగా ఉన్నట్లు తోచిన జోడును ఆమె ఎన్నుకొన్నది. అతను చెప్పిన వెల యివ్వటం, సెలవు తీసుకొని అతను వెళ్లటం జరిగాయి.

సాయంత్రం ఉష బడినుంచి వస్తూనే "నానమ్మా, కళ్లజోడుకొనుక్కున్నావా ? అహ !ఎంత బాగున్నావూ !"అనిసంతోషాన్ని వెలిబుచ్చింది.

కృష్ణారావు ఆఫీసునుంచి వస్తూనే చూచి మనస్సులో బాధపడ్డాడు—"కంటి డాక్టరుచేత పరీక్ష చేయించి సరైన జోడు తేవాలనుకుంటే, అలా చెయ్యనివ్వకుండా ఏదో ఒక జోడు కొనుక్కున్నదే" అని అతని విచారం.

"కళ్లజోడు ఆ గుడ్డివాడి దగ్గరే కొనుక్కున్నావా అమ్మా ?" అని అడిగాడు.

"గుడ్డివా డెవరూ ? నిక్షేపంలాంటి కళ్లజోడు వ్యాపారి దగ్గర కొంటేనూ?" అనిఅన్నది.

"వాడే ! ఆ నిక్షేపంలాంటి కళ్లజోడు వ్యాపారి.—నల్లకళ్లజోడు పెట్టుకుని, ట్రంకుపెట్టె పట్టుకుని యింటింటికి తిరుగు తుంటాడే, వాడేకదూ ? వాడి దగ్గరేనా నువ్వు కొన్నది ?" అని రెట్టించి అడిగాడు.

"వాడేనేమో ! నాకేం తెలుసూ వాడు గుడ్డివాడని ? కళ్లు పరీక్షచేసి ఏమిటో ట్రూకొనుట, ఎంతో మంచివని జర్మనీ అద్దాలు యిచ్చి వెళ్లాడు. ఎంతో మర్యాద తెలిసిన మనిషిలా కనబడ్డాడు" అన్నది.

"వాడికో కన్ను లేదు. అందుకనే నల్ల కళ్లద్దాల జోడు తగిలించుకున్నాడు. ప్రాణం పోయినా వాడానల్ల కళ్లద్దాల జోడుతీయడు. మొదటఆ జోడు కోసం వెళ్లే, ఆ వ్యాపారంలోకి దిగాడుఅన్నాడు.

"పోనీ, ఎలాగో బతుకుతున్నాడు, కన్ను లేక పోయినా, పాపం" అన్నది వాడిమీద ఎంతో దయ పొర్లిపోతున్నట్లు.

* * *

ఉష అప్పుడప్పుడూ ఎవ్వరూ చూడకుండా నాయనమ్మ కళ్లజోడు పెట్టుకొనేది రహస్యంగా. తనకు కూడ ఒక మంచి కళ్లజోడు ఉంటే ఎంత బాగుంటుందో అనుకుంది.

లక్ష్మీకాంతమ్మ గారికి ఆ కళ్లజోడు ఎంత వరకు పనికొచ్చిందో చెప్పటం కష్టం. పుస్తకం చదివేటప్పుడు కళ్లజోడును నుదుటిమీదికి నెట్టి చదువుకునేది. చదువు పూర్తి అయ్యాక మళ్లీ యథాస్థానంలోకి సర్దుకునేది.

సూదిలో దారం గుచ్చేటప్పుడూ, బియ్యంలో రాళ్లు ఏరేటప్పుడు కూడా కళ్లజోడు స్థానం ముఖంమీదే కాని, కళ్లమీద కాదు.

"అన్నంలో రాయి వచ్చింది" లాంటి—ఆ కళ్లజోడుకు వ్యతిరేకంగా ఉండే మాటలు ఎవరు మాట్లాడినా ఆమె సహించదని అందరికీ తెలిసిపోయింది ఆ యింట్లో.

ఒకరోజు పెట్టుకోడానికి ప్రయత్నం చేస్తున్న ఉష చేతుల్లోంచి కళ్లజోడును లక్ష్మీకాంతమ్మ నెమ్మదిగా లాక్కోటంలో జారి భాగవతంమీ ప్రీటమీదా, అరుగుమీదా, చివరకు గచ్చుమీదా—పడినా—అది పగలలేదు.

లక్ష్మీకాంతమ్మగారు విప్పారిన ముఖంతో కళ్లజోడును చూస్తూ "ఈ జీవుడు మొండి ఘటం" అని సంతోషాన్ని ప్రకటించింది.

ఆ జోడు పగలనందుకు మనుమరాలిని ముద్దు పెట్టుకునితాయం కూడా పెట్టి బడి కిపంపించింది.

మర్రోజు బడికి పోతూ ఉష తన పుస్తకాలతోపాటు నాయనమ్మ కళ్లజోడును కూడ సంచిలోకి సర్ది ఎవరికీ తెలియకుండా బడికి తీసుకుపోయింది.

తన తరగతి పిల్ల లందరినీ పేరు పేరునా పిలిచి అందరికీ చూపించింది సంతోషంగా.

అందరూ ఒక్కొక్కసారే పెట్టుకొని నెమ్మదిగా చూసి, "పెట్టుకోడానికి బాగానే ఉంటుంది కానీ, చూడటానికిబాగుండదు" అని తీర్మానించారు.

ఆ తీర్మానం ఉష మనస్సుకు ఎంతో చిన్నతనమనిపించింది. ఆ కళ్లజోడుమీద యిదివరకున్న గౌరవం పోయింది ఉషకు.

స్కూలు వదలగానే యింటికి పరుగెత్తుకుంటూ వెళ్లి "ఇదిగో నానమ్మా, నీ కళ్లజోడు. పెట్టుకోడానికి మంచిదే కాని, చూడటానికి బాగుండదు" అని ముఖం చిట్లించి "పొద్దుట్నుంచీ కళ్లజోడు లేకపోతే పిచ్చిపట్టినట్లుందే" అంటున్న నాయనమ్మ చాపిన చేతుల్లోకి విసిరి వేసింది.గురితప్పికళ్లజోడుక్రిందపడి—పగిలిపోయింది.

పగిలిన కళ్లజోడును చూచి ఉష ఏడుపు సాగించింది—తనే పగలగొట్టిం దంటారని.

లక్ష్మీకాంతమ్మ గారికి యిక విచారాన్ని ప్రకటించటానికి వీలులేకపోయింది. ఎందువల్లనంటే, ఉషను సముదాయించవలసి వచ్చింది.

"పగిలిపోతే పోయిందిలే, ఏడవకమ్మా—ఉషా" అని దగ్గరకు తీసుకుని కళ్లు తుడిచింది.

కళ్లజోడు పగిలిపోయినందుకు కృష్ణారావు దంపతులు లోలోపల చాల సంతోషించారు.

కృష్ణారావు మర్రోజు ఆఫీసుకు సెలవు పెట్టాడు. ఎందుకో ఎవరికీ తెలియదు.

కొంతసేపటికి ఆటోరిక్షా వాకిట్లో వచ్చి ఆగింది.

కృష్ణారావు "అమ్మా, వచ్చి రిక్షాలో కూర్చో. కంటి డాక్టర్ దగ్గరకు వెళ్లి మంచి కళ్లజోడు తీసుకుందువుగాని" అని తొందర పెట్టాడు.

"నన్నెందుకు తిప్పలు పెడతావురా ! ఆ పగిలిన కళ్లజోడు తీసికెళ్లి, ఆ కంటిడాక్టరెవరో ఆయనకు చూపించి అలాంటిదే యింకోటి పట్టుకురాకూడదూ !" అని విసుగ్గా అన్నది.

కృష్ణారావు వచ్చి, నవ్వును తెలీనీకుండా—'అలా వీలులేదు. నీకు తెలీదు. వెళ్లి రిక్షాలో కూచో" అని గట్టిగా అన్నాడు.

"సరే, నామాట నువ్వు విననప్పుడు, నీమాట నేనన్నా వినకపోతే ఎలాగూ మరి" అని అంటూ పగిలిన కళ్లజోడుకు కృతజ్ఞతగా చెమ్మగిల్లిన కళ్లతో రిక్షాలో కూచుంది లక్ష్మీకాంతమ్మగారు.

ఇంతలో ఎక్కడనుంచో పరుగెత్తుకుంటూ వచ్చి ఉష నాయనమ్మ ఒడిలో కూచుంది.

కృష్ణారావు కలకల్లాడుతున్న ముఖంతో మాతృ

ఢిల్లీలో స్వేచ్ఛగా పెరిగిపోతున్న మురికివాడలు: సంఘసేవా కార్యకర్తల ఆర్భాటం



వినువీధిలో విజయహారి అలాన్ షెపర్డ్

ప్రధాన మంత్రి మహా క్షణచిత్తులు. అందుకే వారి చిత్తం ప్రస్తుతం మురికిపేటల నిర్మూలనలో మునిగివుంది. ఇటీవల భారత వాణిజ్య మండలుల సమాఖ్య వార్షిక సమావేశంలో, ఆయన, చెత్త చిత్తాల మధ్య మహా భవనా లుండటాన్ని విమర్శిస్తూ ప్రసంగించటంతోనే ఈ కొత్త అభిప్రాయం సూచనప్రాయంగా తెలిసింది.

ఢిల్లీలో మురికిపేటల సమస్య కొత్తదేం కాదు. గత 30 సంవత్సరాల నుంచి ఇది ముదురుతూనే ఉంది. పాత ఢిల్లీకి కె. ఎస్. సెల్హా అనే పార్సీ ఆరోగ్య శాఖాధికారి ఉండేవారు. మొట్టమొదటగా మురికి నిర్మూలనోద్యమం సాగించింది ఆయనే. ఆయన విధానాలు బాగానే ఉండేవి. బాగా జనసమ్మర్దంతో క్రిక్కిరిసిఉన్న ప్రాంతాల జనాన్ని బయటికి పంపి ఈ సమర్ధ ప్రదేశాలను పడగొట్టాలని పథకం తయారు చేశారు. అయితే ఒకప్రక్క ఈ పనులు సాగించేందుకు, పాత ఢిల్లీ పురపాలక సంఘానికి ధనరాహిత్యం, ఇంకొకప్రక్క మురికిపేటలంటే మహా ప్రేమ గల స్వప్రయోజనపరులు అడ్డురావటం జరిగింది.

ఈ మురికిప్రాంతా లనేవి సాగాయి, ఇంకా సాగుతూనే ఉన్నాయి. మనతోపాటు వాటికి కూడా స్వాతంత్ర్యం వచ్చి పాపం చాలా అభివృద్ధిలోకి వచ్చాయి. నిజానికి భారతదేశాభ్యున్నతికి నిదర్శనమైన 'కొత్త ఢిల్లీ' అనబడే మహానగరం, మురికిపేటల మయం కావటంలో చాలా ముందుకు పోతోంది.

ఈ మురుగు తొలగింపులో కొత్త సిద్ధాంతం ఒకటి బయలుదేరింది. మురికి ప్రాంతాలలో అభివృద్ధి కలిగించటం మంచిదే కాని, అందులో ఉండే జీవజాలాల ప్రశాంతతకు మాత్రం భంగం కల్గించకూడదట. ఈ మహా మానవత్వ సిద్ధాంతం అమలుకోసం మురికివాడల్లో పాత పాయిఖానాలకు బదులుగా కొత్తరకం ("వాటర్—బార్న్" పాయిఖానాలు) నిర్మించటం జరిగింది. ఇవి సరిగ్గా పది రోజులకల్లా పాడైపోయి పరిస్థితి వెనకటికన్న మరీ అధ్వాన్నంగా తయారైంది.

గాంధి సమాధి ప్రాంతంలో కొత్తగా నిర్మించిన ఒక మురికిపేటలో ఇటీవల అగ్నిప్రమాదం జరిగింది. ప్రధానమంత్రి ఈ ప్రమాదం జరిగిన స్థలాన్ని సందర్శించారు. తరువాత ప్రదేశమంతా సంఘసేవకుల ప్రదర్శన మైదానంగా తయారైంది. ఉన్నత కార్యదర్శి భార్య శ్రీమతి రాజన్ నెహ్రూ, రాజకుమారి అమృతకౌర్ ఈప్రదేశాన్ని తిలకించారు. ఈ విషాద సంఘటనవల్ల శ్రీమతి రాజన్ నెహ్రూ ఎంతగా బాధపడిందంటే, ఒక అనాథ బాలుణ్ణి పెంచుకోటానికి (తరువాత ఆక్స్‌ఫర్డులో చదివించటానికి కావచ్చు) కూడా సిద్ధపడింది. ఈ సందర్భంలో ఆవిడగారు చేసిన ప్రకటనలో ప్రతి అక్షరాన్ని గూడా, పత్రికా విలేఖర్లు ఆకలిగొన్న పులుల మాదిరిగా వ్రాసుకున్నారు. మరికొందరు సంఘసేవకులు ఇలాంటి సదవకాశానికి ఎదురు చూస్తున్నారు.

మొహమాటం విడిచి మాటాడదాం. అసలు ఈ సౌభాగ్యవతులు లాంటి సంఘసేవా పరాయణు

(52 పేజీ చూడండి)

మాటలు: శ్వాసకోశం

శరీరంలో (1) శిరస్సు, (2) కాండము, (3) కాళ్ళు చేతులు అని మూడు ప్రధాన భాగము లున్నవని ఇదివరలో తెలుసుకున్నాము. అందులో కాండమును, కోశ్చించిన బూరెల మూకుడు వంటి ఆకారంగల దయాఫ్రమ్ అనే కండరము, పైన వక్షభాగంగాను, క్రింద ఉదరభాగంగానూ విభజిస్తుందని కూడా తెలుసుకున్నాము. వక్షోదర భాగములలో ఉన్న కండరముల సంకోచ వ్యాకోచ ములవల్లనే ప్రధానంగా ఊపిరితిత్తులు గాలితో పూరింపబడడం, గాలిని వదిలివేయడం జరుగుతున్నది. శ్వాసకార్యనిర్వహణంలో రక్తం ద్వారా ఆక్సిజన్ (Oxygen) శరీర ధాతువులకు చేరి శరీరకార్యక్రమానికి కావలసిన శక్తి ఉత్పన్నం అవడమే కాక, ఎంత శక్తితో, ఎంత వేగంతో గాలి లోపలికి వెళ్ళి గుండా పోతే కావలసిన శబ్దం ఉత్పత్తి అవుతుందో ఆవిధంగా గాలి శరీరం నుంచి పోవడం కూడా జరుగుతున్నది. రోగాలవల్ల, శ్వాసకోశం వెడల్పవుట శబ్దోత్పత్తి లోపభూయిష్టమో అసాధ్యమో అవుతుంది. అందువల్ల, శ్వాసకు అవసరములయిన కండరము లను గురించి, అవి పనిచేసే విధానాన్ని గురించి కొద్దిగా తెలుసుకోవాలి.

కాండం పూర్వభాగమైన వక్ష భాగము (Thorax) కొన్ని ఎముకలు, కండరములు, పొరలు కలిసి ఏర్పడిన పెట్టెవంటిది. కాని పెట్టె ప్రక్కలు కదలవు, సాగవు. వక్ష భాగంలో కొన్ని శల్యములు పైకీ, క్రిందికీ, ముందుకూ వెనుకకూ కదులుతవి.

వక్షభాగం ఆకారం, తల్లక్రిందులుగా ఉంచిన పూలతొట్టె ఆకారం కలది. దీని పై ద్వారం ట్రాకియా (Trachea) అనే ప్రధాన శ్వాస నాళంలోకి తెరుచుకొని ఉంటుంది. ట్రాకియా పై ద్వారం నోటికి వెనుకభాగమైన ఫేరింగ్సులోకి తెరుచుకొని ఉంటుందని ఇదివరకే చెప్పేను. థోరాక్సు వెనుకవైపున వెన్నుతో ఒకభాగ మున్నది. దీనినే వక్షభాగము అంటారు. ఇందులో 12 వెన్నుపూసలు ఉన్నవి. మెడలో చూసి నట్లుగా వెన్నుపూస నిర్మాణంలో ఎముకతో నిర్మిత మైన ఒక దిమ్మ. దానిమీద ఆర్చిలాగా ఒక శల్య నిర్మితి ఉంటుంది. ఈ ఆర్చికి ఇరుప్రక్కలా, వెనుక వైపునా మూడు కొమ్ములు ఉంటవి. ఇందులో ప్రక్కన ఉండే కొమ్ములకు ప్రక్క ఎముకలు అతుక్కొని ఉంటవి. ఈ ప్రక్క ఎముకలు అర్ధ వలయాకృతి కలవి. వీటిలో మొదటి ఏడు, ముందు వైపున, స్టెర్నం (Sternum) అనే ఎముకను అతుక్కొని ఉంటవి. ఈ స్టెర్నం పెద్ద లేవముల్లు ఆకారం కలది. వెన్నుపూసల వెనుక కొమ్ములకు వీపులో ఉండే కండరముల మొనలు అంటిపుంటవి. వక్షభాగంలో పన్నెండు ప్రక్క ఎముకలు ఉన్నా, అన్నీ ముందువైపునా స్టెర్న మును అంటివుండవు. ఎనిమిదవ ప్రక్క ఎముక 7 వ ప్రక్క ఎముకను, 9 వది ఎనిమిదవ దానినీ 10 వది 9 వ ప్రక్క ఎముకనూ అంటిఉంటున్నా అంటే పదవ ప్రక్క ఎముక క్రింది మూడు ప్రక్క ఎముకల భారాన్ని వహిస్తుందన్నమాట. 11 వ, 12 వ ప్రక్క ఎముకలు వెనుక వెన్నును అంటిఉన్నా ముందువైపు వ్రేలాడుతూ ఉంటవి. ఈ పై వర్ణన వలనంగానే థోరాక్సు ఒక పంజరం వంటిదనీ, దాని వెనుకప్రక్క, ముందు ప్రక్క కంటె పొడుగైనగదనీ తెలుస్తుంది. అట్లాగే దీని క్రిందివైపు పైవైపూ కంటె పెద్దది. థోరాక్సులో పైకి పోయినకొద్దీ ప్రక్క ఎము కలు చిన్నవై పోతవి.


ఈ అస్థిపంజరము పై ద్వారమును కంఠంలో



ఉండే, ట్రాకియా దాని వెనుక ఉన్న ఈసాఫెగస్ అనే ఆహారనాళము, రక్తనాళములు, కండరములు నిలిపివుంచుతవి. క్రిందివైపున దయాఫ్రమ్ అనే కండరం మూసివుంచుతుంది. ప్రక్కలను చర్మము దానిక్రింద ఉండే, పొరలు ప్రక్క ఎముకల మధ్యన ఉండే కండరములు ఆపివుంచుతవి. థోరా క్సులో రెండు ప్రక్కలా రెండు వూపిరితిత్తులూ వాటి మధ్య హృదయము, దానిని అనుసరించి ఉన్న రక్తనాళములూ, ట్రాకియా క్రింది భాగము ఈసాఫెగస్ క్రింది భాగమూ, నరములు, మరి కొన్ని నిర్మితులూ ఉంటవి. వూపిరితిత్తులను క్రమ్మి ప్లూరా (Pluera) అనే పొర రెండ మడతలుగా ఉంటుంది, ఈ రెండు మడతలలో పై పొర థోరాక్సు లోపలివైపును కప్పి ఉంటుంది. ఈ రెండు మడతల మధ్య శూన్య ప్రదేశము ఉన్నది. అంటే ఇందులో గాలి కూడా ఉండదన్నమాట (Vacuum) కాని ఈ పొరలు ఇన్ఫ్లేం అయినప్పుడు ప్లూరసీ (Pleuricy) లేక ప్లూరైటిస్ అనే వ్యాధి ఏర్పడుతుంది. దాని ఫలితంగా ఆ పొరల మధ్య నీరు చేరవచ్చును. ఆ వివరములు ఇంకా విపు లంగా శ్వాసకోశ వ్యాధులు చర్చించేటప్పుడు వివరిస్తాను. కాని, ఈ పొరలు ఇన్ఫ్లేం అయినప్పుడూ ఇక్కడ నీరు చేరినప్పుడు ఉచ్ఛ్వాస నిశ్వాసములు కష్టమై మాటలు ఉచ్చరించడం చాలా కష్టమౌ తుంది. శ్వాసకార్య క్రమమును లోప భూయిష్టం చేసే వ్యాధు లన్నిటిలోనూ మాటలాడ్డం కష్టమే అవుతుంది.

థోరాక్సు క్రింద ఉదరభాగము ఉన్నది. ఈ ఉదరభాగము పీపా వంటిది. దీనిపైన దయా ఫ్రమ క్రింద తొంటె ఎముకలు వాటిమధ్య ఉండే నిర్మితులూ, వెనుక వెన్నుపాముతో జఘన భాగమూ, పేక్రము, కాళ్ళిక్కు ముందు, చర్మ పరి రక్షితములయిన కండరములు. పెరిటోనియము (Peritoneum) అనే పొర, వాటి మధ్య రక్త నాళములూ, నరములూ, ఉంటవి. ఉదరకుడ్యము (Abdominal Wall) లో ఉన్నకండరములు ముఖ్యంగా ముందు ఉన్న కండరములు సంకో చించినప్పుడు ఉదరాంతర ప్రదేశము చిన్న దౌతోంది. దాని ఫలితంగానూ తన సంకోచ ఫలి తంగానూ, దయాఫ్రమ పైకి నెట్టబడుతోంది. ఈ కండరములు, వ్యాకోచించినప్పుడు ఉదరము లోపలి ప్రదేశము పెద్దదౌతుంది. దయాఫ్రమ క్రిందికి దిగుతుంది. థోరాక్సులో ప్రక్క ఎముకల మధ్య రెండు విధములయిన కండరములు ఉన్నవి. ఇవి పైన క్రింద కూడ ప్రక్క ఎముక అంచు లను అంటుకొని ఉంటవి. ఇందులో ముందున్న కండరముల వరుస పై నుండి ఏటవాలుగా శరీర మధ్యరేఖ వైపుకు ప్రాలి ఉంటుంది. ఇవి ప్రక్క ఎముకల ముందువైపున ఉంటవి. ఈ విధంగానే

(14-వ పేజీ చూడుడు)



కథ కాని కథ

పండిసాక్

(మొదటి బహుమతి రు. 10 లు)

నేను ఐదవఫారం చదివే రోజులలో మా క్లాసులో గోవిందుడు అనే కుర్రవాడు ఉండేవాడు. వట్టి అమాయకుడు. ఒక రోజున మా స్కూలుకు ఇన్‌స్పెక్టరుగారు వచ్చారు. అన్ని క్లాసులు చూశాక మా క్లాసుకు వచ్చారు. అప్పుడు మాకు తెలుగు మాస్టారు పాఠం చెబుతున్నారు. ఇన్‌స్పెక్టర్‌గారు కర్మంజాలక గోవిందుని ప్రశ్నలు అడగడం మొదలు పెట్టారు. వాడు వీటికి సమాధానం చెప్పటం లేదు. ఆఖరికి ఇన్‌స్పెక్టర్‌గారు 10 (పది) మధ్యన సున్నా పెడితే ఏమి అవుతుందిరా? అని అడిగారు. గోవిందుగాడు టకీమని పండిపాక్ అని జవాబు చెప్పాడు. మేమంతా గొల్లున నవ్వాం. మాస్టారు తెల్లపోయారు.

కె. ప్రభాకరరావు (ఖర్గపూర్)

* * *

క్రికెట్ పిచ్చి

(రెండవ బహుమతి రు. 5 లు)

భారత, పాకిస్తాన్ల మధ్య క్రికెట్ పోటీ జరుగుతున్న సమయమిది. క్లాసులో లెక్చరర్ పాఠం చెబుతుంటే అంతా శ్రద్ధగా వింటున్నాం. కాని వెనుక బెంచిలో కూర్చున్న రాఘవన్ అనే అబ్బాయి మాత్రం జేబులో రేడియో పెట్టుకుని, క్రికెట్ సమీక్ష వింటున్నాడన్న సంగతి ఎలాగో లెక్చరర్ పసిగట్టారు. వెంటనే చెబుతున్న పాఠంఆపి, ఇద్దరు ముగ్గురు విద్యార్థులను పాఠానికి సంబంధించిన ప్రశ్నలేవో అడిగి, ఆ తరువాత రేడియో వింటున్న అబ్బాయిని ఉద్దేశించి "మిస్టర్ రాఘవన్ ఇప్పుడు స్కోర్ ఎంత? అని అడిగారు తన సహజధోరణి లోనే. ఆట మంచిరసపట్టులో ఉందేమో ఈ ప్రపంచాన్నే మరచిన ఆ అబ్బాయిలేచి "భారతదేశం 3 వికెట్ల నష్టానికి 394 పరుగులు సంపాదించింది" అని టకీమని చెప్పాడు. పది నిమిషాలపాటు విద్యార్థుల నవ్వుతో హాలు ప్రతిధ్వనించింది. అప్పటికి గాని ఆ అబ్బాయికి అసలు సంగతితెలిసిందికాదు. పాపం సిగ్గుతో తలదించుకున్నాడు.

జి. హేమలత (హైదరాబాదు)

* * *

కలెక్టరెవరు?

(రెండవ బహుమతి రు. 5 లు)

నేను పదవ తరగతి చదువుతున్న రోజులవి. డి. ఇ. ఒ. మా స్కూలుకు వస్తారని తెలిసింది. మేమంతా చక్కగా ముస్తాబై, ఏ పాఠాలలో ప్రశ్నలడుగుతారో అని పాఠాలన్నీ వల్లె వేస్తున్నాం. ఇంతలో డి. ఇ. ఓ. గారే వచ్చారు. ముందు బెంచిలో కూర్చున్న వారిని కొన్ని ప్రశ్నలడిగారు. వారు సమాధానాలు చెప్పారు. అటు తరువాత "మన జిల్లా కలెక్టరెవరు?" అని మరో ప్రశ్న అడిగారు. ఎవ్వరూ చెప్పలేకపోయారు. మా బెంచిలో కూర్చున్నవారి నందరినీ వరుసగా అడుగుతూ రవీంద్ర అనే కుర్రవాణ్ణి కూడా ఆ ప్రశ్నే అడిగారు వాడు వెంటనే "మా చిన్నాన్నగారండీ" అని జవాబు చెప్పాడు. ఆ జవాబు విన్న మాకు నవ్వాగిందికాదు.

డి. శంకర్‌కుమార్ (చిత్తూరు)

* * *

అమాయకత్వం

(రెండవ బహుమతి రు. 5 లు)

మా ఊరు పల్లెటూరు. కరెంటు లేకపోవటం వల్ల మా ఊరు గుళ్ళో గ్యాస్‌లైటు వెలిగించి పెడతారు. ఆ లైటుని గుళ్ళోకి తీసుకురావటానికి మళ్ళీ తీసుకువెళ్ళటానికి దేవాలయ ధర్మకర్తలు 'వెంకయ్య' అనే యానాదిని నియమించారు. గుడికి ఎదురుగుండానే పంచాయతీ రేడియో ఉంది.

ఒకరోజున మేమంతా కూర్చుని రేడియోలో నాటకం వింటున్నాం. నాటకంలో యజమాని పాత్రధారి సేవకుణ్ణి పిలుస్తూ "ఒరే వెంకాయ్! ఇట్రా" అని పెద్దగా కేక వేసాడు. ఆకేక విని మా గుడి సేవకుడు వెంకయ్య "అయ్యా! వస్తున్నా" అంటూ గుళ్ళోంచి రేడియో దగ్గరకు పరుగెత్తుకొని వచ్చాడు. అతని అమాయకతకు మేమంతా పొట్టచెక్కలయ్యేట్లు నవ్వుకున్నామ్.

తర్వాత అసలు సంగతి చెపితే వెంకయ్య కూడా నవ్వి మళ్ళీ గుళ్ళోకి వెళ్ళాడు. ఇప్పటికీ వెంకయ్యను చూసినపుడు ఈ విషయం గుర్తుకి వచ్చి నవ్వుకుంటుంటాం.

కె. వి. అప్పలాచార్యులు, (నిజాంపట్నమ్)

* * *

అతనికంటె ఘనుడు

(రెండవ బహుమతి రు. 5 లు)

కొన్నిరోజులక్రిందట కారులో హైదరాబాదు వెళుతుండగా ఒకచోట ఇద్దరు వ్యక్తులు కారులో ఎక్కారు. ఒక అతని చేతిలో ఆంధ్ర సచిత్ర వార పత్రిక వున్నది. రెండవ వానిచేతిలో గొడుగు ఉన్నది. కొంతదూరము పోయిన తరువాత గొడుగు ఉన్న మనిషి రెండవమనిషిని అడిగి వారపత్రిక తీసి చదువుతున్నాడు. తర్వాత రెండవమనిషి దిగిపోయే చోటు వచ్చినది. మొదటి మనిషి పుస్తకము ముఖానవేసుకొని నిద్రపోతున్నట్లు నటించటం మొదలుపెట్టాడు. మెలకువగాఉంటే పుస్తకమెక్కడ అడుగుతాడోననిముఖానికి కప్పుకుని పడుకున్నాడు. రెండవ మనిషి మెల్లగా తను దిగవలసినచోట మొదటి మనిషి గొడుగుతోసహా దిగిపోయినాడు. చివరకు లేచి వచ్చిందేమిటంటే గొడుగుపోయి పుస్తకము వచ్చిందన్నమాట.

టి. ఎల్. నారాయణ (గుడివాడ)

* * *

...బిందె పట్టుకపోతే

(రెండవ బహుమతి రు. 5 లు)

చదువురాని రామయ్య అను వ్యక్తి దూర దేశంలోఉన్న తన కుమారునకు ఉత్తరం వ్రాయదలచి, నా మిత్రునివద్దకువచ్చి ఉత్తరం వ్రాయుమని కోరాడు. నా మిత్రుడు వ్రాయడం మొదలు పెట్టాడు. రామయ్య విషయము అంతా తెలిపాడు. ఒకసారి చదివి వినిపించాడు. అపుడు అతనికి ఒక సందేహం కలిగి, అయ్యా నా కుమారుని ఒక బిందె పంపుమని వ్రాయండి అన్నాడు. కార్డు నిండి పోవడం మూలమున నా మిత్రుడు ఇక బిందె ఇందులో పట్టదండి అన్నాడు. అందులకు రామయ్య బిందె కాకున్న కనీసము చెంబు అయినా వ్రాయండి అన్నాడు. అక్కడున్న మే మందరము పొట్టలు చెక్కలయ్యేలాగ నవ్వాము.

కె. సిద్ధరామ రెడ్డి (రాజంపేట)

ప్రక్క ఎముక వెనుకల అంచులనుంచి మరొక కండరముల వరుస శరీర మధ్యరేఖ వైపునుంచి ఆరంభమై ఏటవాలుగా క్రిందికి వ్రాలి క్రింద ఉన్న ప్రక్క ఎముక వెనుక అంచును అంటి ఉంటుంది. ఈ కండరములను ఇన్‌టర్ కాస్టల్ కండరములు అంటారు. "కాస్టా" అంటే ప్రక్క ఎముక, "ఇంటర్" అంటే మధ్య ఉన్న అని అర్థము. ఇందులో ముందు వరుస సంకోచించినప్పుడు ప్రక్క ఎముకలు పైకి లేచి థోరాక్సు లోపలి ప్రదేశము పెద్ద దౌతుంది. లోపలి వరుస సంకోచించినప్పుడు ప్రక్క ఎముకలు క్రిందికి వాలి ఆ ప్రదేశము చిన్నదౌతుంది. అంటే ఈ ఇంటర్ కాస్టల్ కండరములలో రెండు వరుసలూ, తమ సంకోచ వ్యాకోచములవల్ల పరస్పర విరుద్ధము అయిన కార్యమును సాధిస్తున్న మాట

ఈ ముందు వరుస సంకోచించి థోరాక్సులో ఘనపరిమాణం అధికమైనప్పుడే, ఉదరభాగంలో కండరములు వక్షోదరముల మధ్యన ఉన్న డయాఫ్రమ వ్యాకోచించుతవి. లోపలి వరుస సంకోచించినప్పుడు ఉదరభాగం కండరములు డయాఫ్రమ కూడా సంకోచిస్తవి.

వూపిరితిత్తులు, అనేక అతి సూక్ష్మములైన బుడగల సముదాయము. ఈ బుడగలు రబ్బరు తిత్తులలాగా గాలితో పూరించినప్పుడు పెద్దవి, గాలి వదలినప్పుడు చిన్నవీ అవుతూ ఉంటవి. ఇందుకు కారణములు రెండు. (1) ఈ బుడగలలో ఉండే కండరముల సంకోచ వ్యాకోచములు, (2) వూపిరితిత్తుల లోపలి ప్రదేశం ట్రాకియా ద్వారా నోటిలోకి నోరు బయటకూ తెరుచుకుని ఉన్నది ఫేరింగ్సులో నుంచి నాసికా రంధ్రములు, బయటకు తెరుచుకుని ఉన్నవి. నోరు సాధారణంగా మూసుకుని ఉంటుంది. నాసికా రంధ్రములు జలుబుచేసి బిగిసేసినప్పుడు తప్ప, తక్కిన కాలంలో ఎప్పుడూ తెరుచుకునే ఉంటవి. ఖాళీ ప్రదేశం ఎక్కడవున్నా అక్కడికి దారివుంటే గాలి

మనసూ - మనదేహస్థితి

(12 వ పేజీ తరవాయి)


చొచ్చుకుని పోతుంది. అందువల్ల థోరాక్సులో ఘనపరిమాణం పెరగంగానే, నాసికా రంధ్రముల ద్వారానూ, కొన్ని పరిస్థితులలో నోటి ద్వారాను గాలి వూపిరి తిత్తులలోకి పోయి వాటిని పూరిస్తుంది. థోరాక్సు ఘనపరిమాణం తగ్గినప్పుడు, వూపిరితిత్తులలో గాలి బుడగల సంకోచముల వల్ల వూపిరితిత్తులు చిన్నవై గాలి పైకిపోతుంది. ఈవిధంగా ఉచ్ఛ్వాస నిశ్వాసములు, ఆరోగ్య స్థితిలో నిముషానికి 18, 20 సారులు జరుగుతూ ఉంటవి. పరిశ్రమ చేసినప్పుడు. వూపిరితిత్తులు వ్యాధిగ్రస్తములు అయినప్పుడు ఇంకా ఎక్కువసార్లు జరుగుతూ ఉంటవి.

ఈవిధంగా ప్రక్క ఎముకలు పైకీ, క్రిందికీ లేవడానికి అవి వెన్నుపూసలతోనో, స్టెర్నంతోనూ రెండు ఇనపముక్కలు వెల్డు (Weld) చేసినట్లుగా అతుక్కుని వుంటే సాధ్యం కాదుగదా. మోచేతిలోనో, మోకాలిలోనో కీళ్లు ఉన్నట్లుగా వీటి మధ్య కీళ్లు లేవు. కాని కొంత శక్తిని ఉపయోగిస్తే కొద్దిగా వంగే, ధాతువుతో నిర్మింపబడిన తాళ్లు వెన్నుపూస స్టెర్నములతో పక్క ఎముకలు కలిసేచోట ఉన్నవి. ఇవి మూలు మెలి వేసి పేనిన తాళ్ల వంటివి. ఇవి ఒక రకమైన తైలపదార్థంవల్ల మృదువుగా ఉంటూ ఉంటవి. ఆ వివరాలు కీళ్లనుగురించీ వాటి వ్యాధులను గురించీ ప్రస్తావించినప్పుడు చర్చిస్తాను. ఈ కలయిక, కించిచ్చలనమును సాధ్యంచేసే ఏర్పాటు స్టెర్నంతో పై ఆరు ప్రక్క ఎముకల కలయిక వద్ద కీలు లేదు గాని, ఏడవ ప్రక్క ఎముక కలిసినచోట ఒక చిన్న కీలు ఉన్నది. రెండు ఎముకల కలయికను క్రమ్మి ఒక తైల పదార్థమును స్యందించే సంచీ వంటి నిర్మితి ఉన్నప్పుడు ఆ ఏర్పాటును కీలు అంటాము. ఈ చలనములు మృదువుగా, బాధ లేకుండా జరగాలంటే ఆ తైల పదార్థాన్ని యిది స్యందిస్తూ ఉండాలి. శరీరంలో విటమిన్ 'సి' పుష్కలంగా ఉండాలి. కాని, కొన్ని వ్యాధులలో యీ పరిస్థితికి భిన్నం ఏర్పడి ఈ చలనములు పరమబాధాకరములౌతవి. 7 వ ప్రక్క ఎముక స్టెర్నంతో కలసే చోటు ఎడమ వైపున హృదయం స్పందించే చోటుకు అర అంగుళం దూరంలో ఉంటుంది. కొన్ని పరిస్థితులలో యీ కీలు వాచి పోటు పెడుతుంది. దగ్గినప్పుడు అరచినప్పుడు, ముక్కినప్పుడు, అటూ యిటూ కదలినప్పుడు, ఆఖరికి కడుపులో ప్రేగులు కదలినప్పుడూ యిది బాధ కలిగించి, హృద్రోగంవల్ల యీ బాధ కలుగుతున్నదనే భీతాహం కలిగించి షాక్ కలిగిస్తుంది. కాని యీ ప్రదేశంమీద వేలుతో రాస్తే నెప్పి అధికమౌతుంది. హృద్రోగంలో పోటు, యిల్లా కాదు."

గట్టిగా మాట్లాడాలన్నా, అరవాలన్నా, పాడాలన్నా గాలిని జోరుగా శబ్దపేటికలో నుంచి పంపాలి. పొట్ట అక్కళించకుండా యిది సాధ్యం కాదు. అసలు శబ్దమే నాభి దగ్గర నుంచి పుడుతుందని మనవారి అభిప్రాయం.

గాలి లోపలికి పీల్చినప్పుడు కడుపు పైకి లేస్తుంది. విడిచినప్పుడు పొట్ట క్రిందికి పోతుంది. ఉదరంలో పెరిటోనియం అనే పొర ఇన్‌ఫ్లేం అయినప్పుడూ ఉదరంలో అంగములు వాచినప్పుడూ, ఈ చలనం బాధాకరమై సాధ్యంకాదు. అప్పుడు గట్టిగా శబ్దం ఉచ్చరించడం సాధ్యం కాదు.

ఇంతవరకూ శబ్దోత్పత్తిలో శ్వాసకోశం ఎంతవరకు సహకరిస్తుందో అర్థం చేసుకుంటానికి కావలసిన విషయాలూ, శబ్దోత్పత్తి జరిగే విధానము తెలుసుకున్నాము. వాక్కును అర్థం చేసుకోవాలంటే యీ పరిజ్ఞానం చాలా అవసరం. వచ్చే వారం వాగ్విన్యాసం ఎల్లా జరుగుతుందో చర్చిస్తాను. ★



పెంపుడు జంతువులు కుక్కలు

కుక్కల విశ్వాసం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. "ఏ మనిషినైనా 'కుక్కా' అని తిట్టి కుక్కలను అవమానించకండి!" అని ఒక ప్రఖ్యాత 'వెటిర్నరీ' డాక్టరు తన ఆస్పత్రిలో ఒక 'బోర్డు' తగిలించారు. కుక్కలను పెంచా లనుకునేవారు 'గొప్ప' కోసం పెంచుకునేట్లయితే అసలు తమ ఉద్దేశ్యాన్నే మార్చుకొనడం మంచిది. కనీసం ఇంట్లో పిల్లలను చూసినంత జాగ్రత్తగా వీటిని చూడాలి.

కుక్క పిల్లలు

(1) కుక్కపిల్లలు చాలా సుకుమారమైనవి. చాలా అవసరమైతేగాని ఎత్తుకో కూడదు. చిన్న పిల్లలు తెలియక వీటికి హాని కలిగించవచ్చు. వీలైనంత వరకూ పిల్లలను వాటి జోలికి రానివ్వకుండా ఉంచటం మంచిది.

(2) కుక్కపిల్లలు కేవలం క్రొత్తదనంవల్ల భయపడి ఇల్లు ఖరాబు చేయవచ్చు. అందువల్ల కుక్కపిల్లలకు వీలైనంత విశ్రాంతిని ఇవ్వాలి. అది ఉండేచోట కొన్ని పాత పేపర్లు పరిచిపెట్టినట్లయితే శుభ్రం చేయటం పెద్ద సమస్య అయి వూరుకొనదు.

ఆహారం

(2) (ఎ) మూడు నెలలు నిండే వరకూ కుక్కపిల్లలకు రోజుకి 5, 6 సార్లు ఏదో రకమయిన తిండి ఉండితీరాలి. (బి) ఆపైన సంఖ్యను క్రమంగా తగ్గించాలి. తొమ్మిది నెలలప్పటికి 3, 4 సార్లు, సంవత్సరం తర్వాత రోజుకి రెండుమాట్లు ఆహారం అవసరం.

కుక్కపిల్లలకు సరియైన ఆహారం:

పాలు, రొట్టెముక్కలు, కోడిగ్రుడ్లు (పచ్చివి), మాంసపు 'సూప్' (Soup) చిన్న కుక్కపిల్లలకు పడ్తాయి. మరీ చిన్నపిల్లలయితే (మూడు నెలలలోపు) మాంసం పనికిరాదు. మూడు నెలలు దాటిన తర్వాతనే ఇది ఇప్పించాలి.

(3) మలమూత్ర విసర్జన : చిన్న కుక్కపిల్లలు తమకు తెలియకుండానే ఇల్లు 'పాడు' చెయ్యవచ్చు. అటువంటప్పుడు వాటిని కొట్టి శిక్షించకూడదు. కోప్పడాలి ; అంతే. కుక్కపిల్ల ఉంటున్న ప్రదేశంలో పాత పేపర్లు పరచి ఉంచితే వాటిపైనే మలమూత్ర విసర్జన జరిగేట్లు అలవాటు చేయవచ్చు. సాధారణంగా 'భోజనం' అయిన తర్వాత ఈ అవసరం ఉంటుంది కనుక బయటికి తీసుకుపోతూవుంటే దానంతట అదే అలవాటు అవుతుంది. కొన్ని కుక్కపిల్లలు ఎంతకీ గ్రహించవు. వాటిని కోప్పడి లేక దెబ్బ తగులకుండా మెల్లిగా చేతో చరిస్తే సరిపోవచ్చు.

(4) స్నానం : మూడవ నెల దాటగానే కుక్కపిల్లని స్నానం చేయించవచ్చు. కాని దానికి బాధ కలుగకుండా జాగ్రత్తగా చేయించాలి. సబ్బు వాడినప్పుడు కంట్లో మరుగు పడకుండా చూడాలి. స్నానం అయిన తరువాత తడి పూర్తిగా పోయేట్లు తువ్వాలుతో తుడవటం అవసరం.

(5) కుక్కపిల్లలు పెద్ద వవుతున్నకొద్దీ దేనినో ఒకదానిని కొరకడానికి ఇష్టపడతాయి. సామాను, పుస్తకాలు, బట్టలు వీటిన్నిటినీ చింపి పారేస్తాంటాయి. కొరకటానికి ఏదైనా యిచ్చి తప్పు చేసినప్పుడు కోప్పడితే చాలు.

కుక్కపిల్లలకు ముఖ్యంగా కావలసింది వాత్సల్యం. వీటిని పెంచేవారు ముఖ్యంగా గమనించతగ్గ విషయం ఇది.

పెద్దవయిన తర్వాత ఆహారం

కుక్కలకు మాంసాహారం ప్రధానమని వేరే చెప్పనక్కరలేదు. మేక, గొర్రె మాంసం వీటికి పడుతుంది. గొడ్డు మాంసం పెట్టగలిగినవారు ఇప్పించవచ్చు.

కొన్ని రకాల కాయకూరలు కూడా కుక్కలకు పడ్తాయి. బటానీలు, కాబేజి, కాలిఫ్లవర్, 'బీన్స్', ఉల్లిపాయలు, వెల్లుల్లిపాయలు, కారెట్లు వీటికి ఆహారంతో కలిపి యిస్తే తప్పులేదు.

కావలసినంత అన్నం కలిపి యివ్వాలని ప్రత్యేకంగా వ్రాయ నక్కరలేదు.

ఎముకలు : గొంతులో ఇరుక్కునే ఎముకలు పనికిరావు. అందుకనే చేపలు వీలైనంతవరకూ పెట్టకూడదు. ఎముక ముక్కలు ఉండవని గట్టిగా తెలిసిన చేపల ముక్కలే పెట్టాలి.

చర్మం

కుక్కలను ప్రతిరోజూ దువ్వాలి. ఇది చాలా ముఖ్యమైన విషయం. జూలు దట్టంగా ఉన్నప్పుడు ఇది మరీ ముఖ్యమని గ్రహించాలి!

ఒకసారి దువ్వెనతో (ఎడంగా ఉన్న పళ్ళు కలది) తర్వాత బ్రష్‌తో దువ్వాలి. బ్రష్‌కి అతి స్వల్పంగా నూనె వ్రాసి దువ్వితే కుక్క చూడటానికి అందంగా మెరుస్తుంది.

కాని బాగా జూలు ఉన్నవాటికి నూనె వాడకూడదు. మరీ ఎక్కువసార్లు స్నానం పనికిరాదు. కాళ్ళకు, తలపైనా మాత్రం దువ్వాలి.

స్నానం (ఎదిగిన కుక్కలకు)

నెలకు రెండుమాట్లు కన్నా స్నానం చేయించనక్కరలేదు.

బట్ట లుతకటానికి వాడే సబ్బు ఉపయోగించకూడదు.

గోళ్ళు, పళ్ళు : కొన్ని కుక్కల గోళ్ళు మరీ పెరిగి వాటికి బాధ కలిగిస్తాయి. వీటిని అతి జాగ్రత్తగా కత్తిరించాలి. కుక్క బాధ పడ్తోందా లేదా అని గమనిస్తూ మొనల నుండి కొద్ది కొద్దిగా కత్తిరించాలి. అయిన తర్వాత మందుతో శుభ్రంగా కడిగితే మంచిది.

అస్వస్థత

ప్రతి కుక్కనూ వీలైనప్పుడల్లా డాక్టరు దగ్గరకు తీసుకుపోవటం కన్నా ఉత్తమమైన పని లేదు. జంతువులకు ఆస్పత్రులు చాలాచోట్ల ఉన్నాయి.

కుక్కలు జబ్బు పడినప్పుడు ప్రత్యేకంగా మరి సానుభూతి కోర్తాయి.

డిస్టెంపర్, (Distemper), పిచ్చి (Rabies)

ఈ జబ్బులు రాకుండా ముందే జాగ్రత్త పడాలి. వచ్చిన తర్వాత మందు లేదు. ఆరు నెలలు నిండిన తర్వాత డాక్టరు నడిగితే వాటికి అవసరమయిన 'వేక్సినేషన్' లు (Vaccination ఇస్తారు. పిచ్చికుక్క ఎంగిలి తగిలినా మనుష్యులకు రావచ్చు. అందుకని వెంటనే జాగ్రత్త పడటం అవసరం.

మల విసర్జన జరిగినప్పుడు కుక్క సన్నగా ఏడిస్తే దానికి ఆ ప్రదేశంలో వాపు ఉన్నదని అర్థం. మల విసర్జన ద్వారం పక్కలలో రెండు 'సంచు' లుంటాయి. వీటిని దూదితో నొక్కితే లోపల చేరిన ద్రవపదార్థం బయటికి వచ్చేసి కుక్కకు బాధనుండి విముక్తి కలుగుతుంది. కాని ఇది చాలా వాసన కలది కనుక చేతికి తగులనివ్వకుండా జాగ్రత్త పడాలి.

(61 వ పేజి చూడండి)

కుక్కలు మధ్య ఆసియా నుంచి ప్రపంచంలో తక్కిన ప్రదేశాలకు వ్యాపించాయని కొందరంటారు. కాని ఇది నిజంకాదని మరి కొందరి అభిప్రాయం. ఈజిప్షియన్లకు కుక్కలంటే చాలా గౌరవం ఉండేది. ఇంట్లో కుక్క చనిపోతే అందరూ బోడి కొట్టించుకునేవారుట. ఇథియోపియాలో కుక్కలను రాజుగా ఎన్నుకునేవారు. ప్రఖ్యాత గ్రీక్ గణిత శాస్త్రజ్ఞుడు పైథాగొరాస్ తన శిష్యు లెవరైనా చనిపోతూఉంటే వారి నోటివద్ద కుక్క మూతిని ఉంచేవారని ప్రతీతి. వారి ప్రాణం ఈ కుక్క శరీరంలోకి పోతుందని ఈయన నమ్మకం.

బైబిలులో కుక్క అశుద్ధమైన జంతువని వ్రాసి ఉంది. మహమ్మదీయులు—నవీనం అరబ్బులు—కుక్కను అసహ్యించు కుంటారు. హిందువులకు కుక్కలంటే ఇష్టం లేదంటారు కాని, కుక్క మన సాహిత్యంలో ముఖ్యమైన స్థానాన్నే ఆక్రమించుకున్న దనిపిస్తుంది. మహాభారతం ప్రారంభం, ముగింపు కూడా కుక్కతోనే జరుగుతుందనే విషయం గమనించ తగ్గది. శ్రాద్ధాలలో కొంతభాగం కుక్కలకు వేసే ఆచారం ఉన్నది. వేటకి కుక్కలను మన దేశంలో విరివిగా వాడ్తారు. గొర్రెల మందలను కుక్కలు బాగా కాస్తాయి.



[illegible]ల్లి మనసు

గజ్జంపాటి వెంకటసుబ్బయ్య

సాయంకాలం ఐదే అవడంగానే పిల్లలు వెళ్ళి పోయ్యారు. శంకరంగారూ కూడా వెళ్ళడానికి ఉద్యుక్తులౌతున్నారు— గొడుగూ, పుస్తకాలు సర్దుకుని. "సార్!" అని పిలిచా రెవరో.

శంకరంగారు పుస్తకాలు సర్దుకుం టూనే 'ఎవరూ ?' అన్నారు. పిల్లల [illegible]

కాల అన్వేషణతో శంకరంగారు కూడా ఆ విషయం మర్చిపోయ్యారు. పదు నిమిషాలపాటు పేపీకను పరీక్షించినతర్వాత గానీ దొరకాల్సిన పుస్తకం దొరకలేదు. ఆ పుస్తకాన్ని తీసుకుని శంకరంగారు వెళ్ళబోయ్యారు. "స్టాఫ్ రూమ్" ద్వారానికి అవతల నిల్చున్న కుర్రాడు జంకుతూ మళ్లీ పలకరించాడు.

"సార్ !"



ఇందాక ఆ కుర్రాడు పిల్చిన సంగతి అప్పటిగ్గానీ జ్ఞాపకం రాలేదు శంకరంగారికి.

'అన్నట్టు—నువ్వు ఇందాక పిల్చావుగదోయ్ ?' ప్రశ్నించారు తన మతిమరుపుకు నవ్వుకుంటూ.

"అవునండి" అన్నాడు కుర్రాడు తల వంచుకుని

'ఏం' అన్నట్టుగా చూశారు శంకరంగారు.

కుర్రాడు తల వంచుకుని నిలబడ్డాడేగానీ జవాబుమాత్రం చెప్పలేదు.

"ఏమిటబ్బాయ్ . . . . ఊఁ . . . జవాబు చెప్పు" కుర్రాడి భుజంమీద చెయ్యేసి ప్రశ్నించారు

ఆ కుర్రాడి హృదయంలో గూడుకట్టుకున్న యేదో బాధకు శంకరంగారి స్పర్శ చల్లగాలిలా సోకి కన్నీళ్ల రూపంలో బుగ్గలమీదికి జారింది.

"ఛ. . . ఎందు కలా ఏడుస్తావ్ . . . చెప్పు... ఫరవాలేదులే."

"మా నాన్న .... నా .... పుస్తకాలు పొయ్యిలో .... పారే .... శాడండి." ఏడుపును చీల్చుకొని తెరలు తెరలుగా వచ్చాయి మాటలు.

శంకరంగారు ఆశ్చర్యపొయ్యారు.

"ఎందుకూ ?" ప్రశ్నించారు.

"నాకు జీతం కట్టలేడటండి."

ఇందాక ఆనందంగా ఉన్న శంకరంగారి మనస్సు అదో రకంగా మారిపోయింది. తేలిగ్గా, ఉల్లాసంగా ఉన్న హృదయం—భారంగా, విషాదంగా మారిపోయింది. ఆ బాధతో కుర్రాడికేసి చూశారు. చిరిగిపోయి, భుజాలను నగ్నంగా ప్రదర్శిస్తున్న కాకీషర్టు, అంచులు చివికిపోయి, రంగు వెలిసిపోయి, ఏవో రెండు రంగులకు మధ్యస్తంగా ఉన్న నిక్కరు, దుబ్బుగా పెరిగిపోయిన క్రాపు, అమాయకత్వం కన్నా దీనత్వం ఎక్కువగా కనిపించే కళ్ళు .. కుర్రాడికేసి చాలాసేపు చూడలేకపొయ్యారు శంకరంగారు.

బడితలుపులు మూసి అప్పుడే ఇంటికెళ్ళున్న హెడ్మాష్టరుగారు శంకరంగారిని చూసి పలకరించారు

"శంకరంగారూ ! వస్తారా !"

"ఇదిగో నాన్నా ! సాయంకాలం మా ఇంటి దగ్గరికి రా .... అన్నివిషయాలూ సావధానంగా మాట్లాడుకుందాం."

"వస్తారా ? .... పనుందా ?" మళ్లీ పలకరించారు హెడ్మాష్టరుగారు.

"ఇదిగో వస్తున్నానండీ" అంటూ హెడ్మాష్టరుగారితోకూడా ఇంటికి బయల్దేరారు శంకరంగారు

చొక్కాతో కళ్ళు తుడుచుకొని వెళ్లిపొయ్యాడు కుర్రాడు. శంకరంగారికి కుర్రాడితో సరిగ్గా మాట్లాడలేకపోయామని మనస్సు పీడించసాగింది.

ఆరోజు సాయంకాలం మనసేం బాగుండనందువల్ల అలా చల్ల గాలికోసం వెళ్లారు శంకరంగారు. ఆ కుర్రాడిరూపం—షడ్జమానికీ, నిషాదానికీ మధ్య, మధ్యమంలోపలికే కంఠస్వరం, పెడల్పుగా, దీనంగా చెట్ల నీడలోని చెలమల్లా విషాదంగా కనిపించే కళ్ళు, శంకరంగారికి ప్రతిచోటా కనిపించాయి. చీకటి భూమ్యాకాశాల మధ్య వ్యాపించి రెంటినీ యేకం చెయ్యాలని ప్రయత్నిస్తోంది చీకటిని చూసి భయపడ్డ వెలుగు ముద్దగా పడమట కుంకుతోంది మేఘాలు బరువెక్కి, దక్షిణ వేపు నున్న కొండమీదికి 'మేత' కు దిగాయి. 'మొగిలు మేతకు దిగేనరికి' వానొస్తుందేమోనని శంకరంగారు ఇంటికి మళ్లారు.

ఇంట్లోకెళ్లబోతున్న శంకరంగార్ని చూసి అరుగుమీద కూచున్న కుర్రాడు ఠిగ్గున నిలబడ్డాడు. లోపలికెళ్లకుండానే అలాగే అరుగుమీద కూచున్నారు శంకరంగారు. దూరంగా అరుక్కు ఆనుకుని నిలబడ్డాడు కుర్రాడు

"గోపీ !" కళ్లజోడు తీసి ముఖం తుడుచు

దగ్గర కొచ్చాడు గోపి.

"ఎందుకోయ్ మీ నాన్న పుస్తకాలు పొయిల్లో పారేశాడు ?"

"ఎందుకోనండి."

'జీతం కట్టలేకే నన్నాడ ?"

"అవునండి" అన్నాడు గోపి.

"మీ నాన్న ఏం చేస్తుంటాడు."

కాస్సేపు ఆలోచించి గోపి అన్నాడు.

"వెంకురెడ్డిగా రింట్లో పాలేరుగా ఉన్నాడండి."

శంకరంగారు ఆలోచనలో పడ్డారు. గోపీ నాన్నను పిల్చి మాట్లాడితే .... ? చెట్టుకుతగ్గ గాలన్నట్టు అతనికీ కష్టా లుండనే ఉంటాయి. లేకుంటే జీతం కట్టలేననడు. గోపీని మరి రెండు సంవత్సరాలపాటు చదివిస్తే ఎలాగో మెట్రిక్యులేషన్ పాసవుతాడు. .... శంకరంగారికి తన చిన్నతనం .... దినానికో ఇంట్లో భోజనం చేస్తూ చియ్యేదాకా చదివినదినాలు మనోవీధిలో మెదిలాయి. ఆనాటి తన చిన్నిహృదయంలో నిరాశ చోటుచేసుకున్నప్పుడు సహృదయుల చిరునవ్వు—ఒక ధైర్యవచనం అతని కెంత ఊపు నిచ్చాయో జ్ఞాపకంవచ్చాయి... విశ్చితాభిప్రాయంతో గోపీకేసి చూశారు శంకరంగారు. బుగ్గలమీదికి జారడానికి సిద్ధంగా ఉన్నాయి కళ్లలో నీళ్ళు. లేచి గోపీదగ్గరికెళ్లి కళ్ళు తుడుస్తూ అన్నారు.

"జీతం నేను కడితే నువ్వు చదవడానికి, మీ నాన్నకు అభ్యంతరం లేదుకదూ ?"

గోపీ ఆశ్చర్యంతో చూశాడు.

"అదేమోనండి" అన్నాడు కాస్సేపటికి.

శంకరంగారికి మరో కొత్తసమస్య యెదురైంది దీన్నెలా పరిష్కరించాలో వారికి అర్థం గాలేదు

"సరి! ఆ విషయం మీ నాన్నతో నేను మాట్లాడతాను. నువ్వు ఇంటికెళ్లి చదువుకో" అన్నారు.

గోపీ కదల్లేదు.

"భయమా ?" అన్నారు శంకరంగారు నవ్వుతూ.

"మా నాన్న కొడతారండి."

"అలాగైతే యిక్కడే భోంచేసి పడుకో తెల్లవారి మీ నాన్నతో మాట్లాడదాం."

గోపీముఖం వికసించింది. కాని శంకరంగారి పెదవులమీద విషాదమ్మైన చిరునవ్వు ప్రాకింది. పిల్లలకు ఆనందం, దుఃఖం రెండే తెలుసు— కానీ వీటి రెంటి మధ్యేమార్గం గానీ, సమన్వయంగానీ తెలీదు. ఈ స్థితి ఒకరకంగా సుఖప్రదమ్మైంది. ఈస్థితిలో మెదడునుకొరికే ఆలోచన లుండవు .... పాపం .... జీతం కడతా ననగానే ఎంత పొంగిపొయ్యాడు గోపి .... శంకరంగారి ఆలోచనలు తీగలు సాగుతున్నాయి. జీతం కడతానన్నాడు గానీ ఎలా కడతాడు ? వచ్చే ఎందాయాభై రాళ్లతో ఏడుప్రాణాలు బ్రతకాలి. వయస్సువచ్చిన రెండో కూతురు, పెళ్లివయస్సు మీరిపోతూన్న మొదటి కూతురు, మరుసటి సంవత్సరం పై చదువుల కెళ్లవలసిన కొడుకు, ముసలితల్లి మందులు — ఇలాంటివి శాంతి లేకుండా చేస్తున్న గడ్డుసమస్యలు. ఇలాంటివాటితో బ్రతుకు దినదిన గండం ......

శంకరంగారి భార్య వెంకటలక్ష్మమ్మ శంకరం

[illegible] చూశారు. మూడై సంవత్సరాల క్రిత ం చూ [illegible] తో అలసిపోయినట్లు, ఆత్మశక్తితో ఈ సొగసుల్ని చూసే కృతజ్ఞత అనిర్వచనీయంగా కనబడుతున్నాయి. శంకరంగారికి అదే ఆశ్చర్యం!!

"ముందు ఈ అబ్బాయికి పెట్టు .... తర్వాత నేను భోంచేస్తాను" అన్నారు.

ఆవిడ గోపిని భోజనానికి పిలిచింది. కానీ గోపీ అనుమానిస్తూ నిలబడ్డాడు. శంకరంగారు లేచి గోపిని భోజనానికి పంపి మళ్లీ అరుగుమీదనే కూలబడ్డారు...

కాస్సేపటికి ఎవరో ఒకతను వచ్చి "నమస్కారమయ్యా!" అన్నాడు. ఆ కంఠంలో ఉండవలసినంత మర్యాద, వినయం లేవు!

"ఎవరు?"

"నేనయ్యా! కొండయ్యని."

తనేదో జగద్విజేతనై వచ్చినట్లు అన్నాడు కొండయ్య. శంకరంగారు కొండయ్యకేసి చూశారు. కొండయ్య కొండలా లేకున్నా చెయ్యెత్తు గండశిలలా ఉన్నాడు.

"ఆ విషయం తెలుస్తూనే ఉంది. మీ కెవరు కావాలి?"

"వాడే .... ఆ గోపిగాడు .... నా పిడికి వొచ్చాడుగా .... తేవలో నా ఎదుట చెప్పాడు."

"ఆ అబ్బాయి నీకేంగావాలి?"

"నాకు .... నా కొడుకయ్యా" విరాగ్గా అన్నాడు కొండయ్య.

"ఆ అబ్బాయితో పని ఏంటని?"

"ఎందుకా .... ? నీళ్ళి ఎండేస్తాను .... ఎదవను .... నువ్వు చెప్పయ్యా. నేనుదివానా...మా అబ్బ ఐదివాడా...మా తాత చదివాడా....ఆ ఎదవ చదవడానికి... భధ ఎదవ .... ఎదవ" అనవ్యంగా అన్నాడు కొండయ్య.

"అలాగా? .... ఇలా కూర్చో" తను జరిగి తన ప్రక్కనే చోటు చూపించారు శంకరంగారు.

శంకరంగారికి ఊర్లో మంచివాడన్న మంచి పేరుంది. అసలు వెంకురెడ్డి శంకరంగార్ని గౌరవించడం కొండయ్య ఎరుగు! అందువల్ల శంకరంగారు తనప్రక్క కూర్చోమనగానే కొండయ్య మనిషి తగ్గిపోయాడు.

"అబ్బే .... ఫరవాలేదులే బాబూ" అన్నాడు. కొండయ్య కంఠంలో ముందటి విసురు, విసుగు ధ్వనించలేదు.

శంకరంగారి చిరునవ్వు తెల్లటి మీసాల వెనుకే ఆగిపోయింది.

"ఫరవాలేదులే కూర్చో" మళ్లీ అన్నారు శంకరంగారు.

కొండయ్య వేలమీద కూచుని చెప్పడం ప్రారంభించాడు—

"మా బతుకు కాదా కవిష్టంబతుకు బాబూ! [illegible] పడితే కుండగాలుతుంది. లేకుంటే కడుపు ఎండగాలుతుంది. వెంకురెడ్డికాడ నాకో మున్నూరు రూపాయల అప్పుంది బాబూ. పిల్లింటికాడ నేను జీతానికుండి ఆ బాకీ తీరుస్తుండాను .... నాకాడ ఓ కొజుంది బాబూ .... అది భో మంచిది. నేను ఖాళ యేసే యెయ్యంగానే అది అగెత్తుకుంటుంది. నేనుగాని కొజాలు పట్టేది మొదలు [illegible] ...." చెప్పుకోయే

తల్లిమనసు

"ఊఁ .... చెప్పు ...." అన్నారు శంకరంగారు.

కాస్త అనుమానించాడు కొండయ్య. చివరికి చేతులు నలుపుకుంటూ .... అరచేతిలో గీతలు గిచ్చూ అన్నాడు—తల వంచుకుని.

"ఏం లేదయ్యా! .... మా గోపిగాడు వెంకురెడ్డింటికాడ జీతాని కుదిరితే నా అప్పు తీర్తుంది .... నేను కొజాలు పట్టి అట్టా కొంత యీడుస్తాను."

శంకరంగారు తుళ్లిపడ్డారు. గోపిని పాలేరుగా ఊహించుకోలేకపోయ్యారు.

"ఆ మాట అనకు కొండయ్యా! కానీ నామాటకూడా కాస్త విను. ఆ పదేపాట్లేవో మరి రెండేళ్లు పడ్డావంటే గోపి ప్రయోజకుడౌతాడు. అబ్బాయి మెట్రిక్యులేషన్ పాసయ్యాడంటే నీ మూడు వందల బాకీ తీరడం ఎన్నాళ్ళు?"

శంకరంగారి మాటలకు కొండయ్య అడ్డుతగిలాడు.

"వల్లగాదు బాబూ! అందాకా రెడ్డోరు ఊర్కోరు."

శంకరంగారికి ఏమమాట చెప్పడానికీ పాలు పోలేదు. పట్టుమంటే కప్పకు కోపం, విడమంటే పాముకు కోపంలాగుంది పరిస్థితి. గోపి చదువు చాలించి పాలేరుకావడం వారికి సుతరామూ ఇష్టం లేదు...అలాగే నిశ్శబ్దంగా కూచున్నారు. కాస్సేపటికి కొండయ్య అన్నాడు.

"అంతకన్నా చేసేదాని కింకోటి లేదు బాబూ. మీరు చెబితే వాడు వింటాడు. మీరే చెప్పి లామొండోడికి....వాడు మీరు చెబితేగాని యినడు."

"కొండయ్యా! నువ్వు అట్ల చెప్పు. నీకు కష్టముందాయని పిల్లాణ్ణి అన్యాయం చెయ్యడం న్యాయంకాదు." తెగేసిచెప్పారు శంకరంగారు.

కొండయ్యలో ఉన్నట్టుండి తీవ్రమైన మార్పు వచ్చింది. కోపంతో కనుకొలకులు ఎర్రబడి, కనుబొమ్మలు ముడేసుకున్నాయి. తలకు చుట్టుకున్న తుండుగుడ్డ తీసి విరాగ్గా విదిలిస్తూ అన్నాడు.

"అట్లగే! ఆమాట బాగుంది. నేను వచ్చాక ఆ ఎదవను రాణ్యా లేమను." విసురుగా లేచి వెళ్లిపోయ్యాడు కొండయ్య. కొండయ్యలో వచ్చిన ఈ మార్పుకు ఆశ్చర్యపోయ్యారు శంకరంగారు.

తలుపు సన్నగా సందుచేసుకొని బిక్కుబిక్కుమంటూ తొంగిచూశాడు గోపి. గోపీముఖంలో దీనత్వం మూర్తీభవించింది. పెదవుల్ని బిగబట్టి ఏడుపు ఆపుకుంటున్నాడు. గోపిని చూడగానే శంకరంగారు మళ్లీ ఈలోకంలో కొచ్చారు.

"గోపీ ఇలారా." పిల్చారు శంకరంగారు.

కళ్ళు తుడుచుకొని దగ్గరకొచ్చి నిలబడ్డాడు గోపి.

"భోంచేశావా?"

అవునన్నట్టు తలూపాడు గోపి.

"రేపు నేను వెంకురెడ్డిగారింటికెళ్లి వారితో మాట్లాడి అన్నీ సరిచేస్తాను. నువ్వు ధైర్యంగా ఉండు. వారు తప్పకుండా అంగీకరిస్తారు" అన్నారు శంకరంగారు.

గోపీ తలూపాడు.

గడపకానుకొని ఈ మాటలు వింటున్న వెంకట లక్ష్మమ్మ అంది.

"ఏమండీ భోజనానికి లేస్తారా?"

అంగవస్త్రం విదిలించి భుజానవేసుకొని, గోపీ భుజం తట్టి ఇంట్లో కెళ్లారు శంకరంగారు. పెరట్లోకెళ్లి కాళ్లూ చేతులూ కడుక్కొని సంధ్యావందనం చేసి భోజనానికి కూర్చున్నారు. ముసలితల్లి వంటింటి ముందువాల్లో కూచొని 'భజగోవిందం' పాడుకొంటోంది వయస్సు శిథిలం చేసిన కంఠ స్వరంతో. వారి పెద్ద కూతురు బొంతలు పరచి పిల్లల్ని పడుకోబెడుతోంది. రెండో కూతురు బుడ్డి లాంతరు వెలుగులో 'పాక సీమతో' ముగ్గులు వేస్తుంటోంది. గోపీ శంకరంగారి పిల్లలతో చేరాడు చదువుకోడానికి. కిరసనాయిలు డబ్బామీద హరికేన్‌లాంతరు ఉంచి చదువుకుంటున్నారు—పిల్లలు.

చిన్నగంటాకుకూరతో కలిపి భోంచేస్తున్న శంకరంగారికి వీధిలో ఎవరో పిలవడం వినిపించింది.

"గోపీ! ఎవరో పిలుస్తున్నారు చూడు" అన్నారు శంకరంగారు. గోపీ బయటికెళ్లాడు.

శంకరంగారి భోజనం పూర్తయినదాకా వెళ్లిన గోపీ తిరిగి రాలేదు. చెయ్యి కడుక్కొని పెరట్లో నుంచి వస్తున్న శంకరంగారికి తలవాకిలికి ఆనుకొని నిలబడ్డ గోపి కనిపించాడు.

"ఎవరు గోపీ పిలిచింది?"

గోపి జవాబు చెప్పలేదు.

శంకరంగారు తలుపులు తీసుకుని బయటి కొచ్చారు. అరుగులకు బారెడుదూరంలో ఎవరో ఒకావిడ నిలబడి ఉంది. వీధిదీపాల కాంతి ఆవిడ ఎంత నలుపో తెలుపుతోంది. కాయకష్టంలో గిడసబారిన శరీరం, చిక్కుపడి చీకి పోదలా అల్లుకుపోయిన జుత్తు, చీకట్లో దూరాన కనిపించే అగ్నిజ్వాలలా నల్లటి ఫాలంలో ఎర్రటి కుంకుమ ..

"దండం అయ్యోరూ! ఓడు వచ్చాడా ఈడికి."

"ఎవరు?" ప్రశ్నించారు శంకరంగారు.

"ఓడే బాబూ, మావోడు" అంది ఆవిడ కాస్త నవ్వుతో.

శంకరంగారికి అర్థం గాలేదు.

"మా వాన్నండి" అన్నాడు శంకరం వెనుక నుంచి.

"ఓడేమన్నాడు బాబూ, గోపి పదూకోడానికి ఒప్పేసుకున్నాడా?" మళ్లీ ప్రశ్నించిం దావిడ.

"లేదు" అన్నారు శంకరంగారు.

(46 వ పేజీ చూడండి)

భారతకథ విన్న కుర్రవాణ్ణి తండ్రి ఇలా అడిగాడు: ఏరా నాన్నా! భీముడు జి. టి. ఎక్సప్రెస్‌ను ఆపగలడంటావా?

కుర్రాడు: ఏమో! ఆ రైలు నేను ఎక్కలేదుగా.

ఆఫీసు కాదు

ఎ. బాల

ఈ మధ్య సోదరీమణులు కొంతమంది మగవారిదే దుబారా ఖర్చంతాను అంటూ నిరూపించారు. ఒకే జాతిమీద నేరాన్నంతటినీ మోపటం బాగాలేదు. రెండు తెగలలోనూ సమానగుణాలు కలవాళ్ళు ఉంటూనే ఉంటారు. మగాళ్ళలో దుబారాగా ఖర్చుచేసేవారుంటే ఆడవాళ్ళలోనూ ఉన్నారు. లేరని నిరూపించటం చాలా కష్టం!

పోనీలెండి, అన్ని చెడుగుణాలు మగవారివే అనుకుందాం. ఇటువంటివి మగవారిలో ఎందుకు వస్తున్నట్టు? తలుచుకుంటే ఆడవారు మాన్పలేరా? ఎందుకు మాన్పలేరు? నిక్షేపంలా మాన్పవచ్చు. కాని ఎంతమంది అట్లా చేస్తున్నారంటారు? అసలు భర్త ఇంటికి వేళకి వచ్చి ఇంట్లోనే ఆనందంగా గడపాలి అంటే అది భార్య ప్రవర్తన బట్టే ఉంటుంది.

ప్రతి స్త్రీకి తనకి నగలు కావాలి, బట్టలు కావాలి, పెద్ద బంగళా, కారు అన్నీ యిచ్చే భర్త ఉంటే .... అంటూ కలలు వస్తూంటాయి. కోరిక లన్నవి అందరికీ సహజం. అటువంటప్పుడు పురుషులు మాత్రం కలలు కనవద్దంటారు. స్త్రీలకే హోదా గాని పురుషులకి అక్కర్లేదా? అసలు పురుషుల కోరికలు కొంత సున్నితంగా ఉంటాయనవచ్చు. ఇంటిని పరిశుభ్రంగా ఉంచి, పిల్లలని తగు విధంగా పోషించి వేళకి వండిపెట్టి ఇంట్లో సుఖశాంతులను నెలకొల్పే భార్య కావాలనుకోవటం సహజం. ఇవేకాక, నా భార్య చక్కగా ఉండాలి. నాతో షికారుకి రావాలి, మీటింగులకి రావాలి, అన్నింటిలోనూ పాల్గొనాలి అని కూడా చదువుకున్నవాళ్ళు కలలు కంటారు. అంతేగాని స్వంతంకోసం ఆశపడరు. పడినవాళ్ళు మగవాళ్ళలో తక్కువనే చెప్పాలి. ఎక్కడో ఒకరిద్దరు తప్పిస్తే తక్కిన పురుషులు ఇంటి విషయాలలో భార్యకే హక్కంతా ఇచ్చేస్తారు. మరి అటువంటి భర్తలను ఎంతమంది భార్యలు సరిఅయిన విధంగా చూస్తున్నారంటారు?


చాలమంది ఆడవాళ్ళకి బద్ధకం ఎక్కువ. ఇలాంటివాళ్ళేమో కాస్త పెద్దవాళ్ళయిన ఆడపిల్ల ఉంటే వారికి వంట అప్పజెప్పి ఇరుగింటికి పొరుగింటికి షికార్లకి పోతారు. ఇంక కొంతమందికేమో భర్తకి ఏం కావాలో చూడటానికి, అతను వచ్చేవేళకి ఇంటికి వెళ్ళటానికి కూడా బుద్ధి పుట్టదు. ఇటువంటి వాళ్ళతో చాల కష్టం. ఇల్లు శ్మశానంలా తయారయినా వీరికి అవసరం లేదు. ఆ యింటిలో ఆడపిల్లగాని పెద్దదైతే చచ్చిందన్నమాటే. ఇలాంటివాళ్ళతో ఏ భర్త సుఖపడతాడు చెప్పండి?

ఇంకొకరకం మనుష్యులేమో ఎలానో వంటచేసి పడేసి కూచుంటారు. ఇంట్లో పిల్లలు గొడవ చేసినా, కాగితాలూ అవీ పోసి ఇల్లు నింపేసినా వాళ్ళని భయపెట్టో, బోధపరచో శుభ్రం చెయ్యటము అంటూ ఉండదు. ఆఫీసునుంచి 'ఉసూరు' మంటూ వచ్చిన భర్త చూసుకోవాలి వాళ్ళ విషయం.

ఇంకొంత మందేమో వాళ్ళు సుఖపడరు. ఇత తల వాళ్ళని సుఖంగా ఉండనివ్వరు. ఒక శేఖరంగారు ఉండేవారు. అవిడకి ఒక కూతురు, ఒక కొడుకు. కూతురుని ఒక డాక్టరుకిచ్చి పెళ్ళి చేశారు. కొడుకు డాక్టరు. అవిడకి ఏమాత్రం కోపం వచ్చిందా ఇంక ఆ యింట్లో గిన్నెలూ, చెంబులూ కంచాలూ ఉండేవికావు. వంటగది నుంచి విసిరేయటమే! అవి ఏమైనా అవిడకి అవసరంలేదు. వాళ్ళకి మాకు ఒకటే ముఖ్యం. కోపం శృతిమించుతే నూతిలో పడి చస్తానని గట్టెక్కి కూచునేది. ఇంక అవిడని ప్రతిమారీ ఆ భర్త, కొడుకు ఇంట్లోకి తీసుకువెళ్ళేవారు. ఇంక కూతుర్నేమో భర్త దగ్గరకి వెళ్ళి వెళ్ళగానే టెలిగ్రాం యిచ్చి రప్పించేది. వచ్చింతర్వాత ప్రతి చిన్న విషయానికి దెబ్బలాడేది. అవిడేమో నేను నీ యింట్లో ఉండను. మా ఆయన దగ్గరికి పోతానని తండ్రిదగ్గర గోల. ఇంక ఊర్లోకొచ్చే సినిమాలు చాలక ప్రక్కనున్న పల్లెలకి వచ్చినా ఒక లాంతరు పట్టుకుని బయలుదేరేది. అతనేమో "నే చేసే ఉద్యోగానికన్నా మర్యాద ఉంచవే" అనేవాడు. మేము చూశాము ఆవిడని. కాని ఇలాంటి వాళ్ళు ఎంతమంది ఉన్నారో! ఇలాంటివాళ్ళని తెలివితక్కువ వాళ్ళని అనుకోవటమా లేక గయ్యాళి గంప అనుకోవటమా?

ఎప్పుడూ ఇంతే — 84

శంకర్





ఆఫీసు కాదు

ఇటువంటి భార్యామణులు ఉంటే ఏ భర్త మాత్రం భరించగలడు చెప్పండి. ఇలాంటివాళ్ళు ఉంటూ, "ఏమండీ పిన్నిగారూ, మా ఆయన ఆఫీసు నుంచి ఇంటికి రానే రారండీ అలా క్లబ్బుకి వెళ్ళి ఏ పదింటికో ఇంటికి వచ్చి తింటే తింటారు లేకపోతే అక్కడే పడుకుంటారు ఎంత చెప్పినా వినరండీ. ఇదంతా నా ఖర్మ" అని పక్కింటి పిన్నిగారితో చెప్పుకుంటారు. చెప్పుకుంటూ కూర్చుంటే లాభం ఏమిటి ? వీళ్ళు మారితే వాళ్ళు మారతారు.

ఇంక కొంతమందేమో కావలసినదానికన్నా ఎక్కువ వండటం, పారపొయ్యటం. కూరలు ఎక్కువగా తరిగి పారేయటం చేస్తారు. ఇందులో కొందరు తెలియక చేస్తే కొందరు తెలిసి. ఆఁ ఆ కొంచెంకి చూసుకుంటామా అంటారు గర్వంగా. ఇది మంచిదా కాదంటారా ?

ఇలాంటి ఆడవాళ్ళ వున్నన్నాళ్ళు మగవాళ్ళ దురలవాట్లు పోవు. విసుగు, కోపం, చిరాకు కూడా పుట్టుకొస్తాయి. ఉన్నవే కాక లేని దురలవాట్లని కూడా చేసుకుంటారు. ఇల్లు, భార్య, పిల్లలు అంటే నిర్లక్ష్యం ఏర్పడుతుంది. ఆ మాటకి వస్తే మగాళ్ళకి ఇల్లూ ఇల్లూ అని ప్రాకులాడవలసిన అవసరం ఏముంది ? భార్య పిల్లలు ఉన్నారు. వాళ్ళవల్ల నాకు ఆనందం సుఖం, శాంతి లభిస్తాయి, అనే భావం కలగబట్టే కదా ఇంటికి వచ్చేది, ఎక్కువ సంపాదనకి పాటు పడేది. లేకపోతే తనకి సరిపడా సంపాదిస్తే సరిపోతుందిగా ! అంతగా కష్టపడవలసిన అవసరం ఏముంటుంది ? ప్రేమ అంటూ ఉండబట్టే కదా ఒకరి కోసం కష్టపడేది. నీకు నాకు సంబంధం లేదు. నా ఇంటి నుంచి పో అంటే స్త్రీ ఏం చెయ్యగలదంటారు ?

అందుకే భార్యాభర్తలలో భార్య భర్తకి తోడ్పడి అతనికి ఆనందాన్నిచ్చే పనులను చెయ్యడం నేర్చుకోవాలి.

ఇంటిని (వంటగదిని) పరిశుభ్రంగా ఉంచటం, ఆఫీసునుంచి రాగానే "ఏమండీ నాకు అల్లా చీర కావాలి, నెక్లెస్ కావాలి, మీరు ఏమీ తేరు" అంటూ చిరాకు మాటలు అనకుండా ఉండటం, అతని స్నేహితులు ఇంటికి వస్తే చిరాకు పడకుండా భర్త వారికి ఎలా మర్యాద చెయ్యమంటే అలా చెయ్యటం (భర్త స్నేహితులు వస్తే వీళ్ళొచ్చారు శనిగ్రహాల్లా దాపురించారు అనే రకం ఉన్నారు లెండి.) గృహంలో శాంతి నెలకొల్పటం ముఖ్యంగా భార్య ఆచరించవలసిన పనులు.

ఈవిధంగా ఏ స్త్రీ చేసినా లేదా ఇందులో కొన్నింటిని చేసినా ఆవిడ భర్త తన దుర్వ్యసనాలని మానుకోవటానికి ప్రయత్నిస్తాడు. ఇంటి పట్టునే ఉంటాడు.

అంతేగాని ఏదైనా చెప్పగానే నీ మాట నాకేం ఖాతరు అన్నట్టు మెలగకూడదు. భార్యాభర్త సంబంధంలో భార్యది ఎప్పుడు క్రింద చెయ్యేను.

ఇది 'భార్యా — భర్త' సంబంధం. అంతేగాని ఆఫీసు కాదు. ★

సాంఘిక గల్పిక

మస్తు రాజధాని

యం. యల్. [illegible]


ఇది తెలంగాణాలోపట ఒక జిల్లాలోపట ఒక వూరు. అవూరే నావూరు. నా పేరు వుల్లయ్య. అంటే ఏ. వుల్లయ్య లేసిన పిచ్చివుల్లయ్యనుకోకండి. నా పేరు వత్తే వుల్లయ్య. నేను మావూరిమదర్సలోపట్నే రెండో నాచకందాక తెలుగూ, బోల్తే జాయిదాదాక ఉర్దూ చదువుకున్న. అంతకంటే ఎక్కువ నాకు చదువురాదు. ఆ జమానలమన రాజ్యాన్ని తురుక రాజు ఏలుతున్నడు. అందుకేనాకు తెలుగుకంటే తురుకమే సాఫ్‌గ నస్తది. కానిమీకు తురుకం రాదాయె! వచ్చినా నా కొచ్చినంతసాఫ్‌గ రాదాయె! అందుకని—తెలుగులోనే మీతోటిమాట్లాడుత.

నాకెన్నో రోజులనుంచి పట్నంలో నాకథని మీకుచెప్పాలని ఉన్నది. ఆ నందు యిప్పుడు దొరికింది. అందుకనే నేను చెప్పుతుంట. మీరు గడ్‌బడ్ చేయకుండా వినుండ్రి. కాని "ఇడికెందుకు పోయినవ్? యాడినుంచి అక్కడి కొచ్చినవ్? వత్తి దొంగులు కొడుతున్నవ్? ....." అని మాత్రం నాకు యాష్ట తెప్పించకుండ్రి.


నేను రెండోది జమ్యాట్ కాంగనే ఎక్కడనన్నఏదన్న పని దొరుకుతదా అని చూసిన. కాని ఫాయిదా లేకుంటపోయింది. ఎట్లద్దా, నేను ఎట్ల బతకాలెఅని ఆలోచించుడు మొదలు పెట్టిన. అదే రోజుల్ల నా కిస్మత్ మంచిగుండబట్టి పట్నం (హైదరాబాదు)ల పనిచేస్తున్న మా మామ (అమ్మతమ్ముడు) మా యింటికొచ్చిండు. మా నాయినమాటల నడుమ మామతో నా గురించి చెప్పిండు. ఆయన మంచోడు కాబట్టి ఎట్లన్న కోశిశ్‌చేసిపట్నంల నాకు కొలువు చూపెడుతనని మా నాయినతోటి చెప్పిండు. మా నాయిన మామతోటి నక్కగనన్ను పట్నం పంపిచ్చిండు. నిజంగ నాది ఎంతమంచి తక్దీర్! లేకుంటే

(44 - వ పేజీ చూడండి)






అబ్బాస్



ఛాల్



డిగాల్

ఆల్జీరియా అంతర్యుద్ధం

ఒక ఫ్రెంచి అధికారిని అవమానపరచారనే మిషతో ఫ్రాన్సు అల్జీరియాను 1865 లో వశపరచుకుంది. అప్పటినుంచి నేటివరకూ అల్జీరియా ఒక వలసప్రదేశంగాకాక, ఫ్రాన్సుదేశంలోనే ఒక భాగమని ఫ్రెంచివారు అంటూ వచ్చారు. పారిస్ శాసన సభలో అల్జీరియన్లకు స్థానాలున్నాయి. పరిపాలన ఒక గవర్నర్— జనరల్ ద్వారా జరుగుతుంది.

మొదటిరోజుల్లో ఫ్రెంచివారు అల్జీరియాకు త్వరత్వరగా తమ దేశంవారిని తీసుకువచ్చి అక్కడ స్థిరపడిపోయేట్లు చేశారు. సాగుబడికి తగిన భూములన్నీ వలస వచ్చిన వారికి పంచిపెట్టారు. దీనివల్ల అంతకుముందే దేశంలోఉన్న ప్రజలకు మొత్తం భూములలో నూటికి సుమారు అరశాతం కూడా దక్కలేదు. కాని జనాభా లెక్కలు చూస్తే వారు నూటికి 11 కూడా లేరు!

అల్జీరియా పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశంకాదు. వ్యవసాయమే దేశంలో ముఖ్యమైన వృత్తి అనవచ్చు. ఇది కూడా ఇక్కడ ఉత్పత్తి మొత్తం ఫ్రాన్సు ఎక్కువ ధరలకు కొంటున్నది కనుక కష్టం లేకుండా సాగుతూ ఉంది. అల్జీరియాలోని యూరోపియన్ వర్గాల శ్రేయస్సు కోసమే అల్జీరియా ఫ్రాన్సులో ఒక భాగంక్రింద పరిగణించేందుకు కావలసిన ఏర్పాట్లు జరిగాయని చెప్పకతప్పదు. నూటికి 90 కంటే కొంచెమే తక్కువగాఉన్న ముస్లింలు నిరుపేద స్థితిలో ఉన్నారు. ఎన్ని సంస్కరణలు తెచ్చినా, ఫ్రెంచి పరిపాలన వీరి కేవిధమైన లాభాన్ని తీసుకురాలేకపోయింది. యూరోపియన్‌వర్గాలు వీరికవి రాకుండా కూడా చూశాయి. (అయితే ఎందరో ముస్లింలు ఫ్రాన్సుకి తరలి వెళ్ళిపోయి అక్కడ జీవనోపాధిని ఏర్పరుచుకొన గలిగారు. అక్కడఉన్న నాలుగులక్షల ముస్లింల ఆదాయం అల్జీరియాలో పది పదిహేను లక్షల మందినయినా పోషిస్తున్నదనే విషయం గమనించ తగ్గది). స్థూలంగా చెప్పాలంటే, ముస్లింల సగటు ఆదాయం యూరోపియన్ల సగటు ఆదాయంలో మూడవ వంతును మించిలేదు. కాని, ఇది సగటు సంఖ్య మాత్రమే. ముస్లింలలో ముప్పాతికమంది ఆదాయం యూరోపియన్ల దానిలో పదవ వంతు కంటే తక్కువ. మిగిలినవారు చాలా ఐశ్వర్యవంతు లవటంచేత సగటు లెక్కలీవిధంగా వస్తాయి. ముస్లింలలో 2% వరకే పాఠశాలలకు వెళ్తారు.

పరిస్థితులీవిధంగా ఉన్నప్పుడు ముస్లింలలో జాతీయోద్యమం బయలుదేరిందంటే ఆశ్చర్యం లేదు. టునీసియా, మొరాకో మొదలైన దేశాలలో రాజులు 'బే'లు (Beys) వంటివారు ఉండటంవల్ల అక్కడ ఉద్యమాలు మరికొంత త్వరగా ఏర్పడే అవకాశాలు ఉండేవి. అల్జీరియాలో జాతీయోద్యమం కేంద్రీకరింపబడటానికి కావలసినదేదీలేదు.

అల్జీరియా ముస్లింల జాతీయోద్యమం ఫ్రాన్సు దేశంలో మెస్సాలీహాడ్జ్ అనే అతను ప్రారంభించాడు. దానికి 'ఉత్తరాఫ్రికా తార' అనే పేరు పెట్టాడు. మొదటినుంచీ ఫ్రెంచి ప్రభుత్వాలు దానిని అణచి వేయటానికి ప్రయత్నిస్తూ ఉండేవి. చివరకు 1947 లో మెస్సాలీహాడ్జ్ పార్టీపేరు ఎమ్. టి. యల్. డి. (ప్రజాస్వామ్యపు స్వేచ్ఛల విజయం కోసం పాటుపడే ఉద్యమం)గా మారింది.

దీనికి పోటీగా మరో జాతీయ పక్షం ఉండేది. దీనిపేరు యు. డి. యమ్. ఏ. (అల్జీరియన్ పథకంకోసం కృషిచేసే ప్రజాస్వామ్యపు సంఘం) దీని స్థాపకుడే శ్రీ ఫర్హాత్ అబ్బాస్.

ఎమ్. టి. యల్. డి. ఎంత తీవ్రమైనదో ఇది అంత మితవాదాల నుపయోగించే పక్షం. దీనిని చూస్తే మొదటి పార్టీకి ఎప్పుడూ పడేదికాదు. యుద్ధం ముగిసిన సంవత్సరమే ముస్లింలలో పెద్ద అశాంతి పెరిగి యూరోపియన్లపై తిరగబడ్డారు. వీరిని యూరోపియన్లు నిర్దాక్షిణ్యంగా అణచి వేశారు. నూరు మంది యూరోపియన్లు మాత్రం చనిపోతే, కొన్ని వేలమంది ముస్లింలు హత మార్చబడ్డారు. ఈ సందర్భంలో యూరోపియన్ కమ్యూనిస్టులు ముస్లింల ప్రతిపక్షంవైపే ఉన్నారు.

ఈ అశాంతిని గమనించి ఫ్రాన్సులో కొందరు నాయకులు అల్జీరియన్ ముస్లింలకు సహాయపడే పథకాన్ని ఒకదానిని తయారు చేశారు. ఈ పథకాన్ని అమలు పరచేందుకు ముస్లింల సహకారం అవసరమని వారిలో కొందరిని ఆహ్వానించారు. కొందరు సమ్మతించారుకాని మెస్సాలీహాడ్జ్ ఇది ఒక విధమైన ద్రోహంక్రింద భావించి తన అయిష్టాన్ని తెలిపాడు. యం. టి. యల్. డి. చీలిపోయి చివరకు నేటి ఎఫ్. ఎల్. ఎన్. (జాతీయ స్వతంత్ర పక్షం) ఏర్పడింది. మొదటిలో ఇది ఫర్హాత్ అబ్బాస్ వంటి మితవాదులకు విరోధంగాఉన్నా, కడపట అబ్బాస్ ఈ పక్షం నాయకుడయ్యారు. నేడు అల్జీరియాలో యం. యన్. ఏ. (అల్జీరియన్ జాతీయోద్యమం) అనే మరొక పార్టీ ఉన్నా యఫ్. యల్. యన్. ఒక్కటే పూర్తిగా ప్రజాదరణ పొందిన జాతీయ పక్షమని చెప్పవచ్చు. ఈ ఉద్యమం 1954 నుంచి నేటివరకూ ఫ్రెంచి ప్రభుత్వాన్ని ఎదిరిస్తూ వచ్చింది. మొట్టమొదట వీరు బాహాటంగా చేసిన తీవ్రమైన కృత్యం 1954 నవంబరులో. ఇద్దరు ఫ్రెంచి వారిని (ఒక టీచరు, అతని భార్య) చంపివేశారు. అప్పటినుంచి నేటివరకూ ఎంత మంది చనిపోయారో చెప్పలేము. యూరోపియన్లు

కొన్ని వందల మంది చనిపోతే, ముస్లింలు కొన్ని వేలమంది హతమార్చబడ్డారు.

మొదటి రోజుల్లో యఫ్. యల్. యన్. గెరిల్లాయుద్ధంచేసి ఊరుకునేది. క్రమంగా ప్రజలందరినీ ఈ యుద్ధంలోకి ఏదో విధంగా లాగింది. ప్రతిగ్రామంలోనూ తమ పక్షానికి ఒక రకమయిన 'శిస్తు' చెల్లించుకుంటుంది. ఒక కుటుంబానికి వారానికి కనీసం అయిదు రూపాయలైనా పుచ్చుకుంటుందంటారు. తమతోసహకరించని ముస్లింలను కూడా వెంటనే చంపివేయుటంచేత యఫ్. యల్. యన్. కి సహాయం మరింత సులభంగా దొరుకుతూ వచ్చింది. ఫ్రాన్సు దేశంలోఉండే అల్జీరియన్ ముస్లింలు కూడా తమ 'శిస్తు' చెల్లించుకొని తీరాలి. ఇక్కడ మాత్రమే గత అయిదు సంవత్సరాలుగా సగటున రోజుకి ఇద్దరు ముస్లింలు యఫ్. యల్. యన్. తరఫున చంపబడ్డారని ప్రతీతి.

ఫ్రాన్సు వీరిని అణచివేసే ప్రయత్నం రోజుకి ఒకటిన్నరకోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ వచ్చింది. ఫ్రాన్సు దేశంలోని యువకులలో ఎక్కువ భాగం అల్జీరియాకే వెళ్ళిపోవలసివస్తూ ఉంది. ఈ పరిస్థితులు ఎటువంటి దేశానికైనా భరింపరానివనే చెప్పాలి. సైన్యంలో, కొన్ని దక్షిణ పక్షాలలో, మొదట్లో కొన్ని వామ పక్షాలలో కూడా ఎంత ప్రోద్బలమున్నా క్రమేణ ఈ విధమైన యుద్ధానికి ఫ్రాన్సు తట్టుకొనలేదని అందరూ గ్రహించారు. కాని అల్జీరియాలోని యూరోపియన్లవల్ల ఆ దేశానికి స్వాతంత్ర్యం ఇస్తామని స్పష్టంగా చెప్పలేకపోయేవారు. ఒక ప్రభుత్వం తర్వాత మరొక ప్రభుత్వం ఈ ఒక్క విషయం పైనే పతనమయిపోయింది. శ్రీ మెండెస్‌ఫ్రాన్స్ 1955 లో మొదలుపెట్టిన సంస్కరణలు విఫలమైపోయాయి.

1958 మే నెలలో డిగాల్ వచ్చేదాకా అల్జీరియన్ సమస్యకు పరిష్కారమే లేదనిపించింది.

అల్జీరియాలోని యూరోపియన్ వర్గాల పక్షంఉన్న కొందరు సైనికాధికారులే డిగాల్‌ని పదవిలోకి తీసుకు రాగలిగారనేది గమనించతగిన విషయం. కాని డిగాల్ తమ అధికారాన్ని జాగ్రత్తగా స్థిరపరచుకున్నారు. తమ విధానాలను స్పష్టంగా చెప్పక, ఒక్కొక్కప్పుడు ఒకరిని బల పరుస్తూ క్రమంగా అల్జీరియన్ జాతీయ నాయకులతో 'సంప్రదింపులు' ప్రారంభించారు. మొదట్లో వీరి పనులు ప్రశంసించుటమే నేరమనే యూరోపియన్లు కూడా డిగాల్ విధానాలను అర్థం చేసుకొనలేకపోయారు.

యఫ్. యల్. ఎన్. నాయకులు కొంతకాలం నుంచి ఒక 'ప్రభుత్వం' ఏర్పాటు చేశారు. దీని ప్రధాన మంత్రిగా శ్రీ అబ్బాస్ ఎన్నుకోబడ్డారు. ఈ ప్రభుత్వంయొక్క కేంద్రం కెయిరోలో ఉండంటే ఆశ్చర్యంలేదు—అల్జీరియా ముస్లింలలో ఎక్కువ భాగం అరబ్బులు కాబట్టి. వీరు తమ ప్రభుత్వాన్ని ఫ్రెంచివారు గుర్తించి సంప్రదింపులు జరిపేముందు పూర్తిస్వాతంత్ర్యం కావాలని కోరుతూ వచ్చారు. ఇంతకుముందు చెప్పినట్లు డిగాల్ కొన్ని సమయాలలో ముస్లింలనూ, కొన్ని సమయాలలో యూరోపియన్లనూ బలపరచినట్లు ప్రకటనలుచేసి, మెల్లిగానే అయినా తప్పకుండా అల్జీరియా స్వాతంత్ర్యానికే దారి తీస్తున్నట్లు తోస్తుంది.

అల్జీరియానుంచి యూరోపియన్లు తరలి వెళ్ళిపోయినట్లయితే (స్వాతంత్ర్యం వస్తే ఈగతి తమకు తప్పదని వారంటారు) అల్జీరియాకు పెద్దనష్టమే రావచ్చు. ప్రస్తుతం దేశంలో 90% పైన పెట్టుబడి, ఆదాయం వీరివే. అల్జీరియాలో ఎడారి చాలా ఉంది కనుక ఫ్రాన్సు సహాయం లేనిదే అల్జీరియాకు ఆహారం కూడా సరిపోదని కొందరి నిపుణుల అభిప్రాయం. సాంకేతికంగా కూడా అల్జీరియా కొంతకాలంవరకూ ఫ్రాన్సుపైన ఆధారపడవలసి వస్తుందంటారు.

(45-వ పేజీ చూడుడు)

అల్జీరియా: కొన్ని వివరాలు

—అల్జీరియా వైశాల్యం 8,60,937 చ. మైళ్ళు. ఇందులో చాలాభాగం ఎడారి.

—అల్జీరియా జనాభా. 95,30,000. ఇందులో సుమారు 10,00,000 మాత్రమే యూరోపియన్లు. మిగిలినవారు ముస్లింలు. ముస్లింలలో అరబ్బులుకాక బెర్బరులనే తెగవారు కూడా ఉన్నారు.

—అల్జీరియా ముస్లింల సంఖ్య సంవత్సరానికి 2,00,000 అధికమవుతున్నది.

—అల్జీరియాలో మొత్తం 1,50,00,000 ఎకరాల భూమిలో 50,00,000 ఎకరాల వరకూ యూరోపియన్లే సాగుబడి చేస్తారు.

—అల్జీరియా ముస్లింలలో ధనవంతులనబడేవారు – అంటే ఫ్రెంచి వారిలో సమానమయిన ఆదాయం కలవారు 2% మించి లేరు.

—అల్జీరియా ముస్లింలలో నూటికి పదవ వంతుకంటె తక్కువ మందికి మాత్రమే అక్షర జ్ఞానం ఉంది. వీరిలో సగం మందికిపైగా సగటు వయసు 25 సంవత్సరాలే.

—అల్జీరియాలో 40,000 మందికిపైన ఫ్రెంచి సైనికులున్నారు.

—అల్జీరియాలో ఫ్రాన్సు పెట్రోలుకోసం 300 కోట్లరూపాయలపైగా పెట్టుబడి పెట్టాలని నిశ్చయించింది.

—ఆల్బర్ట్ కామస్ అల్జీరియా దేశస్థుడు.

—అల్జీరియా యుద్ధం'వల్ల యఫ్. యల్. యన్. కు కూడా సాలుకు వందకోట్ల రూపాయలదాకా ఖర్చవుతూ ఉంది. ఇందులో సగం చైనా మొదలయిన దేశాలనుంచి వస్తూ ఉంది.

★ ★

అల్జీరియా: సైనికాధికారుల తిరుగుబాటు

పోయిననెలలో ఫ్రెంచి ప్రభుత్వం మళ్ళీ పడిపోయేఅంతటి పరిస్థితి ఏర్పడింది. అల్జీరియా జాతీయ నాయకులతో సంప్రదింపులు జరపటానికి సంసిద్ధుడుగా ఉన్నాడనే కోపంతో కొందరు సైనికాధికారులు డిగాల్‌కి ఎదురు తిరిగారు. అల్జీరియా సమస్యను పరిష్కరించటానికి తగినవారు డిగాల్ ఒకరేనని 1958 లో ఆయనను బలపరచినవారు నేడు ఫ్రాన్సు దేశాన్నే ఆక్రమించి డిగాల్‌ను హత్యచేయటానికి పూనుకున్నారు. ఈ 'కుట్ర' పన్నినవారి నాయకునిపేరు జనరల్ మారిస్‌చాల్. ఇతని అనుచరులు, మరొక ముగ్గురు రిటైరయిన జనరల్‌లు. ఇంతవరకూ అల్జీరియాలోని ప్రజలే ప్రభుత్వాన్ని ఎదిరించినప్పుడు సైన్యం వారి పక్షంగా ఉండేది. ఈ తిరుగుబాటు కేవలం సైన్యానిదే.

పారిస్ నగరాన్ని ముట్టడిచేసి ప్రభుత్వాన్ని కైవసం చేసుకోవాలని వారు ప్రయత్నించారు. ముందు అల్జీరియాలోని ఫ్రెంచి గవర్నర్ జనరల్‌ను 'అరెస్టు'చేసి దేశమంతా తమ పక్షంఉన్న సైనికదళాలను పంపించారు. కాని, వారి ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. డిగాల్ నిర్భయంగా వారిని అణచివేశారు. చాల్ మొదలైనవారిని అరెస్టు చేశారు. కొన్నివేల మందిని శిక్షించబోతున్నారు.


ఈ సందర్భంలో శ్రీ కెన్నడీ డిగాల్‌కి ఏ విధమైన సహాయాన్నైనా చేస్తామన్నారు. యఫ్.యల్. యన్. కు సంవత్సరానికి 20 కోట్ల రూపాయల సహాయం కమ్యూనిస్టు రాజ్యాలు ఇస్తున్నాయి. అంటే అమెరికా రష్యా 'సూయజు' దాడి జరిగినప్పుడు కలిసినట్లు యఫ్. యల్. యన్. విషయంలో మళ్ళీ ఒకే విధమైన విధానాన్ని అవలంబిస్తున్నారనవచ్చు!

[ఆమధ్య మా క్లబ్బులో కేశవరావనే భీమా ఏజెంట్ మెంబర్ అయ్యాడు. అతను చేరినప్పటి నుంచీ భీమా చెయ్యమని అందరినీ బాధ పెట్టే వాడు. ఒకరోజు అడక్క అడక్క గణపతిరావుగారిని జీవిత భీమా చెయ్యమని కోరాడు. ఇది విన్న మేము ఆశ్చర్యపోయాం. గణపతిరావుగారు ఏమంటారా అని కుతూహలంతో ఎదురుచూశాం. ఆయన చుట్టపొగ మెల్లిగా వదుల్తూ, "నేను భీమా చేస్తే నా సంగతేమవుతుందో ఎలా చెప్పగలవ్? నీలాగే కొందరివల్ల మా సత్యానికి పట్టిన గతి చెప్తాను" అన్నాడు. కేశవరావు కొంచెం అయిష్టంగానే చెప్ప మన్నట్టు ఆయన వంక చూశాడు.]

సత్యం మా ముఖ్య స్నేహితులలో ఒకరయిన 'పాలసీ'తో అదేదో బంగారు పతకం సంపాదించాడు. తను జీవితంలో ఏదో సాధించగలిగానను కుని సంతోషించాడు.

అప్పటికి అతని వయస్సు పాతిక సంవత్సరాలు ఉంటుంది. కొంతకాలంనుంచీ తండ్రి వివాహం చేసుకోమని ఒత్తిడి చేస్తున్నా తొందరలేదని తప్పించుకొంటూ వచ్చాడు. 'సువర్ణ పతకం' బహు మతి రావడంతో అతని అభిప్రాయాలు కొన్ని మారాయి. పెళ్ళి చేసుకునే సమయం వచ్చిందను కున్నాడు. బ్రహ్మానందరావుగారు అతనికి సరి యైన సంబంధాలు వెతకడం ప్రారంభించాడు. శ్రేయోభిలాషియైన రాజేశ్వరరావుగారు కూడా ఆసక్తి చూపించాడు. ఇది తోసివేయవలసిన విష గలిగేవారా అన్న అనుమానం రాక తప్పదు.

బ్రహ్మానందరావుగారు అంతకుముందే ఆయ నతో స్నేహం తగ్గించుకున్నాడు. పెద్ద 'పాలసీ' ఇచ్చాడని అభిమానంఉన్న సత్యమే ఆయనవద్దకు వెళ్ళడం తగ్గించుకున్నాడు. తగ్గించుకున్నాడే కాని అసలు మానుకోలేకపోయాడు. దానికి రెండు ముఖ్య కారణాలుండేవి. ఒకటి ఏటా జమా చేయవలసిన ప్రీమియం. రెండవది కొంచెం ప్రత్యేక మయిన కారణం. రాజేశ్వరరావుగారికి వరసకు మేనకోడలయిన ఒక అమ్మాయి ఉండేది. ఆమె పేరు సుమతి. బి. ఏ. చదువుతూ, రాజేశ్వరరావు గారి ఇంట్లోనే ఉండేది. సత్యం మొదట్లో ఆమెను గమనించకపోయినా ఒకరోజు ఆమెను ప్రేమిస్తున్నా



బ్రహ్మానందరావుగారి రెండవ కొడుకు (అన్నారు గణపతిరావుగారు) తండ్రి వద్దంటున్నా వినకుండా "ఇన్స్యూరెన్స్ ఏజన్సీ పుచ్చుకుని చేస్తున్న పని మానుకున్నాడు. ఇది ఇరవై రెండు సంవత్సరాల క్రిందిమాట. అప్పటికింకా భీమావ్యాపారం జాతీ యం కాలేదని మీకూ తెలుసు. సరే రెండు మూడు సంవత్సరాలలోనే సత్యం పెద్ద ఏజంటయిపోయాడు. భీమాపులి అనే బిరుదు కూడా సంపాదించాడు.

అతని క్లయింట్లలోకల్లా పెద్దవాడు రాజేశ్వర రావుగారు. ఈయన దక్షిణ భారత దేశంలో పెద్ద జమీందారులలో ఒకడు సత్యం చాకచక్యంవల్ల నైతేనేమి, బ్రహ్మానందరావుగారి పరిచయంవల్ల నైతేనేమి సత్యం ద్వారా తన జీవితాన్ని ఏడు లక్షల ఏభై వేల రూపాయలకు భీమా చేశాడు. సత్యం ఈ యంకాదు. రాజేశ్వరరావుగారు చాలా పెద్దమనిషి. బ్రిటిష్‌వారి సంస్థలకు విరాళాలిచ్చిరావుబహద్దూర్ బిరుదు సంపాదించారు. యుద్ధకాలం గనుక— ఇరవై రెండు సంవత్సరాల క్రితం సత్యం భీమా వ్యాపారం మొదలు పెట్టాడని ఇదివరకే చెప్పాను— 'వార్ ఫండ్'కి పెద్ద మొత్తం దానంగా ఇచ్చి 'సర్' బిరుదు కూడా దొరుకుతుందని ఆశించాడు. యుద్ధం తోబాటు 'క్విట్ ఇండియా' ఉద్యమం బలంగాఉన్న సమయం అది. ఆ సమయంలో రాజేశ్వరరావు గారు శాయశక్తులా బ్రిటిష్ ప్రభుత్వానికి తోడ్ప డుతూ జాతీయోద్యమానికి అన్ని విధాలా అడ్డు వచ్చేవాడు. కొంతకాలానికి ఆయనపేరే ఎందరికో కంటకమయిపోయింది. భార్యా బిడ్డలు లేనివారు గాని, ఉంటే వారైనా ఈయన వైఖరిని భరించ నని గ్రహించాడు. ఆమెను కలుసుకోవాలంటే రాజేశ్వరరావుగారి ఇంటికి వెళ్ళక తప్పేదికాదు. అవి కాక సత్యం పెద్ద జాతీయవాది అనలేము. ఏదో సరిపెట్టుకుని రాజేశ్వరరావుగారిని అవసరం వచ్చి నప్పుడు మాత్రమే చూసేవాడు.

సత్యం ఆమెను గాఢంగా ప్రేమించాడు. ఆమె ఇతన్ని వలచిందాఅని మీరడుగుతారు. ఈ ప్రశ్నకి సరి యైన సమాధానమివ్వడం కష్టం. సత్యంపైన ఆమెకు అభిమానం లేకపోలేదు. కురూపికాడు. భీమా వ్యాపారంలో కావలసినంత సంపాదించేవాడు. కాని అతను కేవలం ఒక ఇన్స్యూరెన్స్ ఏజెంటు. ఆస్తిపరుడుగాని లోకుల్ని సంభ్రమాశ్చర్యాలోముంచి యెత్తగల నాయకుడుగాని కాదు.

దీనికితోడు రాజేశ్వరరావుగారి దగ్గిర బంధువైన

సంజీవరావు తనను వివాహం చేసుకొనమని అప్పటికి కొంతకాలంనుంచే అడుగుతున్నాడు. ఈ సంజీవరావు సత్యం వయస్సువాడేకాని ఏమాత్రం ధనవంతుడుకాదు. కాలేజి రోజుల్లో మంచి వక్తగా పేరు సంపాదించాడు. పరీక్షలన్నీ మంచి మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు. అప్పటికి ఒక చిన్న ముద్రణాలయంలో పని చేస్తూ ఉండేవాడు. ఎప్పుడో పుస్తకాల వ్యాపారంపెట్టి మానసికమైన విప్లవం ఒకటి దేశంలో తీసుకు వస్తానని అనేవాడు. సుమతి వీరిద్దరిలో ఎవరిని వరించాలో నిర్ధారణ చేసుకోలేకపోయింది. అందుచేత, సత్యం తన భార్య కావలిసిందని కోరినప్పుడు నిరాకరించింది. అయితే మర్యాదగానే మాట్లాడటంచేత సత్యం నిరాశచెందలేదు. ఎప్పటికైనా తన నిర్ణయం మార్చుకోకుండా ఉంటుందా అనుకునేవాడు.

కేశవరావుగారూ! పరిస్థితి అర్థమయిందనుకుంటాను. అందరూ ఏవగించుకునే రాజేశ్వరరావుగారిని వ్యాపారంకోసం ఆశ్రయించవలసి రావటం ఒక వైపు, తన ప్రేమ నిరాకరించిన సుమతి మరొక వైపు, మేధావిగా చెలామణి అవుతున్న సంజీవరావు ఇంకొకవైపు ఇవన్నీ సత్యంలో ఒక వింత పరిణామానికి దారితీశాయంటే ఆశ్చర్యపడవలసిన అవసరంలేదు. ఆత్మ పరీక్ష చేసుకున్నాడు. తన జీవితంలో ఉత్కృష్టమైన ఆదర్శాలుకాని, ఆశయాలు కాని లేవనుకున్నాడు. వ్యాపారం తప్ప ఆదర్శమే లేదనిపించింది.

జాతీయోద్యమంలోచేరి ఆత్మశుద్ధి కేగాక సుమతి అభిప్రాయంలో మార్పుకోసం ప్రయత్నించవచ్చు ననుకున్నాడు. ఒకదినంవచ్చి నా సహాయం కోరాడు.

అది పంతొమ్మిదివందలనలభై ఒకటవ సంవత్సరంలో నవంబరు నెల. దేశమంతటా అశాంతి చెలరేగే సూచనలు ఉన్నాయి. విప్లవవాదం ప్రత్యేకంగా ప్రబలంగాఉంది. ఎంత ప్రయత్నించినా ప్రభుత్వం విప్లవకారులను అణగద్రొక్కగలదా అనిపించేది. వీరిలో నా కొందరు స్నేహితులుండేవారు. అహింసావాదినైనా వీరిపట్ల సానుభూతి ఉండటంచేత వీలయిన సహాయం చేస్తూ ఉండేవాడిని. ఈ విషయం సత్యానికి తెలును. అందుకనే నా సహాయం అర్థించాడు. విప్లవకారులతో చేర్పించమని అడిగాడు. నేను మొదట సందేహించినమాట నిజం. ఎంత కాదన్నా సత్యం నెమ్మది మనిషి. చిన్నప్పటినుంచీ ఏదో తోసుకువచ్చాడుకాని విప్లవంలో పాల్గొనే శక్తి ఉన్నదా అంటే, సందేహాస్పదమేననాలి. మంచిది కాదేమోనని వారించాను. కాని అతను వినలేదు. అయిష్టంగానే నా స్నేహితుడి కొకడికి సిఫార్సుచేసి విప్లవోద్యమంలో ప్రవేశం కల్పించాను.

''భీమా పులి' సత్యం ఒకరోజు మాయమైపోయాడు. మాయమవకపోతే కారాగృహానికి వెళ్లేవాడనటంలో అనుమానంలేదు. చేరిన మూడు నాలుగు నెలలకే 'అండర్ గ్రౌండ్' ఉద్యమంలో పేరు మారుమోగిపోయి ప్రభుత్వం గూఢచారులితని వెంటపడ్డారు కాబట్టి సత్యానికి తెలిసిన వారందరినీ కాయటం మొదలుపెట్టారు. సత్యం జీవితంలోని మార్పు ఒక్కొక్కరికొక విధంగా కనుపించిఉండవచ్చు. బ్రహ్మానందరావుగారు లోలోపల బాగా సంతోషించాడు. రాజేశ్వరరావుగారు అసహ్యించుకున్నాడు. సుమతి కిది ఏవిధంగా తోచిందో మీకు తెలుసుకోవాలని కుతూహలంగా ఉందంటే అందులో వింత ఏమీలేదు కాని ఆమె అభిప్రాయం నాకే సరిగ్గా తెలియలేదు. ఒకసారి మాత్రం సత్యం ఆమెను అతి రహస్యంగా కలుసుకుని అడిగాడుట. 'అండర్ గ్రౌండ్' ఉద్యమంలో తిరుగుతున్న వ్యక్తిని వివాహం చేసుకుని త్వరగా విధవ నవాలని తాను కోరడం లేదన్నదని సత్యమే నాకు చెప్పాడు. ఏమైతేనేం సత్యం అంతరాత్మకు తృప్తితప్ప ఆమె నిశ్చయాలలో మార్పేమీ కలిగినట్లు తోచదు. సంజీవరావు ఇదే మంచి సమయమనుకుని తను కూడా అడిగి చూశాడుకాని సుమతి అతనికి తగినంత కార్యసాధనలేదని నిరాకరించింది.

ఇలా కొన్ని నెలలు గడిచాయి. ఆగస్టు నెల రానే వచ్చింది. దేశంలో చెలరేగిన అశాంతి ఇంతా అంతా కాదు. జాతీయవాదులలో విప్లవవాదులపట్ల ప్రభుత్వం ప్రత్యేకమయిన అమానుషత్వంతో ప్రవర్తించింది. ప్రభుత్వపక్షంతరఫున కృషి చేసిన ప్రముఖులలో రాజేశ్వరరావుగారు ఒకరని మీకు వేరే చెప్పనక్కరలేదనుకుంటాను. స్వయంగా యుద్ధ విరాళం పోగుచేయటం మొదలుపెట్టాడు. ఇటువంటివారు దేశమంతటా ఉండేవారు. వీళ్ళపైనంత వరకు ప్రతి చర్య తీసుకోవడానికి విప్లవకారులు ప్రయత్నిస్తూ ఉండేవారు. కొందరిని భయపెట్టేవారు. మరి కొందరికి.....మరణదండన విధించేవారు.

మరణదండన శిక్షగా పొందిన వారిలో రాజేశ్వరరావుగారొకరు. ప్రాంతీయవిప్లవసంఘం ఏకగ్రీవంగా ఆయన నిర్మూలనను ఆమోదించింది. శిక్ష అతి కఠినమైనదని మీరనుకోవచ్చు. దేశద్రోహులకు ఇదే సరియైనదని విప్లవకారుల అభిప్రాయం. అంతేకాక ఈయన సహాయంతో వారిలో కొందరు ప్రభుత్వానికి చిక్కిపోయారు. చాలా తర్జనభర్జన జరిగిన తర్వాత ఆయనని ఈ లోకంనుంచి పంపివేసేభారం సత్యంపైన పడింది.

అంతకుముందు ఉద్రేకంగా మాట్లాడిన సత్యం చల్లబడ్డాడు. ఈ సాహసకృత్యానికి మరెవరినైనా నిర్దేశించినట్లయితే బాగుంటుందని తను నాయకుడితో అన్నాడు. నాయకుడతని సందేహాన్ని అవహేళనగా చూశాడు. ధైర్యంలేనివారు ఇటువంటి ఉద్యమాలలో అసలు చేరకపోయినట్లయితే బాగుండేదన్నారు. అన్ని విధాలా సత్యం పౌరుషాన్ని పైకి లేవదీయాలని ప్రయత్నించారు. సఫలుడయ్యాడు కూడా. ఎన్నో సమాలోచనల తర్వాత అందరూ ఒక నిర్ణయానికి వచ్చారు.

> కృష్ణమూర్తి—ఈ ప్రపంచమంతా దగాకోరులతో నిండిపోయింది. ఇవాళ ప్రొద్దున పాలవాడు దొంగ రూపాయి నాకిచ్చి వెళ్ళిపోయాడు.
>
> రామారావు-ఆ! ఏది ఆ రూపాయి.
>
> కృష్ణమూర్తి-ఇంత వరకు ఉంచుతానా! అప్పుడే దానిని కాఫీ హోటలులో మార్చేశానులే!
>
> శ. సీతారామ్ (హైదరాబాద్)

రాజేశ్వరరావుగారిని హతమార్చాడం తేలికకాదు. సాధారణంగానే హత్య కష్టమైన పని. అందులో ప్రభుత్వాన్ని తప్పించుకుని తిరిగే విప్లవకారులకు శత్రుపక్షం మనిషి అందుబాటులో ఉండడు. రాజేశ్వరరావుగారు జాగ్రత్త మనిషి. అప్రమత్తుడుగా ఉండేవాడు. అవసరమైనప్పుడే ఇల్లు వదలి బయటకు వెళ్లేవాడు. ఆ వెళ్ళినప్పుడు కూడా కావలిసినంత రక్షణ ఏర్పాటు చేసుకునేవాడు ఇంటికి కావలా ఉండేదనివేరే చెప్పనవసరంలేదు. అయినా సత్యానికి అన్ని విషయాలూ పరిచితమైనవి కనుక ఒక రాత్రి వెళ్ళి తుపాకీతోగాని, కత్తితోగాని కార్యం ముగించుకు రావాలని నిర్ణయించారు

ఒక అమావాస్య రాత్రి సత్యం మారువేషంతో తుపాకీ, కత్తులు తీసుకుని బయలుదేరాడు. రాత్రి పన్నెండు అవుతున్నదనగా రాజేశ్వరరావుగారి భవనం ప్రవేశించాడు. ఇంట్లో ఆయనతో ఇద్దరు పని వారు మాత్రం ఉన్నారు సుమతి వూళ్లోలేదు. కాని ఈ సంగతి సత్యానికి తెలీదు. వేగంగా కొట్టుకుంటున్న గుండెతో రాజేశ్వరరావుగారి పడక గదిలోని కెళ్ళాడు. ఒక చేత్తో తుపాకీ, మరొక చేత్తో కత్తి పట్టుకుని నిశ్శబ్దంగా పడకని సమీపించాడు.

మంచానికి ఇంకా రెండు మూడు అడుగులుండగా గదిలో లైట్లు హఠాత్తుగా వెలిగాయి. రాజేశ్వరరావుగారికి మెలకువవచ్చి తలగడా దగ్గరగా ఉన్న 'స్విచ్' నొక్కాడు. సత్యం అదిరిపోయి ఆగిపోయాడు. రాజేశ్వరరావుగారు భయాశ్చర్యాలతో అతని వైపు చూస్తూ అలాగే ఉండిపోయారు. కొన్ని క్షణాలు గడిచాయి. సత్యం ముందు తేరుకుని కదిలితే ప్రాణాలు దక్కవని దడిపించాడు, గొంతుక వణుకుతున్నప్పటికీ. రాజేశ్వరరావుగారు మొదట భయపడిన మాట నిజం. కాని అప్పటికి కోలుకున్నాడు. వ్యంగ్యమైన చిరు నవ్వుతో లేకపోతే మాత్రం సత్యం వదులుతాడనుకోలేదన్నాడు. సత్యం ఎందుకు వచ్చిందీ తెలుస్తూనే ఉన్నదన్నాడు. అయినా చెప్పేదేమన్నాఉంటే వినేందుకు తనకు అభ్యంతరం లేదన్నాడు. నిర్లక్ష్యంగా పక్కమీదకి ఆనుకుని కళ్ళు మూసుకునే మాట్లాడాడు.

నీవంటి దేశద్రోహుల్ని చంపటమే నా పని అని చెప్పదలుచుకున్నానని సత్యం మరి కొంచెం ధైర్యంగా చెప్పాడు. రాజేశ్వరరావుగారు చలించలేదు. తెలివినుపయోగించి వెళ్లిపొమ్మన్నాడు పోలీసులను పిలవనని హామీ యిచ్చాడు. సత్యం కఠినమైన సమాధానమిచ్చినా అతనికి పరిస్థితి దిగజారిపోతున్నదా అనే అనుమానం కలుగకపోలేదు. ప్రాణాలు కాపాడమని వేడుకుంటాడనుకున్న రాజేశ్వరరావుగారు ఇంత నిదానంగా తనను క్షమిస్తున్నట్లుగా మాట్లాడటం అతన్ని కలవరపెట్టింది. ఆయన మళ్ళీ ఏదో అనపోతున్నాడని గ్రహించి 'పది లెక్క పెట్టు

న్నాను. ఆఖరి ప్రార్థన లేమైనా ఉంటే చెప్పుకో మన్నాడు.

రాజేశ్వరరావుగారు 'నీ ఇష్టం'మని నిట్టూర్చాడు. కాని తనుపోతే మిగిలే భీమా డాబూకు డబ్బంతా సంజీవరావుపేర వ్రాసినట్లు తెలిపాడు. ఆ డబ్బు సంజీవరావు చేతికివస్తే సుమతితో అతని పెళ్ళి ఖాయమని జ్ఞాపకం చేసుకోమన్నాడు. అంతక్రితమే సుమతి సంజీవరావుతో, అన్నివరుడ్నే వివాహం చేసుకొనపోతున్నట్లు చెప్పిందన్నాడు. సత్యం సందిగ్ధావస్థలో పడ్డాడు. రాజేశ్వరరావుగారి ప్రాణం పోయిన తక్షణం సంజీవరావు విలువ ఎక్కువైపోతుందని గ్రహించాడు. చివరకు 'మీ మాట నెలా నమ్మట' మని అడిగాడు. సంజీవయ్య పేరటా పాలిసీ వ్రాశారని తనకెలా తెలుస్తుంది?

రాజేశ్వరరావుగారు అబద్ధమాడవలసిన అవసరం తనకులేదని విసుక్కున్నాడు. సత్యం అను మతితో లేచి ఖన్నాపెట్టె తెరిచి తన పాలిసీ చూపాడు. ఆయన చెప్పినదంతా నిజం. సంజీవరావే భీమా ధనానికి నామినేట్నున్నాడని తేలింది. సత్యానికేమీ పాలుపోలేదు. సంజీవరావు పేరుకొట్టివెయ్యమని బెదిరించాడుకాని రాజేశ్వరరావుగారు ఎలాగూ చనిపోయే వాడికి భయమేమిటని లొంగలేదు. సత్యానికి ఈ సమస్య నేవిధంగా పరిష్కరించాలో తెలియక చివరకొక నిర్ణయానికి వచ్చాడు. రాజేశ్వరరావుగారికి మరణం శిక్ష వంటిదే. కాని మరణమంటే భయంలేనివాడికి శిక్ష విధించిమాత్రం ప్రయోజనమేమిటి? ఆయన చనిపోతే బాగుపడేవాడు సంజీవరావు ఒక్కడే. అందుకని మరణం వాయిదా వేయుటం మంచిదనిపించింది.


అతని నాయకుడి సంగతి ఏమిటాఅని మీరు అడుగుతారు. విప్లవ సంఘాలలో లోపాలు సహించరని మీరు వినిఉంటారు. సత్యం జరిగినదంతా చెప్పదలుచుకోలేదు. అనివార్యాలైన కారణాలవల్ల హత్య వాయిదా పడిందని సర్దివేయవచ్చునముకున్నాడు. ఆ రాత్రి రాజేశ్వరరావుగారికి ప్రాణాపాయం తప్పింది. సత్యం అతి చాక చక్యంగా తప్పించుకుపోయాడు. నాయకుడికీ, సహచరులకూ నచ్చ చెప్పాడు.

ఆ మర్నాడు పాపం రాజేశ్వరరావుగారు భోజనం చేస్తూ ఉండగా హఠాత్తుగా గుండెఆగిపోయి చనిపోయారు. ఆరు నెలలో సుమతి సంజీవరావుని పెళ్ళి చేసుకుంది.

ఇదంతా ఇరవైఏళ్ళ క్రిందిమాట. సత్యం వాళ్ళ వూరి మునిసిపాలిటీకి చైర్మన్‌గా ఉంటున్నాడు. అప్పుడు సంజీవరావు పెట్టిన హోటలు నేడు ఇంత పెద్దదయిందంటే అతని భార్య ప్రోత్సాహమే కారణమని చెప్పాలి.

(గణపతిరావుగారు తమ కథ ముగించి కొత్త చుట్ట వెలిగించారు. పొగ దట్టంగా వదులుతూ ఇంకా ఏదో అనబోయారు కాని కేశవరావు తనకు 'అర్జంటు' పని ఏదో ఉందని లేచి వెళ్ళిపోయాడు.)

★



మాజీ నాజీ నాయకుడు ఎడాల్ఫ్ ఐక్‌మన్ నేరాలను విచారిస్తున్న ఇస్రేలీ ప్రత్యేక న్యాయస్థానం.

నరరూపరాక్షసుడు ఎడాల్ఫ్ ఐక్‌మన్

అమానుష కృత్యాలు

ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో యుక్తాయుక్త విచక్షణ, దయ, దాక్షిణ్యం అనేవి లేకుండా 60 లక్షలమంది యూదులను చిత్రహింసలు పెట్టి హతమార్చిన మాజీ నాజీ నాయకుడు ఎడాల్ఫ్ ఐక్‌మన్ ప్రస్తుతం ఇస్రేలీ, ప్రత్యేక న్యాయస్థానంలో తన అమానుషకృత్యాలకు సంజాయిషీ చెప్పుకుంటున్నాడు. ముగ్గురు ఇస్రేలీ న్యాయమూర్తులు విచారణ జరుపుతున్నారు.

ఐక్‌మన్ కిరాతకృత్యాలను పరిశీలించేముందు, జర్మనీలో నాజీలు ఏవిధంగా అధికారంలోకి వచ్చారో రెండవ ప్రపంచయుద్ధానికి పూర్వం ఆదేశంలో ఉన్న పరిస్థితులేమిటో తెలుసుకొనడం అవసరం. మొదటి ప్రపంచ యుద్ధంలో పరాజయంపొంది జర్మనీ అన్ని విధాల దెబ్బ తిన్నది. విజయాన్ని సాధించిన మిత్రరాజ్యాలకు వెర్‌సైల్స్ ఒప్పందాన్ని (1919 జూన్ 28) అనుసరించి పెద్ద పెద్ద మొత్తాలను చెల్లించవలసి వచ్చింది. సైన్యాలను, సైనిక సాధనసంపత్తిని చాలావరకు పరిమితం చేసుకోవలసి వచ్చింది. అంతకుపూర్వం జర్మన్ సామ్రాజ్యంలో అంతర్భాగంగాఉన్న సువిశాల భూభాగాలను వదులుకోవలసి వచ్చింది. ఈ పరిస్థితులన్నీ జర్మన్ జాతికి, ముఖ్యంగా నాటి యువకులకు అవమానకరంగా కనిపించాయి. వారిలో నిగూఢంగా ప్రతీకారవాంఛ, విస్ఫ్రుహ ప్రబలాయి. నాజీనియంత హిట్లర్ అధికారంలోకి రావడానికి ఈవిధంగా అనుకూలవాతావరణం ఏర్పడిఉంది.

హిట్లర్ అధికారంలోకి రావడం విచిత్రంగా జరిగింది. అతడు ఆస్ట్రియాలో జన్మించాడు. (1889). 1919 జనవరి 5 వ తేదీన "జర్మన్ వర్కర్స్ పార్టీ" సభ్యుడుగాచేరి, 1920 నవంబరు 24 వ తేదీన 25 అంశాలతో కూడిన ఆ పార్టీ నివేదికను ప్రకటించాడు. 1921 జులై 29 వ తేదీన పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికై, 1923 నవంబరు 8 వ తేదీన మూనిచ్‌లో ప్రభుత్వం మీద తిరుగుబాటు జరిపించాడు. తిరుగుబాటు విఫలమైంది. ఆ నాలుగవ రోజున అతడు అరెస్టు అయ్యాడు. 5 సంవత్సరాలు కారాగార శిక్ష పడింది. కాని ఆరు మాసాలు గడిచిన తరువాత ప్రభుత్వం అతనిని విడుదల చేసింది. 1925 నవంబరు 25 వ తేదీన హిట్లర్ "జర్మన్ నేషనల్ సోషలిస్టు వర్కర్స్ పార్టీ"ని (నాజీ) స్థాపించాడు. ఈ పార్టీ 1930 సెప్టెంబరు 14 వ తేదీన జర్మన్ పార్లమెంటుకు జరిగిన సాధారణ ఎన్నికలలో దిగ్విజయం సాధించింది. హిట్లర్ ప్రధాన మంత్రి అయ్యాడు. అటు తరువాత అతని వలుకుబడీ అధికారం ఇనుమడించాయి. 1934 అక్టోబరు 16 వ తేదీన పార్లమెంటు అధ్యక్షుడుగాను, ప్రధాన మంత్రిగానూ యావజ్జీవం తానే వ్యవహరించే అధికారం పొందాడు.

జర్మన్ యువకుల్లో నిక్షిప్తంగాఉన్న విస్ఫ్రుహను, ప్రతీకార వాంఛను హిట్లర్ వినియోగించు

యున్నాడు. జర్మన్ జాతి పూర్వపు గౌరవాన్ని యుద్ధానంతరం అనుభవిస్తున్న దైన్యాన్ని వారికి వివరించి, జాత్యహంకారానికి ఆజ్యం పోశాడు. ప్రపంచంలో ఆర్య జాతి శ్రేష్ఠమైనదని, జర్మన్లు నిసర్గమైన ఆర్యులని, అందువల్ల ప్రపంచాన్ని పరిపాలించగల అర్హత వారికి మాత్రమే ఉన్నదని యువకులకు నూరిపోశాడు. దీనితోడు యూదుల ఎడ విపరీతమైన ద్వేషభావం కలిగించాడు. యూదులు అనార్యులని, ఐరోపా దుస్థితికి ముఖ్యంగా జర్మనీ దైన్యానికి వారే కారకులని చెప్పి యువకులకు గంగవెర్రులెత్తించాడు. వారిలో హేతువాదం, మానవత్వం నశించాయి. ఈ సిద్ధాంతం ఎంత అశాస్త్రీయమైనదో వేరే చెప్పనవసరం లేదు. ప్రపంచంలో స్వచ్ఛమైన జాతి అంటూ ఏదీ లేదని, వేలాది సంవత్సరాలు జరిగిన సంపర్కం వల్ల వివిధ జాతుల వారిలో అన్య జాతుల లక్షణాలు కనిపిస్తున్నాయని, అది మానవ శాస్త్రజ్ఞులు ఏనాడో నిరూపించారు. అయినా అహంకారం, విద్వేషం నెత్తికెక్కిన జర్మనులకు ఈ విషయం పట్టలేదు. పర్యవసానంగా ద్వితీయ ప్రపంచ యుద్ధం సంభవించింది. నాగరికత, సంస్కృతి, శాస్త్ర పరిజ్ఞానం ఎంతగా అభివృద్ధి చెందినా, మానవునిలో రాక్షసత్వం అట్లాగే ఉన్నదని ఈ యుద్ధం నిరూపించింది. ఇందులో యూదుల హత్యాకాండ ఒక

ఐక్‌మన్

అధ్యాయం మాత్రమే.

ఐక్‌మన్ పుట్టు పూర్వోత్తరాలు

ఐరోపాలో యూదులను సమూలంగా తుడిచిపెట్టాలని హిట్లర్ తలపెట్టిన పథకాన్ని కార్యరూపంలో పెట్టిన నాజీ నాయకులలో ఎడాల్ఫ్ ఐక్‌మన్ ప్రముఖుడు. ఇతడు జర్మనీలో పుట్టినా ఆస్ట్రియాలో పెరిగాడు. తండ్రి ఒక ఫ్యాక్టరీ మేనేజరుగా పని చేసేవాడు. ఐక్‌మన్ కాలేజీలో చదువుతుండగా తండ్రి ఉద్యోగం పోయింది. ఈ కారణంగా అతడు తన చదువుకు స్వస్తి చెప్పి సేల్స్‌మన్ ఉద్యోగం ఒకటి సంపాదించాడు. నాటి జర్మన్ యువకు లందరిలో ప్రబలిన నిస్పృహ ఇతనిలో కూడా వ్యాపించింది. వ్యాపార రీత్యా జర్మనీకి వెళ్ళినప్పుడల్లా అక్కడ స్వస్తిక్ పతాకం క్రింద నాజీ దళాల ప్రదర్శనలు చూచి ఇతని శరీరం పులకాంకిత మయ్యేది. హిట్లర్ ఉపన్యాసాలను అత్యంతాసక్తితో వినేవాడు. 1932 లో తుది నిర్ణయం చేసుకొని ఐక్‌మన్ నాజీ పార్టీలో చేరాడు. అప్పుడు ఆస్ట్రియాలో ఆ పార్టీమీద నిషేధాజ్ఞలు ఉండేవి. ఐక్‌మన్ ఉద్యోగం పోయింది. ఒక రోజున అతని ఇంటికి పోలీసులు వచ్చారు. ఇంటి వెనుక వైపున ఉన్న ఒక కిటికీలోంచి బయటపడి, పలాయనం చిత్తగించాడు. పోవటం పోవటం జర్మనీవెళ్ళి నాజీ రహస్యదళంలో చేరాడు. ఆ సమయంలో ఆస్ట్రియామీద దాడి చెయ్యడానికి అక్కడ సన్నాహాలు జరుగుతున్నాయి.

ఐక్‌మన్‌కు, నాయకునకు ఉండవలసిన లక్షణాలు అంతగా లేవు. ఈ విషయం గుర్తించి, అతడు తన లోపాలను ఇతరత్రా భర్తీ చేసుకోవాలను కున్నాడు. హిట్లర్ విద్వేషానికి గురి అయిన యూదులు అతనికి ఎదురుగా కనిపించారు. ఇకనేం వారికి సంబంధించిన సమాచారం సేకరించడంలో ప్రత్యేక కృషి చేశాడు. అనతి కాలంలోనే తన సహచరులకు దిగ్భ్రమ కలిగించేంతగా యూదుల విషయాలలో పరిజ్ఞానం సంపాదించాడు. నాజీ రహస్య దళంలో అతని పలుకుబడి క్రమంగా హెచ్చింది. 1938 లో హిట్లర్ ఆస్ట్రియాను ఆక్రమించినప్పుడు, ఆ దళం ఉన్నతాధికారులైన హిమ్లర్, రీన్‌హర్ట్, హెడ్రిక్ మొదలైనవారు ఉన్న విమానం లోనెక్కి ఇతడు కూడా వియన్నా వెళ్లాడు. ఆస్ట్రియాలో "యూదుల సమస్య"ను పరిష్కరించే బాధ్యత ఇతనికి అప్పగించబడింది. ప్రపంచ యుద్ధం ప్రారంభమైన తరువాత నాజీ ఆక్రమణ క్రిందకు వచ్చిన ఐరోపా దేశాలన్నింటిలోను యూదులను తుడిచిపెట్టే బాధ్యత యావత్తూ ఇతడే స్వీకరించాడు.

మెడగాస్కర్ పథకం

పోలెండ్ నాజీ సేనలకు లొంగిపోయింది. ఆదేశంలోఉన్న 30 లక్షల మంది యూదుల సమస్యను పరిష్కరించవలసి వచ్చింది. ఆఫ్రికా తూర్పు కోస్తా సమీపంలో ఉన్న మెడగాస్కర్ ద్వీపంలో 40 లక్షల మంది యూదులకు పునరావాసం కల్పించి, వారిని ఒక నాజీ అధికారి పరిపాలనలో ఉంచాలని ఐక్‌మన్ ఆచరణయోగ్యంకాని పెద్ద పథకం ఒకటి తలపెట్టాడు. 1941 లో నాజీ సేనలు రష్యామీద దండయాత్రకు వెళ్ళినప్పుడు ఈ పథకం—యూదుల సమస్యను సౌమ్యంగా పరిష్కరించే ఇతర పథకాలు — బుట్టదాఖలయ్యాయి. అప్పుడు బెర్లిన్‌లో జరిగిన నాజీ అధినేతల సమావేశంలో యూదుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించవలసిందని—మూక ఉమ్మడిగా హత్య చేసి—హిట్లర్ ఉత్తరువులు జారీ చేశాడు.

ఐక్‌మన్ రాక్షస కృత్యాలు

హిట్లర్ ఉత్తరువులను అమలు చేయటంలో ఐక్‌మన్‌కు అంతరాత్మ అడ్డురాలేదు. పాప పుణ్యాలు పట్టలేదు. సాటి మానవుడు నోరులేని జంతువు కంటేను, నిర్జీవమైన యంత్రం కంటేను హీనంగా కనిపించాడు. యూదులను మూక ఉమ్మడిగా వధించడానికి అతడు చిత్ర విచిత్ర పద్ధతులను కనిపెట్టాడు. వేలాది యూదులను నిర్బంధించి తిండి పెట్టకుండా మాడ్చి చంపాడు. విశాలమైన గదులు నిర్మించి, వందలకొద్దీ యూదులను పశువులను తోలినట్లుగా వాటిలోకి త్రోయించి, విషవాయువు ప్రయోగించి దారుణంగా వధించాడు.

(47వ పేజీ చూడండి)

యూదులనుంచి ఐరోపాకు విముక్తి కలిగించేందుకు నాజీ నాయకులు అమలు జరిపిన పద్ధతులవల్ల వారు ఎంతవరకు కృతకృత్యులైంది, దిగువ ప్రచురించిన జనాభా వివరాలు పరిశీలిస్తే తెలుస్తుంది. ప్రపంచ యూదు కాంగ్రెసు అందజేసిన వివరాలు ఇవి:

	1933 లో	ఇప్పుడు
పోలెండు	3,300,000	30,000
జర్మనీ	550 000	30,000
ఆస్ట్రియా	190,000	10,000
హంగరీ	400,000	80,000
చెకోస్లవకియా	315,000	18,000
రుమేనియా	850,000	180,000
నెదర్లాండ్స్	150,000	23,000
బెల్జియం	100,000	33,000
యుగోస్లావియా	75,000	6,500
గ్రీస్	75,000	6,000
ఫ్రాన్సు	320,000	300,000
ఇటలీ	57,000	30,000
మొత్తం	63,82,000	746,500

చెప్పుడుమాటలు

బి. సరో జ

నా స్నేహితురాలికి ఒకసారి పేళంగివింది పెండ్లి సంబంధం వచ్చింది. పెండ్లికుమారుడు, అతని తల్లి తండ్రులు, అప్ప చెల్లెళ్ళు ఒక ఏనమండుగురు దాకా వచ్చారు. బాగానే వున్నాడు పిల్లవాడు. పిల్లని తీసుకువచ్చి తివాసిమీద కూర్చోపెట్టారు. ఆపిల్ల చదువుకున్నదైనా సిగ్గుచేత బుర్ర ఎత్తలేదు. ఇంక ఆపిల్లపై ప్రశ్నలవర్షం కురిపించినారు. నీచదువు ఎంత వరకు చాలించావు. నీకు హిందీ వచ్చునా, వీణ వచ్చా, గాత్రం అంటే ఇష్టమేనా, లే, కూర్చో, నడు అని, పుస్తకం పట్టుకువచ్చి పైకి చదువు అని ఇల్లా యక్షప్రశ్నలువేసి విసిగిస్తే, అన్నింటిని ఓపికతో భరించి ఊరుకుందట.

పిల్ల నచ్చింది అని అప్పుడే తాంబూలాలు పుచ్చుకుని దగ్గరలో ముహూర్తము పెట్టమని అన్ని ప్రయత్నములు చేసుకుని ఉత్తరం వ్రాయండి అని వాళ్ళు వెళ్ళారు. ఇంక ఎంత త్వరలో పడితే అంత తొందరగా అన్నిపనులు చేసుకుంటూ, అందరికీ శుభలేఖలు పంపినారు. ఒక్కొక్క శ్లో వస్తూ వున్నారు బంధువులు. ఈ శనివారం చూసుకునేందుకువచ్చి మళ్ళా శనివారం రాత్రి ముహూర్తము పెట్టుకుని అందరిని రప్పించుకున్నారు. ఇల్లంతా పెండ్లిసందడితో హడావిడిగా వున్నది. కట్నం పబ్లిక్‌గా తీసుకోకూడదని చాటుగా ముందర తీసుకున్నారు. తెల్లవారితే పెండ్లికూతురిని చెయ్యటం.

ఒక పురోహితునిద్వారా తెల్లవారేసరికి కబురు. వాళ్ళకి ఈసంబంధం నచ్చలేదుట. గూని. కుంటి. మూగ మాట అని వాళ్ళకి నచ్చలేదుట. ఇంకొక సంబంధం ఎక్కువ కట్నం ఇస్తున్నారు అని చెప్పి చల్లగా జారుకున్నాడు ఇన్ని చేసుకుని అందరికి శుభలేఖలు వెళ్ళ అన్నీ సిద్ధం చేసుకున్న పిల్ల తండ్రి ఈ మాటలు విని గుడ్లు తేలవేసాడు.


కట్నంది ఆ ముందు పుచ్చుకుని ఇల్లాచేస్తాడా అని ఆయనకి కోపం వచ్చి వీళ్ళకి ఏదో చెప్పిపెట్టారు అని బుర్ర గోడకి వేసుకుని బాదుకోవటం మొదలు పెట్టాడు. పోని పిల్లవాడికి ఏమీ తెలియదు అంటే పిల్లవాడు ఇంజనీరు. ఎందుకు ఇంతవరకు వచ్చింది అంటే ఆ పిల్లవాడినిచూసిన ఆడపెండ్లివారి చుట్టం తన కూతురుని ఇవ్వచ్చుకదా అని ఈ పిల్లని తన కొడుక్కి ఇవ్వవచ్చుకదా అని మొగపిల్లవాడి దగ్గరకివెళ్ళి ఈ పిల్లని గురించి చెప్పిపెట్టింది ఈ పిల్ల పెండ్లి తప్పింది. ఆఖరికి ఆవిడకూతురుని చేసుకోలేదు. ఈ పిల్లని చేసుకోలేదు. ఈ పిల్లకి వేరే సంబంధం అయింది. అతనికి వేరే అయ్యింది. ఈపిల్ల భర్త ఇంకా మంచివాడు. చాలా బాగుంటాడు. అతనికి నిజంగా మూగపిల్లని ఇస్తే మోసపోయి చేసుకున్నాడు. తరువాత తెలిసి పెండ్లిబట్టలతోనే ఎక్కడికి వెళ్ళిపోయాడో తెలియదు. తరువాత ఆ పిల్లవాడి అమ్మమ్మ ఈ పిల్లని చూసి నిన్ను అయినా చేసుకోలేదు. ఆ ఇంజనీరుకి అన్యాయంఅయింది అని కళ్ళనీళ్ళు పెట్టుకున్నది. చెప్పుడు మాటలవల్ల ఎవరు చెడినారు. ఏదో బాగుపడదామనుకుని చెప్పినారు. ఆఖరికి రెండింటికి చెడింది. ఈ చెప్పుడు మాటలు చెబితేనేగాని వాళ్ళకి కడుపు వుబ్బు తీరదు. ఇప్పుడు ఆ చెప్పిపెట్టిన ఆవిడని నలుగురు చూసి న్యూసుపేపరు అని పేరుపెట్టి పిలుస్తే వుడుక్కుంటుంది.

ఒకసారి మాఇంటికి ఒక చుట్టం వచ్చింది. ఆవిడకి చాలా ఆస్తి పాస్తి ఇల్లు వాకిలి అన్నీ వున్నాయి. కాని పరమ గయ్యాళి. కొడుకుతో కోడలితోను పడక వాళ్ళని వీధిలోపెట్టి నాలుగు తిట్లే తను మాపూరు వస్తుంది. నాలుగురోజులపాటువుండి ఆ కోపం తాపం తగ్గిన తరువాత మళ్ళీ తన వూరు వెడుతుంది. ఈ వున్నప్పుడే మా ఇల్లుతీసి పందిరి వేసి మావాళ్ళతోకూడా పెద్ద పేచీ పెట్టి వెళ్ళింది.

ఈ చెప్పుడుమాటలవల్ల వచ్చే కష్టనష్టాలు ఆలోచించకుండా వీటివల్ల ముందు వచ్చే కష్టాలు తెలుసుకోక అప్పటికి ఏవో కబుర్లుచెబితే కాలక్షేపం అవుతుందికదా అని ఆ కొద్దిమందికి ఏమి తోస్తే అవి కల్పించి చెప్తే ఎదుటివారు అవి నమ్మి సంసారాలను పాడుచేసుకొన్నవారిని లోకములో చాలామందిని చూస్తున్నాము.

అందువలన ఇటువంటి పెద్ద మనుష్యులు వారి నోటిని తగ్గించుకొని ఎదుటివారి సంసారాల్లో చిచ్చులు పెట్టకుండా ఉండాలి. వారి మాటలను లెక్కపెట్టక చెప్పుడు మాటలను నమ్మకుండా ఉన్నందువల్ల అనేక సంసారములు సుఖముగా ఉంటాయని ఆశిస్తున్నాను. మనకి పని పాటలలో కాలక్షేపం అవుతుంది. కాని చెప్పుడు మాటలకి వున్న విలువ పుస్తకాలకి కూడా ఇంత విలువ ఇవ్వరు. పట్నంలోవున్నవాళ్ళకి తీరుబడి వుండదు. ఎవరి పనులలో వారు వుంటారు అనుకుంటాము. పల్లెటూరివారు ఇల్లా మాటలకి చోటు ఇస్తారు అని అనుకుంటాము. ఈ విషయంలో అందరు ఒకటే.

ఈ చెప్పుడుమాటలు చెప్పే వీరపురుషులను ఎలా మంచిత్రోవలో పెట్టాలో తెలియక మనం బాధపడుతున్నాము. ఇకముందు ఇల్లాంటివి జరుగకుండా వేలుపెట్టి చూపించుకోకుండా మన ఇంటి పనులు తప్ప ఎదుటివారు మనని ఎన్ని మాటలను దింపినా ఆ మాటలకి పోక ఓహో అంటే ఓహో అని ఈ చెవితో విని ఆ చెవుతో వదిలిపెట్టి మన సంసారం వీధినపడకుండా, ఎదుటి సంసారాలు కొట్టుకుపెట్టకుండా సుఖజీవనం చేస్తారని ఆశిస్తున్నాను. ★



చిత్రకారుడు:—ఎగ్లోని శ్యామసుందర్ (గుత్తి)



దైవజ్ఞ పోతూరి శ్రీరామమూర్తి

17-5-1961 బుధవారము మొదలు
23-5-1961 మంగళవారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం బాహ్య విషయాలలో గౌరవ ప్రదంగా ఉంటుంది. కార్య నిర్వహణ బాధ్యతలు అధికం కాగల సమయం. తోటివారి సహాయం కూడా కొంతవరకు లభిస్తుంది. లోగడ మీరు చెప్పిన మాటను అక్షరాలా జరుపుకో గలుగుతారు. వ్యవహార రంగంలో చిక్కులను తగ్గించుకో వలసి వస్తుంది. ప్రయాణ సూచనలు కనుపించవచ్చు. కాని, చివరి సమయంలో ఆటంకాలు వస్తవి. వృత్తి ఉద్యోగాలలో శక్తికి మించిన భారం కనుపిస్తుంది. కుటుంబ విషయాలలో సౌఖ్యం కలిగించుకొనటం వల్ల మనశ్శాంతి లోపిస్తుంది. ఈ సమయంలో అనేక ఖర్చులు కనిపిస్తవి. విశ్రాంతిగా ఉండటానికి ప్రయత్నించండి. అనారోగ్యం చేయుగల అవకాశా లున్నవి. 19, 20 తేదులలో పనులలో అసంతృప్తి. బంధు విరోధం.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

యథార్థంగా విషయం స్వల్పమైనా ఆలోచనలు, ప్రయత్నాలు విశేషంగా చేయటం, అందువల్ల మనస్సుకు చికాకు, అదుర్దా కలుగుతూ ఉంటవి. మీ మనస్సులోని విషయాలను సౌరబాటుగా బయట పెట్టుకొని పశ్చాత్తాప పడతారు. అధికారుల వల్ల మీరు అనుకున్నంత ప్రయోజనం కనుపించదు. సంఘంలో పదిమంది మీ మాటను పాటిస్తారు. చాలాకాలంగా మీరు చేస్తున్న పరిశ్రమ ఈ సమయంలో అనుకూలించి సంతోషం లభిస్తుంది. తోటివారి సలహా అసంతృప్తికరంగా కనుపించటంవల్ల ధర్మ కార్యాలు దైవ కార్యాలు మొదలైనవి నిలిచిపోయే అవకాశా లున్నవి. పిల్లల మూలంగా సుఖము, సంతోషము లభిస్తవి. వినోద, వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు. దూర బంధువుల వద్ద నుంచి శుభ వార్తలు తెలుస్తవి. 17, 18 తేదులలో ధన లాభము, క్రొత్త పనులలో ప్రవేశము.

* * *

మిధునం :

(మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

సాధారణంగా ప్రతి పనిలోను తప్పులు వెదికే మనుష్యులు తటస్థపడుతూ ఉంటారు. ఏ పని చేయటం, ఏ పని మానటం అనే సందేహంతోనే కాలం జరుగుతూ ఉంటుంది. మిమ్మలను ధన సహాయం కోరే మనుష్యులు అధికం కాగల సమయం. గౌరవం అనే పేరుతో చిక్కులు కొని తెచ్చుకోకుండా జాగ్రత్త పడవలసిన సమయం. వృత్తి వ్యాపారాలలో గౌరవం బాగుంటుంది. వ్యవహార రంగంలో ధన సంబంధమైన ఫలితం ఎలా ఉన్నా పరిష్కార మార్గం లభిస్తుంది. అవసర సమయంలో సంపూర్ణమైన సహాయం లభించదు. ఆదాయం క్రమంగా పెరుగుతుంది. నౌకరులు మొదలయిన వారితో కలహాలు రాగల అవకాశా లున్నవి. శుభకార్య ప్రయత్నాలు ఒక విఘ్నయానికి వచ్చి మనశ్శాంతి లభిస్తుంది. వారం మధ్యలో అకస్మాత్తుగా అనారోగ్యం చేయుగల అవకాశా లున్నవి. 22, 23 తేదులలో వృత్తిలో అభివృద్ధి, కావిపనులయందు ఆసక్తి.

* * *

> **గ్రహస్థితి**
>
> వృషభంలో సూర్య, బుధులు, కర్కాటకంలో అంగారకుడు, సింహంలో రాహువు, మకరంలో గురు, శనులు, కుంభంలో కేతువు, మీనంలో శుక్రుడు, మిధున, కటక, సింహాలలో చంద్రుడు

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)

ఈ సమయంలో మీ అదృష్టం కలిసి వస్తుంది. ఒక పని నిమిత్తం ప్రయత్నించే సమయంలో తలవని తలంపుగా మరొక అవకాశం లభిస్తుంది. లోగడ మిమ్మలను హాస్యం చేస్తున్న మనుష్యులే గౌరవంతో మాట్లాడ గలుగుతారు. ధన విషయంలో క్రమంగా మీ అంతస్తు పెరుగుతుంది. ఈ వారంలో వచ్చే కలహాలు తాత్కాలికంగా ధన నష్టాన్ని కలిగించినా అందువల్ల ముందు ముందు మీ స్థితి చాలా బాగుంటుంది. బుద్ధి బలంతో శ్రమను తగ్గించుకొంటూ విశేష ఫలితాన్ని పొంద గలుగుతారు. ఈ వారం మధ్యలో అనారోగ్యం చేసి నెమ్మదిస్తుంది. వృత్తికి సంబంధించిన వార్తలు సకాలంలో రాకపోయినా అదుర్దా పడవద్దు. వాహనాలు ఎక్కే సమయాలలో జాగ్రత్తగా ఉండటం అవసరం. శుభకార్య ప్రయత్నాలలో ముందు ఆటంకాలు కనుపించి చివరకు నెరవేరుతవి. 17, 18 లలో విలాస సంబంధమైన ఖర్చులు, బంధువుల రాక.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

శ్రమపడితే గాని ఏ పనీ జరుగదు. గౌరవం మాత్రం బాగుంటుంది. మీరు ఎవరిని ధన సహాయం కోరుతారో వారు సమయంలో చేయలేక పోతారు. క్రొత్త మనుష్యులవల్ల మీ పనులు నెరవేర్చుకో గలుగుతారు. కుటుంబంలోని వారి ఆరోగ్యం బాగుండదు. ఒక పని చేసే సమయంలో మరొక పని అడ్డం వస్తుండటంవల్ల శ్రమ అధికమవుతుంది. సంఘంలో మీ సలహా ప్రకారం నడచుకుని, మిమ్మలను గౌరవించేవా రుంటారు. అనుకున్న ప్రకారం పనులు పూర్తికాక పోయినా ప్రయాణాలు సుఖంగా జరుగుతవి. పిల్లల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి. ఈ వారం రెండవ భాగంలో ఇతరులకు వ్రాసే ఉత్తరాలవల్ల సంతృప్తికరమైన ఫలితం పొందగలుగుతారు. 20, 21 తేదులలో అపవాదుల వలన భయము, ఆందోళన, కార్యభంగ సూచనలు.

* * *

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

గతకాలం కన్నా ప్రస్తుతం చాలా ఉత్తమ స్థితిలో ఉన్నామనే విషయం తెలుసుకో గలుగుతారు. అయితే మీ ప్రయత్నాల కన్నా దైవికంగా జరిగే పనులు మాత్రమే ఈ సమయంలో ఉపయోగిస్తవి. ఎవరు ఏమి చెప్పినా తొందరపడి మాట్లాడవద్దు. మీ ఆర్థిక స్థితి బాగుంటుంది. బంధువులవల్ల సహాయం లభిస్తుంది. వృత్తి వ్యాపారాలలో ముందు అదుర్దా తోచినా సమయానుకూలంగా అవతలివారికి నచ్చచెప్ప గలుగుతారు. ఇతరులతో పోటీ ప్రయత్నాలు పెట్టుకోతగిన సమయం కాదు. చాలాభాగం ఖర్చు

ఈవారము ధరలు

బంగారు ధర వారం మధ్యలో అకస్మాత్తుగా పెరగగల అవకాశా లున్నవి. వెండి ధర ఆరంభంలో తగ్గి, వారం రెండవ భాగంలో తేజీ వచ్చి నిలుస్తుంది. పసుపు ధరలో కొద్దిగా మందీ వస్తుంది. నూలు ధరలో తాత్కాలికంగా మందీ రాగల అవకాశా లున్నవి. ప్రత్తి ధర నిలకడగా ఉంటుంది.

మిర్చి ధరలో పెద్ద మార్పులు కనుపించవు. వేరుశనగ పప్పు ధరలో మందీ వస్తుంది. నూనె ధర నిలకడగానే ఉంటుంది. నూవుల నూనె ధరలో కొద్ది మందీ వస్తుంది.

చింతపండు ధర క్రమంగా పెరగవచ్చు. బెల్లం ధరలో పెరుగుదల వచ్చి తగ్గుతుంది. గోధుమలకు గిరాకి వస్తుంది.

లను తగ్గించుకో గలుగుతారు. దూరమందున్న బంధుమిత్రుల వద్ద నుంచి శుభవార్తలు వస్తవి. 17, 18 తేదులలో కార్యసిద్ధి, విలువగల వస్తువులు కొంటారు.

*　　*　　*

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీ హెూదా పెరుగుతుంది. తీరుబాటులేని పనులలో మునిగి ఉంటారు. ఇతరుల పనులను నిర్వహిస్తూ మీ స్వంత విషయాలలో శ్రద్ధ చూపలేక పోతారు. ధనాదాయం పెరుగుతున్నా బంధు మిత్రులకు సంబంధించిన ఖర్చులు వచ్చి మీ అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది. వ్యాపారం వంటి పనులలో మీ ఆలోచనలకు తోటివారి సలహా సహాయము లభించినా, సందేహాలు పెంచుకుంటు చివరకు పశ్చాత్తాప పడతారు. మీ వాకచక్యంతో అధికారులను మెప్పించ గలుగుతారు. తలవని తలంపుగా మీరు తొందరపడి, ఆ ఉద్రేకంలో కొన్నివిధాల నష్ట కష్టాలను పైన వేసుకుంటారు. కుటుంబ కార్యకలాపాలలో చిక్కులను ఎదుర్కొంటు, కలహాలు పెరగకుండా చూచుకొనటం అవసరం. విలువగల వస్తువులు కొనే ప్రయత్నాలు నిలుపుకోవలసి వస్తుంది. 18, 19 మాట చలామణి, ధనలాభం.

*　　*　　*

వృశ్చికం :

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

విషయం స్వల్పమైనా పోటివారితో కలహాలు, పోటీలు భరించుకుంటు ముందుకు పోవలసి వస్తుంది. ఓర్పుతో ఉందామని ఎంత ప్రయత్నించినా అవతలివారు మిమ్ములను కలహాలకు దించవచ్చు. మీ ఆరోగ్యం సరిగా ఉండకపోవటం వల్ల అనుకున్న పనులు నిదానంగా చేయవలసి వస్తుంది. వృత్తి వ్యాపారాల యందు అసక్తి, శ్రమను భరించగల శక్తి తగ్గిపోగల సమయం. ఈ సమయంలో శివ సహస్రనామ పారాయణము, గోపూజ జరుపుకొనటం మంచిది. దైవానుగ్రహంతో గౌరవం నిలబెట్టుకో గలుగుతారు. పిల్లల ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలు ఫలించక పోయినా ఆదుర్దా పడవద్దు. లోగడ మీయందు పోటివారికి తోచిన అనుమానాలు తొలగుతవి. 20, 21 తేదులలో ధన నష్టము, దుర్వార్తలు, సాహసం వల్ల ఇబ్బందులు.

*　　*　　*

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

ఇతరులను అనుసరించి ముందు కొంచెం శ్రమపడినా వృత్తిలో స్థిమితం లభిస్తుంది. విశేషంగా ఆదాయము, ఖర్చులు కనుపిస్తవి. ఎప్పటికప్పుడు స్నేహితుల సలహాలు లభిస్తవి. కుటుంబంలో శుభ కార్యాలు జరుగుతవి. ఈ సమయంలో లభించే క్రొత్త స్నేహితులవల్ల ఖర్చులు మాత్రం పెరుగుతవి. మనస్సులో ఏదో ఒక విషయాన్ని గురించిన ఆందోళన కలుగుతూ ఉంటుంది. సంఘంలో మీ హెూదా పెరుగుతుంది. వ్యవహార విషయాలలో మీ ఊహలు నిలువక పోవచ్చు. కాని, అందువల్ల అపకారం మాత్రం జరుగుతుం దనుకోవద్దు. భాగస్తులతో కలిసిచేయు పనులు ఇంతకుముందు కన్నా సంతృప్తికరంగా జరుగుతవి. ఇతరుల కలహాలలో కల్పించుకొనదగిన సమయం కాదు. 22, 23 లలో ఆదాయంవృద్ధి, అధికారుల ఆదరణ.

*　　*　　*

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం ధనిష్ఠ 1, 2 పా)

శ్రమపడటానికి తగిన శక్తి, ఓర్పు లభిస్తవి. ఉన్నత స్థితియం దున్నటువంటివారివల్ల సహాయం పొందగలుగుతారు. మీ మాట నేర్పుతో సకాలంలో పనులు సాధించుకో గలుగుతారు. కుటుంబంలోని వారి ఆరోగ్యం క్రమంగా బాధపడుతుంది. బంధువుల వద్ద నుంచి వచ్చే ఉత్తరాలు మొదట ఆశ్చర్యాన్ని కలిగించినా సమయం దాటకుండా అవకాశాన్ని వినియోగించుకో గలుగుతారు. వ్యాపార వ్యవహారాలలో అందవలసిన వార్తలు నిదానంగా వచ్చినా ఫలితం మాత్రం బాగుంటుంది. తలవని తలంపుగా ఆడంబరము, ఖర్చులు, పదిమందితో కలిసి మెలిసి తిరగవలసిన అవసరము కలుగుతుంది. చాలాకాలంగా ఉంటున్న అసంతృప్తి తొలగుతుంది. 17, 18 లలో స్వల్ప దేహ బాధలు, వస్తువులు పోగొట్టుకొనటం, అపవాదులు వస్తవనే భయం.

*　　*　　*

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ఈ సమయంలో మీ కుటుంబ ధనాదాయ స్థితులు ఉత్సాహకరంగా ఉంటవి. ఏ విషయంలో చూచినా శుభ సూచనలు కనిపిస్తూ ఉండటం వల్ల మీ ఆలోచనలను చురుకుగా కార్యరూపంలో పెట్టగలుగుతారు. పుణ్యకార్యాలు నిరాటంకంగా జరుగుతవి. ఆదాయం మామూలుగా ఉంటుంది. మీ మాటకు పదిమందీ విలువ నిస్తారు. విలువగల వస్తువులు కొంటారు. అధికారులవల్ల జరుగవలసిన పనుల విషయంలో మృదువుగా ప్రవర్తించటం అవసరం. ఇతరులకు వ్రాసే ఉత్తరాలు మొదలైన వాటి విషయంలో పొరబాట్లు రాకుండా చూచుకొనండి. స్నేహితుల బలవంతంవల్ల కార్యభారం ఎక్కువ అవుతుంది. పెద్ద మొత్తాలుగా ధనం లభించగల అవకాశా లున్నవి. 22, 23 లలో కలహ సూచనలు, దుబారా ఖర్చులు.

*　　*　　*

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

బాహ్య విషయాలలో స్థితిగతులు బాగానే ఉంటవి. హెూదా, ధనము తృప్తికరంగా ఉంటవి. పోటివారి మన్నన కూడా క్రమంగా లభిస్తుంది. అయితే మనస్సు మాత్రం ప్రశాంతంగా ఉండదు. స్వల్ప విషయాలను పెద్దవి చేసుకొని యోచిస్తూ ఉంటారు. వృత్తి ఉద్యోగాలలో శక్తివంచన లేకుండా పనిచేసి అవతలివారి పోటీని తట్టుకో గలుగుతారు. పండితులతో పరిచయం లభిస్తుంది. విశ్రాంతిగా ఉందామని ప్రయత్నిస్తూ అనుకోకుండా ఒక్కొక్క పని పైన పెట్టుకొంటు ఉంటారు. సాధ్యమైనంతవరకు మాటలలో నిబ్బరంతో ఉండటం అవసరం. మీ ఆరోగ్యం బాగుంటుంది. పుణ్యస్థలాలకు ప్రయాణాలు సాగుతవి. తమ ఆధిక్యతను చూపించుకొంటు మిమ్ములను కించపరచటానికి ప్రయత్నించేవా రుంటారు. 19, 20 లో అశాంతి, క్రొత్తవారి పరిచయం.



ఇది స్త్రీలకంపార్టు మెంటయ్యా!
టికెట్ కలక్టర్‌ని అయితేమాత్రం!

చిత్రకారుడు: ఎస్. శివవరప్రసాద్
(విశాఖపట్టణం)

మాలపల్లికీ, కోనకు నడుమ చెరువుకట్ట క్రింద పైరుగాలి 'రివ్వు' మంటూ, 'రాధా ?' అంటూ రాధమ్మను పిలుస్తోంది.

*　　　*　　　*

పిల్లగాలి పిలుపు విని రాధ మేలుకొంది. రాత్రి నడిజామువరకు ఇంగ్రీషు కావ్యాన్ని చదువుతో నిద్ర మరచిపోయి, తీయని కలలతో, కలవరింతలతో సొమ్మసిల్లిపోయిన రాధమ్మ నిదురలేవగానే — తూరుపుదిక్కున అలుముకొన్న అరుణరాగం, దూరాన మామిడి తోపులోనుంచి వినవస్తున్న పికరవం, మాలపల్లికీ కోనకు నడుమగా ఉన్న చెరువుకట్టమీదినుంచి తేలి వస్తున్న పవన సందేశం —ఇవన్నీ ఆమెను మరింత కలవరపెట్టాయి. దూరాన కదలాడే పచ్చని పైరును, ఆ పైరు గాలిలో జంటజంటగా చిలిపిగా గంతులువేస్తూ ఉన్న చిలుకాగోరువంకలను ఒకటి రెండుసార్లు చూచి రాధ సిగ్గుగా నవ్వుకుని, బద్ధకంతో ఒళ్ళు విరుచుకుంది

తోంది.

రాధ గబగబ పిరివాడ కట్టి, తెరవివున్న పుస్తకాన్ని జాజివెక్కాల పెట్టెలోనికి గిరవాటు వేసి, పెరట్లోకి నడిచింది. ముఖం కడుక్కుని, తల దువ్వుకుని, క్రితం రోజు సాయంకాలం ఉతికి ఆరగట్టిన కెంపురంగు వాయిల్ చీర కట్టుకుంది. తల్లి మంగమ్మ కంచంలో పోసిఉంచిన చద్దన్నం తిని పెందరాళే స్కూలుకు బయలుదేరింది. వాకిట్లో తండ్రి మారయ్య పలకరించాడు.

"ఏమమ్మా ? ఇయ్యాలతో పరీక్ష అయిపోదూ?'

"కాదు !" అంది రాధ, చెరువుకట్టవైపు చూస్తూ.

"ఏం జేస్తాం ? ఇంక నావల్ల గాదులే తల్లీ ! ఏదో ఇంతదాకా నెట్టుకొచ్చినాను .... మన రాముగాని తాసీల్దారు మనవాడేనంటలే ! ఎట్లాగైనా వాడి కాళ్ళుపట్టుకుని నిన్ను వాడిచేతుల్లో పెట్టేంతవరకు నాకు నిద్రపట్టదు" అని నవ్వుగా నవ్వాడు మారయ్య.

మాలపల్లికీ, కోనకు మధ్య దూరం ఆరు ఫర్లాంగులు. నడుమ ఒకటిన్నర ఫర్లాంగు పొడుగునా చెరువుకట్ట.

ఆ కట్టమీద నడవాలంటే రాధకు చాలా ఉల్లాసం. ఆమె రోజూ ఉదయంపూట—చదువుకోవానికి కోనకు వెడుతుంది. మధ్యాహ్నం అన్నానికి ఇంటికి వస్తుంది. మళ్ళీ — మిటమిటలాడే ఎండలో బడికి వెళ్ళి, సాయంత్రం తిరిగి వస్తుంది. ఆమె చదువంతా ఇల్లాగే గడిచింది. తన నెను చదువుకోవాలనిగాని, కూడదనిగాని నిశ్చితమైనటువంటి అభిప్రాయ మేదీ లేదు. తన తండ్రి ప్రోద్బలంచేతనే ఇంతవరకు చదివింది. చదువు మాన్పించమని, తన తమ్ముడు రాముడికి రాధ నిచ్చి పెళ్ళి చేయమని మంగమ్మ పోరు పెట్టినా మారయ్య పెడచెవినిపెట్టి, కూతురును చదివించాడు.

రాధ రోజూ ఎండలో ఇంటినుండి బడికీ, బడి నుండి ఇంటికీ తిరుగుతోంది. వేసవికాలంలో



రాధకు పైరుగాలి అంటే చాలా ఇష్టం. రాధమ్మంటే మాలపల్లిలో అందరికీ ఇష్టం. "మీ పల్లెలోకంతా చాలా అందంగా ఉన్నది ఎవర్రా ?" అని ఏ వేలెడు కుర్రవాణ్ణి అడిగినా వాడు చెప్పే సమాధానం :

"రాధమ్మొక్కతే !"

రాధమ్మ అందం, ఆకర్షణ — ఇవి సామాన్యమైన విషయాలు గావు. ఆశ్చర్యపడదగ్గవి. నిమ్మపండులాంటి శరీరచ్ఛాయ ఆమె అందంలో ఒక ప్రత్యేకత.

ఆమెలో ఉన్న మరో ప్రత్యేకత ఆమె చదువు. రాధ అంటే మాలపల్లిలో గౌరవం, సదభిప్రాయం, ఆదరం కలుగజేసేవి—ఆమె అందం, చదువు, నడవడి.

ప్రస్తుతం పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయి. ఈనాటితో పరీక్ష ముగిసిపోతుంది. పరీక్షల ఉప్పెనలో రేయింబవళ్ళు చదివిచదివి రాధముఖం పాలిపోయి, కన్నులు వాలిపోయి, శరీరం నీరసించిపోయి — చూడటానికి మరింత ముద్దుగొలుపు

"తాసీల్దారు నా కొద్దు .... " అంది రాధమ్మ చిరుసిగ్గు మేళవించిన చిరుకోపాన్ని ప్రదర్శిస్తూ.

మంగమ్మ కంచంకడిగి పెరట్లో పారబోసి, కూతురుమాట విని "చూసినావా, చూసినావా ? .... ఈ పాడుచదువు మానిపించేసి, దీన్ని మా రాముడికిచ్చి ముడెట్టమంటే యిన్నావా ? ఇప్పుడు కలెక్టరు గావాలంటుంది. ఇద్దరూ ఏడవండి" అంటూ మారయ్యను ఎత్తిపొడిచింది.

"కలెక్టరు గాకపోతే వాడి జేజినాయన జేసుకుంటాడులే నా దొరసానిని. ఇంత చదువు చెప్పించి ఆ దున్నపోతుచేతిలో పెట్టమంటావా ? పోయేపో ! అంతా రాధమ్మ యిష్టం .... " అంటూ ఈసడించాడు మారయ్య.

"హాం ! నాకు కలెక్టరు గూడా వద్దేదు ..." అంటూ జడను వెనక్కు ఒక్క విసురువిసిరి స్కూలుకు బయలుదేరింది రాధ.

ఆ మాటకు మారయ్య గట్టిగా నవ్వుకుని ముడిసిపోయాడు.

*　　　*　　　*

మరీ దుర్భరం. కానీ ఆమెకు ఆ చెరువుకట్టపైన నడుస్తుంటే మాత్రం చాల ఆహ్లాదకరంగా ఉంటుంది. చిరుఅలలతో చిరుగాజులు మ్రోగినట్లు సవ్వడిచేసే చెరువు, కట్టపొడుగునా కావలి మసి చెట్ల చల్లని నీడలు, కట్టదిగువ ఏపుగా పెరిగిన చెరకుదోటలు, గాలికి పట్టుచీరలా కదలాడే పచ్చని వరిచేలు, చెట్లమీద పిట్టల కలకలరవాలు, చెరువు ఇంకిపోయినప్పుడు కాలువలు దీసి, అలసిపోయిన ముఖాలతో గూడవేస్తూ కనిపించే పల్లెటూరి పడుచుదంపతులు — ఈ దృశ్యాలను ఆభరణాలుగా ధరించి కన్నులపండువు గొలిపే సస్యసుందరిని చూచి రాధ రోజూ మైమరచిపోతుంటుంది.

అన్నిటికన్నా ఆమెను ముగ్ధురాలిని జేసేది రెండు : పడుచు పిల్లవాడు చిలిపిగా తన చెంపమీద గంధ మలదినట్లు కట్టమీదుగా వీచే పైరుగాలి ఆమెను పరవశింపజేస్తుంది. ప్రక్కన పొలాల్లో పనిచేసుకుంటూ పల్లెపాటలు పాడుకుంటోన్న రాముడి మధురస్వరం శ్రీకృష్ణుని



[illegible]

పైరుగాలి

మురళీరవంలా ఆమె హృదయాన్ని గిలిగింతలు పెడుతుంది.

రాముడు శ్రీరామచంద్రుడిలా నల్లగా ఉంటాడు. అతనిది—కాయకష్టం వలన మెలికలు దిరిగిన శరీరం. చిరుపెక్కిన కోలమొహంతో, సన్నని కోరమీసాలక్రింద పలుచని పెదవుల మీద చిలిపినవ్వుతో, మనస్సుకు చక్కిలిగింతలు పెట్టే చూపులతో సుందరంగానే ఉంటాడు రాముడు.

రాముడు ఎక్కువగా చదువుకున్నవాడు కాడు. అయినా—సుమతీశతకం, కృష్ణశతకం మొదలైన వన్నీ రాగయుక్తంగా వల్లించేయగలడు. వీధినాటకంలో వీరబాహువంటి పాత్రలను చిందులు వేయించగలడు.

చెరువుక్రింది పొలాల్లో చాలాభాగం మునసబు కామయ్యగారిది. రాముడు మునసబుగారి పాలేరు. అతడెప్పుడూ ఆ పొలాలదగ్గరే ఉంటాడు. కట్టదిగువ అతని కొత్త గుడిసె ఉంది. అందులో అతడు, అతని ముసలితల్లి మాత్రమే ఉంటున్నారు.

రాధ బడికి వెళ్ళేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు రాముడు ఆమెకు తటస్థపడుతూనే ఉంటాడు. ఆమెను పలకరిస్తూ ఉంటాడు. చదువును గురించిన వివరాలు అడుగుతూ ఉంటాడు.

నిత్యమూ శరీరకష్టంతో ఆరోగ్యంగా, ఉత్సాహంగా, అమాయకంగా కనిపించే రాముడంటే ఆమెకు చెప్పలేనంత అభిమానం. రాధ చదువుకున్నపిల్లే అయినా — ఆమె గ్రామీణ జీవితంలోని అందాన్ని, ఆనందాన్ని కాదనలేదు. యాసగా మాట్లాడటం, పల్లెటూరి పరిహాస ధోరణి ఆమె సహజాతాలు. వాటిని ఆమె మరచిపోలేదు—అందుకే ఆమె రాముణ్ణి 'మావా!' అంటుంది.

ఒకసారి రాధ బొట్టుపెట్టుకోవడం మరచిపోయింది. కట్టమీద రాముడు ఆమెను నిలువరించి, "బొట్టు పెట్టుకోలేదేం?" అన్నాడు.

"లేదు మామా! ఇంట్లో చాదు అయిపోయింది. దారిలో నువ్వు కనబడకపోతావా అని వచ్చేశాను" అంటూ పగలబడి నవ్వింది రాధ.

"నేను కనబడితేమాత్రం?" అంటూ తెల్లబోయాడు రాముడు.

"నిన్ను చాది చుక్కబెట్టుకోవచ్చుగా?" అంటూ మళ్లీ కిలకిలా నవ్వింది రాధ. రాముడు కూడా ఆమెతో శ్రుతికలిపాడు.

రాముడి పరిహాసధోరణి చాలా ముచ్చటగా ఉంటుంది. ఒకసారి రాధ చెరువుకట్టమీద గబగబ నడుస్తోంది. చెరువు ఎండిపోయింది. కట్ట దిగువ రాముడు మోటదోలుతున్నాడు. రాధను చూచి పాట లంకించుకున్నాడు:

"కట్టమీదా బోయేదానా—ఏతో
కమ్మలిస్తా వొస్తావంటే?
గాలితోనా బోయేదానా—ఏతో
గాజులిస్తా వొస్తావంటే? ...."

రాధ ఒక్క క్షణం నిలబడింది. గబగబ కట్టదిగింది. రాముడిదగ్గరకు నడిచింది. రాముడు

పిల్లను అని—"ఏం ? ఇక్కడి కొచ్చావు ?" అన్నాడు.

"వొచ్చానుగా! మరి — కమ్మలూ, గాజులూ యియ్యి ...." అంది రాధ పెదవి మునిపంటితో కరచిపట్టుకుని.

"ఇక్కడి కొస్తేనా ? మా యింట్లోకి రావాలి!"

"ఓ ! అట్లాగే ! మరి కమ్మలూ, గాజులూ యియ్యి ...."

"ఇంటికొస్తే సరిపోయిందా ? నట్టింట్లో కూర్చోవాలి !"

"జా ! అట్లాగే కూర్చుంటా ! యియ్యి !"

"కూర్చుంటే సరిపోయిందా ? మళ్లీ అక్కణ్ణించి గడప దాటకూడదు ...."

"అయితే యింటికి గడప పెట్టకు. దాటనే దాటను !" అని నవ్వి, "నాకు టైమయింది బాబూ—నే వెళ్లాలి ...." అంటూ వెళ్లిపోయింది రాధ.

క్రితంరోజు సాయంకాలం రాధ పరీక్ష వ్రాసి తిరిగి వస్తోంది. పొలంగట్లవెంబడి ఎడ్లను మేపుతూన్న రాముడు "రాధమ్మోవ్" అన్నాడు. ఆమె ఆగింది. అతన్ని సమీపించింది.

"పరీక్షలైపోయినాయా ?" అన్నాడు రాముడు.

"రేపటితో ఆఖరైపోతుంది" అంది రాధ.

"రాధా ! నిన్ను చూస్తే నాకు చాలా సంతోషంగా ఉంటుంది. మన కులంలో యింత చదువు చదువుకున్న ఆడపిల్లను నే నింతవరకు చూడనేలేదు ఏం ? ఇంకా చదువుకుంటావా ? ...."

"ఏమో ! ఇంక మా అయ్యవల్లగాదు. మానేస్తా."

"మానేయకే పిల్లా ! పట్నానికెళ్లి యింకా బాగా చదువు. నే నున్నాగా ? ఇప్పుడు నా దగ్గర అయిదువంద లున్నైన్నా. తీసుకో ! అవసరమైతే నీ చదువుకోసరం నిరుడు నేను కొన్న అరుగుంటల నేల కూడా అమ్మేస్తాను. భయపడకొకు ......"

రాధమనస్సు ఎందుకో వెన్నెన్నపోయింది.

"వద్దు మావా ! నాకు చదువుకుందామని లేదు ! .... మానేస్తా ! ...."

రాత్రంతా కలతనిదురలో రాధకు రాముడే కనిపించాడు. చదువుమీద దృష్టి నిలువలేదు.

ఎంత మచివాడు రాముడు !

చదువు లేకపోతే నేం ? సంస్కారం లేకపోతేనేం ? హృదయ సంస్కారమే కదా నిజమైన సంస్కారం! ? .... రాముడిలో ఎంత అమాయకత్వం ?! .... తానంటే ఎంత ప్రేమ !

*　　*　　*

రాధ చెరువుకట్టమీదికి వచ్చింది. కానగచెట్ల కొమ్మల్లో పిచ్చుకలు చప్పుడులేకుండా కూర్చున్నాయి. దూరాన కోయిల పాడిపాడి నిశ్శబ్దంగా ఉండిపోయింది. పైరుగాలితో వేగం తగ్గిపోయింది. ప్రకృతి ఎందుకో స్తంభించిపోయినట్టుంది.

రాముడిపాట వినిపించలేదు. రాధ ఆగింది. ఇంకిపోతున్న చెరువులో బురదనీటిలో దిగి యిద్దరు ముగ్గురు కుర్రవాళ్లు చేపలు పడుతున్నారు. ఆకాశంలో రెండు గ్రద్దలు చక్కర్లు కొడుతున్నాయి. కట్టదిగువ కానగచెట్టు క్రింద కూర్చున్ని రాముడు తలవంచుకుని ఏమిటో దీర్ఘంగా ఆలోచిస్తూ కనిపించాడు.

రాధ కట్ట దిగింది. రాముడి ప్రక్కన వెళ్లి నిలబడింది. రాముడు ఆమె రాకను గమనించలేదు.

"మావాఁ !"

రాముడు తల పైకెత్తాడు.

"ఏంటో ఆలోచిస్తున్నావే ?"

"ఏం లేదులే !"

"చెప్పరాదూ ?"

"నీతో చెప్పి ఏం లాభం ? నువ్వేమైనా ఆర్చేదానివా ? తీర్చేదానివా ? ...."

"నోరు మూసుకుని చెబుతావా ? నన్నెళ్లమంటావా ?" అంటూ కదలబోయింది రాధ.

"ఉండే పిల్లా ఉండు. నోరు మూసుకుని చెప్పమంటే ఎట్లా చెప్పను ? ...."

"ఏలాగో ఒకలాగా చెప్పు ...."

"నిన్న పొద్దుపోయినకాణ్ణుంచి ఈ పెళ్లికూతురొకటి వూడిపడి నన్ను ఉక్కిరిబిక్కిరి చేసి పారేస్తోంది ...." అన్నాడు రాముడు.

"ఏ పెళ్లికూతురు ?"

"అదే ! నే పెళ్లాడబోయే పెళ్లికూతురు."

"ఆ పెళ్లికూతురు ఎవరూ అంటా !"

"అదేమో నాకేం తెల్సు ?—పెండ్లి చేసుకోరా, నీ పెండ్లి చూసి చచ్చిపోతారా—అని నిన్న సందేళ మా అమ్మ గొడవజేసింది. ఎవర్ని పెళ్లాడదామా, పిల్ల ఎక్కడ దొరుకుతుందా — అని మా తంటా వచ్చిపడిందనుకో యిప్పుడు."

> భార్య: నేను చక్కగా పాడుతూఉంటే మీరు కిటికీలో కూర్చుంటా రెందుకండీ ?
>
> భర్త: నిన్ను నేను కొట్టలేదు అని దోవనపోయేవారికి చెప్పటానికి.
>
> టి. విశ్వరూపాచార్యులు
> (కంచికచర్ల)

"పెళ్లికూతురు కావాలా నీకు ?" అని నవ్వుగా నవ్వింది రాధ. "అయితే చదువుకున్నపిల్లని కతే చేసుకుంటావా ? ...."

"నాకొద్దు బాబూ ! దానికి స్నో డబ్బీలు, పౌడరు డబ్బీలూ, సిల్కు కోకలు నే నెక్కణ్ణుంచి తేగలను ?" అన్నాడు రాముడు భయాన్ని అభినయిస్తూ.

"మరెలాంటిపిల్ల కావాలంటావు ?"

"నాతోబాటే పొలానికి రావాలి. నేను పొలంలో ఉంటే నాకు అన్నం పట్టుకురావాలి. నాకు వంకాయకూరంటే భలే యిష్టం. వంకాయకూర వండడానికి శ్రేష్ఠంగా తెలిసుండాలి. ఇంకా... ఇంకా...పెండ్లి జేసుకున్న ఏడాదికంతా అచ్చు నాలాంటి బుల్లోణ్ణి చంకకెత్తుకోవాలి. ఇన్ని షరతులకు ఎవరొప్పుకుంటారు ?" అన్నాడు రాముడు.

రాధ ఒక్కక్షణం ఊరుకుంది. మరుక్షణం చిరుసిగ్గుతో సంచలించింది. "తరువాత చెబుతాలే—అట్లాంటివాళ్లెవరన్నా ఉన్నారేమో చూస్తా !" అంటూ గబగబ చెరువుకట్టవైపు నడకసాగించింది.

దారిలో రెండు, మూడు దృశ్యాలు ఆమె మనస్సులో తీయని బాధను రేపాయి. చెరువు ప్రక్కన మడుగులోనుండి ఆలునుగలు పంట పొలంలోకి గూడ వేస్తున్నారు. ఒక మోట బావి గట్టున ఎడ్లను నిలిపి, పాలేరు ఒకడు భార్య అందించే చద్ది అన్నాన్ని జుర్రుకుంటున్నాడు. ఏపుగా పెరిగిన చెరకుదోట చుట్టూ — క్రొత్తగా పెండ్లి జేసుకున్న రైతు కుర్రవాడు తన పెళ్లాం వెంటబడి ఎకసెక్కాలాడుతున్నాడు. ఆ స్త్రీ అందరిమీదా రాధకు అసూయ కలిగింది.

*　　*　　*

రాధ చివరిపరీక్ష వ్రాసింది.

ప్రొద్దు పడమరకు తిరిగింది. పైరు పచ్చలను దాటుకుంటూ తన యింటివైపు నడిచిందామె. ఆ దారి ఎందుకో క్రొత్తగా ఉంది తనకు. చెరువుగట్టు సమీపిస్తున్న కొద్దీ సిగ్గు ఎక్కువౌతోంది. రాధ చెరువు గట్టెక్కింది. ప్రక్కకు ఒక దొంగచూపు చూచింది. కట్టదిగువ కానగచెట్టు క్రింద నీడలో చల్లగా కూర్చుని ఉన్నాడు రాముడు. రాధ గబగబ ముందుకు అడుగులు వేసింది. రాముడు "రాధా" అన్నాడు. ఆమె తిరిగి చూడలేదు. "ఇదిగో పిల్లా ! నిన్నే!" .... రాధ రెట్టింపు సిగ్గుతో వేగం హెచ్చించింది. రాముడు వెనుక నుంచి పరుగున వచ్చి ఆమె రెక్క పట్టుకున్నాడు.

"అబ్బ ! వొదులు ! వొదులూ !" అంది రాధ చిరుకోపంతో.

"తరవాత చెబుతానన్నావుగా ?"

"ఏమో—నాకు తెలీదు."

"చెబితేగాని కదలనియ్యను."

"అబ్బ ! ఏమిటిది ? ఎవరైనా చూస్తే ...."

"చెప్పు ! నాకు పనికొచ్చేపిల్ల ఉందంటావా ?"

"అదంతా నీ కెందుకులే ! నే చెప్పినట్టు చెయ్యి."

"ఏం చెయ్యమంటావు ?"

"మావాఁ ! నాకు పైరుగాలి అంటే చాలా యిష్టం. నువ్వు పైరుగాలిలాంటివాడివి .... నే నెట్లా చెప్పను ?....నీ దగ్గర డబ్బుందన్నావుగా? ఒక తాలిబొట్టు, ఓ మంచి పట్టుచీరా కొనిపెట్టుకో !"

"అట్లాగే కొనుక్కుంటా! నా క్కావల్సిన పిల్లను చూపిస్తావా ? ...."

"అబ్బ ! నీ కెట్లా చెప్పాలో తెలీటంలేదు."

"చూపించకపోయావో — ఆ చీర నీకే చుట్టబెట్టి, ఆ బొట్టు నీ మెడకే కట్టేస్తా. తెలిసిందా ? ...."

"అందుకే—ముందు తాలిబొట్టూ, పట్టుచీరా కొను." అంటూ రాధ రాముడి బుగ్గను గట్టిగా చిదిమి కిలకిల నవ్వుతూ పరుగుతీసింది.

రాముడి మనస్సు తీయని తలపులతో నిండిపోయింది. అతని హృదయం వలపుపొంగుతో ఉరికిపోసాగింది. కానగచెట్టు నీడలోకి వచ్చాడు రాముడు. తలగుడ్డ విప్పి క్రింద పరుచుకుని మేను వాల్చాడు.

.... రాధ చెప్పినట్టే తాను తాలిబొట్టు చేయిస్తాడు. చక్కని పట్టుచీర కొంటాడు .... తరువాత ?

అతని కళ్లు మోయిగ్గా బరువుగా వాలిపోయాయి. ★



జూల్స్ వెర్న్ నవల

80 రోజులలో భూప్రదక్షిణం

(గతసంచిక తరువాయి)

కడలినుండి కడలికి కదలిపోయేదంటే అదే మిటో అమెరికన్‌లకు బాగా తెలుసు. గ్రాండ్ ట్రంక్ అని ఇట్టే చెప్పేస్తారు. అది అమెరికన్ ఐక్యరాష్ట్రాలను ఈ చివరి నుంచి ఆ చివరికి కొలిచి ఆదేశం వెడల్పు హెచ్చుపక్షం ఎంతో చెబుతూ ఉంటుంది. దానిపేరు పసిఫిక్ రైలుదారి. మాట వరసకి ఒకటే అయినా వాస్తవానికి అది రెండు విస్పష్టమైన వేర్వేరు భాగాలు. ఈ పడమటి కొస్తావ శాన్‌ఫ్రాన్సిస్కోనుండి ఆగ్డెన్‌వరకూ పోయే దారిని సెంట్రల్ పసిఫిక్ అంటారు. ఆగ్డెన్‌నుండి ఒమాహా పోయేదానిని యూనియన్ పసిఫిక్ అంటారు. అక్కడ ఐదు శాఖలు సంధిస్తాయి. ఆవిధంగా ఒమాహా న్యూయార్కులకు మధ్య రాకపోకలు తరచుగా సాగుతూ ఉంటాయి. అంటే మొత్తంమీద ఇటు శాన్‌ఫ్రాన్సిస్కోనుండి ఆ కొసన న్యూయార్కు వరకూ ఏకటాకీగా ఇనపబద్దీ ఉందన్నమాట. కొలిచి చూస్తే దాని నిడివి మూడువేల ఏడువందల ఎనభై ఆరు మైళ్లకు తక్కువ తేలదు. ఒమాహా పసిఫిక్‌ల మధ్య ఈ ఇనుపదారి పోయే దారిలో చాలాభాగంతో ఇండియన్‌లూ క్రూరజంతువులను చూడవచ్చు. వద్దనుకున్నా ఆ దారిన వెళ్తే చూడక తప్పదు. ముఖ్యంగా మార్‌మన్‌లను ఇలినాయ్‌ నుండి వెళ్లగొట్టిన తరవాత వారు 1845 ప్రాంతాల నుండి ఈ సీమకు వలసపోయి విడిశారు.

పూర్వం అయితే, ఈ దారితో అదృష్టం సహా అన్నీ అనుకూలంగా ఉంటే న్యూయార్కునుండి శాన్‌ఫ్రాన్సిస్కో పోవడానికి ఆరు మాసాలు పట్టేది. ఇప్పుడు ఏడురోజులలో అది తెమిలి పోతోంది. ఈ దారి ఎక్కడ పడాలి అన్నదాని మీద ఉత్తరదక్షిణాలవారికి తగాయిదా వచ్చింది. ఇంకా దిగువకు రావాలని దక్షిణరాష్ట్రం కాంగ్రెసు సభ్యులు ఎంత పోరాడినా 1862 లో మొత్తంమీద దీనిని 41 వ అక్షాంశానికీ 42 వ అక్షాంశానికీ నడుమగా వెయ్యాలని నిశ్చయించారు. ప్రెసిడెంట్ లింకన్ స్వయంగా పూనుకుని నెబ్రాస్కాలోని ఒమాహానగరం దగ్గిర ఈ అయోమయ మార్గావళికి ఆరంభ కేంద్రం ఏర్పరచాడు. వెంటనే పని ఆరంభమైంది. ఒక అమెరికన్‌లకే చెల్లేటంత ధాటీగా ఆరంభమై 'అంతన్నర' జోరుగా సాగిపోయింది. వాళ్ల పని నెమ్మదిగానూ ఉండదు; లెక్కప్రకారం యాంత్రికంగాను నడవదు. అయితే పని ఎంత దూకుడుగా సాగినా అందులో లొసుగులు, అవకతవకలూ ఉండవు. నాణ్యానికి లోపం ఉండదు. ప్రయరీబయళ్లలో దాదాపు రోజుకు మైలున్నరచొప్పున వేసుకు పోయారు. నిన్న వేసిన పట్టాలమీద ఒక రైలింజను బయల్దేరి రేపు వేసేవాటికి, నేడు వేస్తున్న వాటికి బద్దీలు, కలపసరంజామా మోసుకు పోయేది దారిచివరిదాకా. అక్కడనించి తిరిగి అయినంతమేరకు సరుకు తీసుకుపోయేది.

ఎస్. పార్థసారథి

పసిఫిక్ రైలురోడ్డుకు అయోవా, కాన్సాస్, కొలరాడో, ఓరిగాన్ రాష్ట్రాలలో ఎడా పెడా పుష్కలంగా శాఖోపశాఖలు ఉన్నాయి. ఒమాహానించి బయలుదేరాక ప్లాట్‌నది ఎడమ వేపుగా గట్టువెంబడే నార్త్‌ఫోర్కు ముఖద్వారం వరకూ పోయి అక్కడి నుండి సౌత్‌ఫోర్కు వెంబడి ముందుకు సాగుతుంది. లారమీప్రాంతం, వాసాచ్‌పర్వతాలూ దాటాక సాల్ట్‌లేక్ దగ్గర చుట్టు తిరిగి సాల్ట్‌లేక్‌సిటీకి వస్తుంది. అదే మార్మోన్‌ల రాజధాని. తరువాత టూయిలా లోయలోకి దిగి మునిగిపోతుంది. అందులోంచే బయటకు తేలాక అమెరికన్ ఎడారికి అడ్డపడి పోయి, సెడర్, హంబోల్ట్ పర్వతాలు, సియెరానెవాడా దాటి శాక్రమెంట్‌మీదుగా పసిఫిక్ ప్రాంతానికి తిరిగి దిగివస్తుంది. కొండలు ఎక్కి దిగడంలో ఎక్కడాకూడా — రాకీకొండలమీద కూడా అది దిగవచ్చే మట్టం మైలుకు 112 అడుగులకన్న మించదు.

ఏడురోజుల యాత్రచేసే రైలుదారి వరస ఇది. ఈ దారిమీదుగానే ఫిలియాస్‌ఫాగ్ 11 వ తేదీన న్యూయార్కు చేరి లివర్‌పూల్ స్టీమరు అందుకో వలసి ఉంది. కనీసం అందుకుందామని ఆశపెట్టుకున్నాడు. ఫాగ్ కూర్చున్నపెట్టె పొడుగుపాటి అమ్నిబస్‌లాటిది. నాలుగేసి చక్రాలున్న రెండు బళ్లమీద దానిని అమర్చి బిగించారు. ఇలా చేయడంవల్ల రైలుబండి మలుపులు తిరగడానికి విసులుబాటు ఎక్కువగా ఉంటుంది. పెట్టె లోపల అరలూ, గదులూ లేవు. ఎడాపెడా, పెట్టె పొడుగునా జోడు జోడు కుర్చీలచొప్పున వేసి విటారుగా బిగించి ఉన్నాయి. పెట్టెచివర డ్రెసింగ్‌రూము వగైరా ఉన్నాయి. నడుమ నున్న దారిగుండా అక్కడకు పోవచ్చు. పోతే రైలు పొడుగునా, పెట్టెకూ పెట్టెకు మధ్య వారధులుగా బల్లకట్లు అమర్చిఉన్నాయి. వాటిమీదుగా ప్రయాణికులు ఆ చివరనించి ఈ చివరకు వస్తూ,

పోతూ ఉండవచ్చు. బాల్కనీ రెస్టారెంట్, పొగతాగే పెట్టె—వీటన్నిటికీ ఈ బల్లకట్ల మీదుగానే పోతారు. వాటిమీద పత్రికలు, పుస్తకాలూ అమ్మే వాళ్ళు తిరుగుతూ ఉంటారు. పానీయాలూ, చిరుతిళ్ళు, చుట్టలు వగైరాల అమ్మకంకూడా ముమ్మరంగా సాగుతూఉంటుంది.

బండి ఓక్‌లాండ్‌స్టేషను వదలి కదిలేసరికి ఆరుగంటలు అయింది. అప్పటికే బాగా చీకటి పడింది. చల్లటిగాలి రివ్వున వీస్తోంది. ఆకాశం నల్లగా మూసుకు వస్తోంది. మంచు కురిసే ఆనవాళ్ళు బాగా కనిపించాయి. రైలు వాయువేగమనోవేగాలతో పోతోందని చెప్పుకుందికి ఆస్కారంలేదు. గడచిన స్టేషన్లు లెక్కచూసుకుంటే అనుకున్న గడువులో ఇది అమెరికా అవతలికొసకు చేరుతుందా అని అనుమానం కలిగించేలా ఉంది దాని నడకవరస.

రైల్లో జనం ఎవరూ మాట్లాడుకోవడంలేదు. అందరూ మెల్లిగా నిద్రపోసాగారు. పాస్పర్టూ, డిటెక్టివ్ ఫిక్సుపక్కనే మాటాడకుండా కూర్చున్నారు. ఇటీవలి సంఘటనతో వాళ్ళిద్దరికీ మధ్య సంబంధాలు కొంత చెడిపోయాయి. ఫిక్సు మనసులోమాట విప్పిచెప్పడంతో పూర్వపు చనువూ, అపేక్ష ఇగిరిపోయాయి. ఫిక్సుతరఫో ఏమీ మార్పులేదుగాని, పాస్పర్టూమాత్రం అతి మెలకువగా ఉంటున్నాడు—ఫిక్సు ఏమంత దారితప్పితే పీక నులిమి వెయ్యడానికి సిద్ధంగా. బండి కదలిన ఒక గంటసేపటికి సన్నగా మంచు కురవడం ప్రారంభమైంది. రైలాపేపాటిది కాకపోయినా ధాటీగానే పడసాగింది. కిటికీలోంచి చూస్తే తెల్లటి తెర వేసినట్టుంది. దానిమీద కొంచెం బూడిదరంగులో ఇంజను వదిలే పొగ ఉంగరాలుచుట్టుకుని వెనక్కి పోతోంది. ఎనిమిదిగంటలకు బండి గుమాస్తా వచ్చి నిద్రకు వేళైందని ప్రకటించి వెళ్ళాడు. ఫాగ్ ఉన్నది నిద్రకు వసతిగల పెట్టె. ఒక్క నిముషంలో అందరూ లేచి, జేరబడి కూర్చున్న సోఫా కుర్చీలను వెనక్కి వంచారు. బెర్తులు ఖాళీ చేశారు. ఒక అద్భుతమైన ప్రక్రియతో పరుపులు దిగివచ్చాయి. పక్కలు పరచారు. ఇంకో నిముషానికి అంతా సద్దుమణిగి, అది నిద్రామందిరంలాగా మారిపోయింది. పైపెచ్చు, కూడనిచూపులకు గురికాగల బెడదలేకుండా పడకల చుట్టూరా తెరలు దింపుకునే వసతి ఉన్నందువల్ల అది అక్షరాలా పడకగదిలాగే తయారైంది. పక్కలమీద తెల్లటి దుప్పట్లు వేశారు. మెత్తటి దిళ్ళు ఇచ్చారు. ఇంక, పడుకుని నిద్రపోవడం మినహా చేసేదేమీ లేదు. అందరూ తక్షణం ఆ కార్యక్రమం అమలుజరిపారు. అంతా ఓడల మీద కాబిన్‌లలో ఉన్నట్టు ప్రశాంతంగా తెరిపిగా ఉంది. రైలుబండిమాత్రం హోరుమంటూ నిశీధిని ఛేదించుకొని కాలిఫోర్నియారాష్ట్రానికి అడ్డపడి పరుగెత్తసాగింది.

శాన్‌ఫ్రాన్సిస్కో శాక్రమెంట్‌ల మధ్యభాగంలో కొండలు లోయలూ ఎక్కువగా ఉండవు. ఈ రెంటిమధ్యా ఉన్న దూరం 120 మైళ్ళు. రైళ్ళు 6 గంటలలో వెళ్ళిపోతాయి. ఫాగ్ ఎక్కిన బండి కాలిఫోర్నియారాజధాని శాక్రమెంటో వచ్చేసరికి అర్ధరాత్రి అయింది. అంతా గాఢనిద్రలో ఉన్నవేళ. అందువల్ల ప్రయాణికులెవరూ అమెరికన్ నదిఒడ్డున పెద్దపెద్ద రేవులనుగాని, నగరంలోని విశాలమైన వీధులనుగాని, బ్రహ్మాండమైన హోటళ్ళనుగాని, పాకలనుగాని, క్రైస్తవాలయాలనుగాని చూడడం పడలేదు. మెలుకొనిఉన్నా చీకటికాబట్టి చక్కగా కనబడేవి కావు. అక్కడ బయల్దేరి జంక్షన్, రాక్లిన్, ఆబర్న్, కోల్‌ఫాక్స్ స్టేషన్లు దాటి సియొరానెవాడా (కొండపేట) ప్రవేశించింది రైలు. ఉదయం 7 గంటలకు సిస్కో స్టేషను దాటింది. ఇంకో గంటకి రైల్లో పడకగది నిద్రలేచి పగటి వేషం వేసుకుంది. ప్రయాణికులు కుర్చీలలో కూర్చుని కిటికీలగుండా కొండలూ, గుట్టలూ, అడవులూ చూసి ఆనందించసాగారు. కొండల కొనలోంచి రైలు చిత్రవిచిత్రగతులలో నడచింది. కొన్నిచోట్ల కొండకి పక్కవాటుగా అంటిపెట్టుకొన్నట్టు పాకింది; కొన్నిచోట్ల కొండకొన పట్టుకు వేళ్ళాడుతున్నట్టు వెళ్ళింది. కురచమలుపులు రాకుండా చుట్టుఅయినా విశాలమైన మలుపులు తిరుగుతూ పోయింది. ఇది పాతాళానికి పోతోందనిపించే గుహలలో దూరి, లేదు అవతలికి దారి ఉంది అని నిరూపించింది. రెచ్చిపోయి పరిగెడుతున్న భయంకరమైన జంతువులా నిప్పులు కక్కుతూ, బూరలు కొడుతూ, గర్జిస్తూ, గంటలు కొడుతూ, పొగగొట్టంలోనుండి మంట, వెల్తురూ ఎగజిమ్ముతూ, అక్కడ సెలయేళ్ళ, జలపాతాల రొదలతో శ్రుతికలిపేలా బాకా ఊదుతూ, ఏడాపెడా దట్టంగాఉన్న వృక్షాలశాఖలతో పెనవేసుకుపోయేలా పొగలు గుప్పిస్తూ ఆర్భాటం చేస్తూ పరుగెత్తింది రైలు.

జరిగిన కథ

80 రోజులలో భూప్రదక్షిణం సాధ్యమని 20 వేల పౌన్లు పందెం వేసి సేవకుడు పాస్పర్టూతో బయలుదేరుతాడు ఫిలియాస్ ఫాగ్. బాంకు దొంగ ఫాగ్ దొరికాడని, అరెస్టుకు బొంబాయికి వారంటు పంపమనీ లండన్‌కు టెలిగ్రామ్ పంపి, ఫాగ్ వెంట సూయజునుంచి బొంబాయికి చేరతాడు డిటెక్టివ్ ఫిక్స్. కాని వారంటు చేరలేదు. బొంబాయినుంచి కలకత్తాకు రైలుబండిలో ప్రయాణం అవుతాడు ఫాగ్. దారిలో అయూదాను రక్షించి ఆమెతో కలకత్తా చేరుకొంటాడు ఫాగ్. అక్కడ వారిని నిలపడానికి ఫిక్స్ చేసిన యత్నం విఫలమైంది. ఫాగ్ ప్రభృతులు 'రంగూన్' ఓడలో పయనం ప్రారంభించారు. ఆ ఓడలోనే ఉన్నాడు ఫిక్స్. ఫాగ్ ను అరెస్టుచేయడానికి భోగట్టా సేకరించాలని పాస్పర్టూను చేరదీశాడు. కాని అంతు చిక్కలేదు. లండన్ విడిచిన 38 రోజులకు హాంకాంగ్ చేరుకొని, అయూదాతో 'కర్ణాటిక్' లో యోకహోమా ప్రయాణానికి ఏర్పాటు చేసుకొన్నారు. కాని ఆ ఓడ తప్పిపోయింది. దానిని షాంగ్‌హైలో అందుకునేందుకు ఫాగ్ "టాంకడియర్" అనే పడవను కుదుర్చుకొని బయలుదేరాడు. పడవ ఫోకియన్ జలసంధి ప్రవేశించాక తుఫాను వచ్చింది. పాస్పర్టూ 'కర్ణాటిక్' లో అంతకుమునుపే ఎక్కి యోకహోమా వెడతాడు. ఫాగ్, అయూదా సురక్షితంగా యోకహోమా చేరుతారు. అక్కడ వారికి పాస్పర్టూ కనిపిస్తాడు. ముగురు శాన్‌ఫ్రాన్సిస్కోకు బయలుదేరుతారు.

ఈ దారిలో గుహలుగాని, వంతెనలుగాని లేవు. అనవసరంగా అలాంటివి వెయ్యకుండా, కొండలు పగులగొట్టకుండా, చెట్లు తెగనరకకుండా, దూరం అయినా సరేనని కొంచెం చుట్టుగానే వేశారు దారి.

రాత్రి 9 గంటలకు రైలు నెవాడారాష్ట్రం ప్రవేశించింది. 12 గంటలకు రెనోచేరి ప్రయాణికుల ఫలహారాలకోసం 20 నిముషాలు ఆగింది. ఇంతవరకూ ఈశాన్యాభిముఖంగా సాగిన దారి ఇక్కడ ఉత్తరంగా హంబోల్ట్ నదివెంబడే కొంతదూరం వెళ్ళి తిరిగి తూర్పుకు తిరిగింది. అక్కడనుండి హంబోల్ట్‌నది జన్మస్థలమైన హంబోల్ట్ పర్వతశ్రేణివరకూ తిన్నగా వెళ్ళింది. అది నెవాడాకు తూర్పు సరిహద్దులాటిది.

ఫిలియాస్‌ఫాగ్, అయూదా, ఫిక్స్, పాస్పర్టూలు ఫలహారాలు చేసి కిటికీపక్కన కూర్చున్నారు. విశాలమైన పచ్చని పచ్చికబయళ్ళు, దూరంగా దిగంతాన నీలగిరులూ, అక్కడక్కడ కొండలమీదనుండి గర్జిస్తూ కిందకి ఉరుకుతున్న జలపాతాలూ నేత్రపర్వంగా కనిపించాయి. ఉండుండి ఒకచోట అడవిదున్నలగుంపు కనబడేది. అవి జట్లుగా కలిసికట్టుగా పరుగులు పెడుతూ ఉంటే, పెద్ద ఆనకట్ట ఏదో ఎటో తరలిపోతున్నట్టనిపించింది. ఈ ఆనకట్ట ఒక్కోసారి రైలుదారికి అడ్డపడడం కద్దు. అప్పుడిక అంతా చూసేదేతప్ప చేసేదేమి ఉండదు అవి దారిదాటి వెళ్ళేవరకు. వందలు, వేలుగా అవి కదలివస్తే, తీరుబడిగా రైలుకట్ట దాటడానికి ఒక్కోసారి కొన్ని గంటలసేపు పడుతుంది.


ఈసారి అక్షరాలా అదే జరిగింది. దూరం నుంచి వాటిని ఎవరో చూసి దృశ్యం బాగుందనుకున్నట్లు తెలిసో తెలియకో, ఆరోజు మధ్యాహ్నం 3 గంటలవేళ 12 వేల దున్నలు దారి కడ్డంగా విడిది చేశాయి. అల్లంతదూరాన చూసి, డ్రైవరు ఇంజనువేగం తగ్గించాడు. నెమ్మదిగా వాటిమధ్య సందుచేసుకు చొచ్చుకుపోవాలని చూశాడుగాని, అది దుర్భేద్యమైన కోట అని కొద్దిసేపటిలోనే తేలిపోయింది.

తాపీగా, చక్కగా అడుగులువేస్తూ ఉండుండి భూనభాలు దద్దరిల్లేలా అరుస్తూ పోతూన్న ఆ సమూహాన్ని చూశాక, అమెరికన్‌లు వీటిని దున్న అని ఎందుకన్నారనిపించింది. శరీరం యూరప్‌లో దున్నలకన్న పెద్దది. కాళ్ళు కురచ. అగాములా ఉన్న తోకకొమ్ముల్లో కుదురు దగ్గర చీలి

హిందుస్థాన్ మెషీన్ టూల్స్ వారు సానపనులన్నిటికి కార్బొరండమ్ యూనివర్సల్ అబ్రేసివులను

ఉపయోగిస్తారు





"మెషీను పనిముట్ల ఉత్పత్తికి ఖచ్చితంగా సున్నితంగా సానబట్టడం అతి ముఖ్యం. కార్బొరండమ్ యూనివర్సల్ గ్రైండింగ్ చక్రాలు అతి సన్నిహితంగా ఖచితంగా సానబట్టి పై మెరుగును పొందించి ఉత్తమ రకపు సున్నితమైన సాధనాల ఉత్పత్తికి సహాయపడుతున్నాయి."

— హిందుస్థాన్ మెషీన్ టూల్స్ లిమిటెడ్
బెంగుళూరు
(భారతీయ ప్రభుత్వపు అధ్వర్యము)

పోత ఇనుము కార్ఖానాలకూ, వెల్డుచేసిన బొట్లను సాఫీ చేయుటకూ అనువైన కార్బోఫ్లెక్స్ రీయిన్‌ఫోర్స్‌డ్ డిప్రెస్డ్. సెంటర్ చక్రాలను మే మిప్పుడు తయారు చేయుచున్నాము

ఏ పరిశ్రమలోనైనా సరే...ఎటువంటి సానపనులకైనా సరే....
మీకు విశ్వసనీయమైన సానరాళ్లు తయారుచేయువారు

కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు: 52/53, జహంగీరు స్ట్రీటు, మద్రాసు - 1. టెలిఫోను 2941 (4 లైనులు)
కార్ఖానా: తిరువత్తియూరు

డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ విలియం జాక్స్ అండ్ కం. లి., మద్రాసు-1 మరియు హైదరాబాద్ ఆఫీసు: 2, స్టేషన్ రోడ్.
ప్రత్యేకమైనవాటికి మాత్రము: మెసర్స్ హెచ్. యస్. జాక్స్ అండ్ కం. ప్రైవేట్ లి., 24, రాంపార్ట్ రో, బొంబాయి.

CZ-904 TG

80 రోజులలో భూప్రదక్షిణం

ఉంటాయి. తలా, మెడా, భుజాలు రూపురేఖలు పోల్చుకుందికి వీల్లేనంత దిట్టంగా దట్టంగా చిందరవందరగా జడలుకట్టిన జూలు.

అది కదలిపోతున్న దున్నలనే అఖండశక్తి. దానికి ఎదురులేదు. ఆపలేరు. అది ఒక దారిని తలపెట్టి పోతే వాటిని వెనక్కు మళ్లించడంగాని, పక్కకు తిప్పడంగాని అసాధ్యం. అది సజీవ మాంసప్రవాహం. దానికి ఏ ఆనకట్టా, అడ్డుకట్టా తట్టుకు నిలవలేదు.

ప్రయాణికులంతా రైలు ప్లాట్‌ఫారాలపైన చెల్లాచెదరుగా నిలబడి ఈ అఖండదృశ్యాన్ని అద్భుతమైనదాన్ని చూసి విస్తుపోయారు. నిజంగా కంగారుపడి గంతులు వేయవలసినవాడు ఫిలియాస్ ఫాగ్ మాత్రం తనచోటునుంచికూడా కదలలేదు. వాటికి తోచినపుడు అవే దారి యిస్తాయి. అందాకా చేసే దేముంటుందిగనక అని స్థిమితంగా కూర్చున్నాడు. పాస్పార్టూ మాత్రం తన తరఫునా యజమాని తరఫునా కూడా ఎగిరి గంతులు వేశాడు. కోపంతో మండిపడ్డాడు. తనదగ్గిరున్న రివాల్వర్లన్నీ తీసి ఒక్కసారిగా పేల్చేస్తానన్నాడు.

"ఛ ఛ. ఏది దేశం. ఏది రైళ్ళు. వెధవది పశువులొచ్చి రైళ్లనాపేస్తే ఏమనుకోవాలి. ప్రయాణానికి అడ్డు కాదన్నట్టు, బొత్తుగా పశువుల్లా తీరుబడిగా దారికడ్డపడి నడిస్తే ఎలా ? హు. అసలు ఇలాంటి అవాంతరం వచ్చిపడుతుందని ఆయన అనుకొని ఉంటాడా, పాపం. ఈ రైలు కి ఇంజీని ఎక్కడ దొరికాడో, దున్నల్ని దున్నవతలపారేస్తూ ఇంజన్ తోలలేడూ" అంటూ విసుక్కున్నాడు గొణుక్కున్నాడు.

ఆ రైలుకి తెలివైన ఇంజనీరే దొరికాడు. కాబట్టే రైలాపి కూర్చున్నాడు. ఆపకుండా రైలుని ముందుకు ఉరికిస్తే ఆ దూకుడుకు ముందర రెండు, మూడు దున్నలు చచ్చిపడేవేమోగాని ఆ తరవాత ఉన్న వేలాది దున్నలను తొయ్యలేక ఆగిపోయేదే. ఇంకా తరవాత ఒత్తిడికి అటో యిటో ఒరిగి కూలిపోయేదే.


అందువల్ల దున్నలు దారి ఇచ్చేవరకూ ఓపికగా కూర్చోండం ఉత్తమమార్గం. దారి అంటూ దొరికాక, అప్పుడు కావాలంటే అయిన ఆలస్యాన్ని కమ్ముకుందికి ఎక్కువ వేగంతో పోవచ్చు.

దున్నల యాత్ర 3 గంటలసేపు సాగింది అది తెమిలేసరికి పొద్దుపోయి చీకటిపడింది. మందలో ఈ చివరి చివరి దున్నలు నెమ్మదిగా కట్ట దిగేవరకూ, ముందున్న దున్నలు కనుచూపు మేర చివర భూమ్యాకాశాలు కలిసేచోట తీలగా కనుపిస్తూ మెల్లిగా అదృశ్యం అవుతున్నాయి.

రైలు హంబోల్ట్ పర్వతాలు దాటేవరకు రాత్రి 8 గంట అయింది. తొమ్మిదిన్నరకు గ్రేట్ సాల్ట్‌లేక్ ప్రాంతంలోని యూటారాష్ట్రం ప్రవేశించింది. అది చిత్రాతిచిత్రమైన మార్మాన్‌లసీమ.

(ఇంకావుంది)







వీరన్న — వెంకన్న

— శ్రీ సూర్యనారాయణ



పూర్వం ఒక ఊళ్లో వీరన్న రామయ్య అనే యిద్దరు రైతులు ఉండేవారు. ఇద్దరి యిళ్లు దగ్గిర దగ్గరే కనక మొగవాళ్లే కాకుండా రెండు యిళ్లల్లోని ఆడవాళ్లుకూడా చాలా స్నేహంగా దగ్గర చుట్టాల్లా ఉంటూ ఉండేవారు. కాని ఆస్తిపాస్తులవిషయంలోను, అలవాట్లలోను, వారిద్దరికీ కొంచెం తేడా ఉంది.

వీరన్న పెద్దలు సంపాదించి యిచ్చినది పాడుచేయకుండా తన చాకచక్యంతో పెంపుచేసి పదిపన్నెండు యెకరాల ఆసామీ కాగలిగాడు. శుభ్రమైన మండువా లోగిలి, పాడిపశువులతో అతనిపని బాగానే ఉంది. దానికితోడు వీరన్న మంచి వ్యవహారవేత్త. ఊరు విషయాల్లో కలుగజేసుకుంటూ ఉండడం వల్ల ఆ ఊరి పెద్దల్లో ఒకడుగా చెలామణీ అవుతున్నాడు. ఇన్ని వ్యవహారాల్లో తిరుగుతున్నా వీరన్న మితభాషి. అట్టే మాట్లాడే వాడు కాడు. భారీమొత్తు మనిషి. పొడుగుకి తగ్గలావు, ముతక ఖద్దరు లాల్చి, పంచకట్టుతో వీరన్న స్వరూపం గంభీరంగా కనిపించేది.

రామయ్య దీనికి ఒకవిధంగా వ్యతిరేకం అనుకోవచ్చు. లావుగా, పొట్టిగా చూడడానికి నవ్వువచ్చేలా ఉండేవాడు. అతని బట్టతలకి తగ్గట్టుగానే, పొట్టిచేతుల కంటెమెడ చొక్కా, ఎర్రపంచతో అతని ఆకారంలో ఒకవిధమైన విలక్షణం కనిపించేది. ఇంక అతని కబుర్లకి అంతూ పొంతూ ఉండేదికాదు. ఎప్పుడూ యేదో మాట్లాడుతూ, నవ్వుతూ, నవ్విస్తూ మంచి హుషారుగా ఉండేవాడు. ఆస్తిపాస్తులు వీరన్నఅంత లేకపోయినా, ఉన్న అయిదారు ఎకరాల పొలాన్ని స్వయంగా చేసుకుంటూ కుటుం

కాన్ని సుఖంగానే గడుపుకుంటూ వస్తున్నాడు. అతనికి ఒక పెంకుటిల్లు, ఒకటి రెండు పాడి పశువులు లేకపోలేదు. వీటితోబాటు అతనికి కోళ్ళ పెంపకం ఒక సరదా; ఎక్కువ కాలం వాటితోనే గడుపుతూండేవాడు. వీరన్నలాగే యితనికీ పొగచుట్ట, తాగుడు మొదలైన దురభ్యాసాల్లాంటివి యేమీ లేవుగాని ఎలా అలవాటయిందో ముక్కుపొడుం మాత్రం అలవాటయింది. ఎన్నివిధాల ప్రయత్నించినా ఆ అలవాటు మాత్రం వదులుకోలేకపోయాడు. వ్యవహారాలన్నా, ఊళ్ళో గొడవలన్నా అతనికి అంత యిష్టం ఉండేది కాదు.

ఇద్దరూ, కొడుకులకీ, కూతుళ్ళకీ పెళ్లిళ్లు చేసేశారు. కూతుళ్ళు అత్తారింటికీ, కోడళ్ళు తమ యింటికి చేరుకున్నారు. ఏ చీకూ చింతా లేకుండా కాలక్షేపం చేస్తున్నారు.

ఒకరోజున రామయ్య అన్నాడు, "ఏం వీరన్నబావా! తిరపతివెంకన్నకి మన మొక్కు అలాగే ఉండిపోయింది. ఏయేటికి ఆ యేడే యేదో అడ్డం వచ్చేది. ఈ యేడైనా అయేటట్టు చూస్తావా?"

"నేనూ అదే ఆలోచిస్తున్నాను రామయ్యా! కాని సమకూరడంలేదు. ఏదో పని. క్రిందటేడు తప్పకుండా వెడదామనుకొన్నామా? ఆ గొడ్లసావిడి పని సరిపోయింది. పోనీ ఈ యేడు వెడదామనుకుంటే యిదిగో" ఈ యింటికి గచ్చుపని ఒకటి ప్రారంభించాను. ఇది అయిన తరవాత దొడ్లో ఒకపాక తప్పకుండా......"

"సంసారం అన్న తరవాత యిలాగే పనులేవో ఉండనే ఉంటాయిలే బావా! అవన్నీ తెగతెంపులు చేసుకుంటేనే గాని తెరిపినపడం. ఆపద్మొక్కులవాడితో పని ఆలస్యం అయితే యేమవుతుందో యేమో?"

"అవునవును. ఈ యేడు తప్పకుండా వెడదాం రామయ్యా! ఇదిగో ఈ పనులైపోతే నాకు కాస్త తీరుబడి అవుతుంది."

"పనులయ్యేదాకా ఉండడం ఎందుకు వీరన్నబావా? అప్పటికి వానాకాలం దగ్గరపడుతుంది. పనులన్నీ మీ పెద్ద అబ్బాయికి ఒప్పజెప్పి రాకూడదూ?"

"సరిసరి వాడికి పని ఒప్పజెప్పితే యింక అయినట్టే! అయితే సగం పూర్తి అవుతుంది. లేకపోతే అంతా మళ్లీ చేయించుకోవాలి. ఈ కాలపు కుఱ్ఱనాగమ్మలకి ఏం తెలుసు లేవోయి పని విషయాలు?"

"అలా అని ఊరుకుంటే వాళ్లకి ఎప్పటికి తెలిసివస్తుందని. నా మట్టుకు నేను పనులన్నీ మా పిల్లలకి పురమాయించేశాను. నేను ఆ కోళ్ళ వ్యవహారం తప్ప యింకేం చూసుకోడంలేదుసుమా!"

"నీలా నా కెల్లా కుదురుతుందిలే రామయ్యా! నాదంతా పెద్దకామాటం కదా?"

"అవుననుకో. ఈ వారంలో బయలుదేరడానికి యేమిటి అభ్యంతరం?"

"ఓరి నీ కంగారు గూల! డబ్బూ అదీ సర్దుబాటు చేసుకోవద్దుటయ్యా! ఇదేమన్నా దగ్గరా దాపూనా యిట్టే బయలుదేరడానికి? ఎంత చూసుకోవాలీ ఎంత......"

"భలే చెబుతావు వీరన్నబావా! నువ్వ డబ్బు చూసుకోవాలా? వడ్డీకి తిప్పేవాడివి నువ్వే అలా అంటే నాలాంటివాడు యేంగానూ అని?"

"మరి నువ్వుమాత్రం డబ్బు దస్కం చూసుకోనక్కర్లా?"

"ఏముందిలే చూడ్డానికి? నా దగ్గర యేదో కొద్దిపాటిసొమ్ము ఉంది. ఇంట్లోవాళ్లందరి దగ్గర ఎంతఉంటే అంతా పుచ్చుకుంటాను. ఇంకా చాలదనుకుంటే నాలుగైదు కోడిపెట్టల్ని అమ్మేస్తా. ఇవన్నీ కలిసి ఒక వంద రూపాయలు కాకపోతాయా అని!"

"అట్లాఅయితే సరేలే! నేనూ యీ వారంలో పనులన్నీ పూర్తి చేసుకుంటా. ఇంకా మిగిలితే నువ్వు చెప్పినట్లు పెద్దబ్బాయికి ఒప్పజెప్పి ఏలాగో తెముల్చుకుంటాను. వచ్చేవారంలో తప్పకుండా బయలుదేరదాం! ఈలోగా నువ్వన్నీ సమకూర్చుకో మరి?"

"పోనీలే. ఆ వెంకన్న దయవల్ల యిప్పటికైనా మన మొక్కుచెల్లించుకునే వీలుకలిగింది. మళ్లీ అశ్రద్ధ చేయకుసుమా!"

2

ఈసారి సంకల్పబలం యెలాంటిదో గాని, ఆ మిత్రులిద్దరూ ఆవారాంతానికి బయలుదేరగలిగారు. తీర్థయాత్రలు చేసుకుని మొక్కుచెల్లించుకునే అవకాశం యిప్పటికి చిక్కిందన్నమాట!

బయలుదేరవలసిన రోజు దగ్గరపడుతున్నకొద్దీ వీరన్నకి కంగారెక్కువైంది. ఎంత తెముల్చుకుందామనుకున్నా పనులు అయ్యేవి కావు. అక్కడికీ యెలాగో తంటాలు పడి యింటి గచ్చుపని పూర్తిచేశాడు. దొడ్లో పాకకి కట్టురాళ్లు వాసాలు మొదలైనవి కట్టుదిట్టంచేశాడు. ఇంక నేత నేయించాలన్నమాట. అప్పటికే ఆ బయలుదేరే రోజు వచ్చేయడంవల్ల తన పెద్దకొడుకుతో మరీమరీ చెప్పి బయలుదేరాడు. పాక

నేత పూర్తికాగానే, గడ్డి మేటు వేయించమనీ, పొలం మరమ్మతు విషయం మరిచిపోవద్దనీ, యింకా యితరమైన పనులు అనేకం చెప్పిందే చెప్పేవాడు వీరన్న. ఆ కొడుకు "నీకేం ఫరవాలేదు నువ్వు సుఖంగా వెళ్లి రా నాన్నా!" అని హామీ యిచ్చినా అతనికి ధైర్యం కలగనేలేదు. ఉన్నడబ్బంతా జాగ్రత్తగా పెట్టెలో పెట్టి తాళంవేసి, ఒక రెండు వందలు మాత్రం ప్రయాణానికి తీసుకుని బయలుదేరాడు.

రామయ్య మాత్రం బయలుదేర వలసినరోజు దగ్గరౌతున్న కొద్దీ నుంచి హుషారుగా ఉండేవాడు. ఆ రోజు యెప్పుడువస్తుందా అని మహా ఆత్రుతగా ఎదురు చూస్తూన్నట్టుండే వాడు. తన వ్యవహారాలాన్నీ చిటికెలో సర్దుబాటుచేసేవాడు. అయినా అంత సర్దుబాటు చేయవలసినవి యేం ఉన్నాయికనక? పొలం పనులన్నీ యింతకుముందే కొడుకుకు అప్ప చెప్పేశాడు కదా! ఎటొచ్చీ కోళ్ల విషయం. వాటి మేతా అదీ చూస్తూ ఉండమని ముసలిదానికి–తన భార్యకి చెప్పాడు. ఆవిడ సరే అంది. యిక డబ్బువిషయం కూడా ఎలాగో సర్దు బాటు చేసుకున్నాడు. వీరన్నతో చెప్పినట్లుగానే నాలుగు కోడిపెట్టల్ని గ్రుడ్లు పెడుతున్న వాటిని ప్రక్క యింటి ఆసామికి అమ్మేశాడు. బేరం ఫైనలు అయినప్పటి నుంచీ ఆ కోళ్లు పెట్టిన గ్రుడ్లన్నీ కూడా కొనుక్కున్న ఆసామికి యిచ్చేయమని మరీ మరీ చెప్పాడు భార్యతో. ఇంక మర్నాడు బయలుదేర తాడనగా ముసలిది తను అప్పుడప్పుడు దాచ పెట్టిన డబ్బు పట్టుకువచ్చి మొగుడి చేతులో పోసింది సంతోషంగా. అలాగే యింటి కోడళ్లుకూడా అప్పడప్పుడూ మిగిల్చిన స్వంత ధనం పైసలతో సహా, హృదయ పూర్వకంగా తీసుకువచ్చి మామగారికి యిచ్చి యాత్ర సుఖంగాచేసి రమ్మని సాగనంపారు. అనుకోకుండా ఎక్కువ డబ్బు సమకూరడంతో రామయ్య మనస్సు ఆనందంతో నిండిపోయింది. ఆ ఆనందం అతని కన్నులలో వెలిగింది. అది గమనించిన కోడళ్లు అత్తగారు తృప్తిగా నవ్వుకున్నారు.

ఈ రోజుల్లోకి మల్లే ఆరోజుల్లో ప్రయాణాలకి సౌకర్యాలు ఉండేవి కావు. ఎంతదూరమైనా కాలినడకనే వెళ్లవలసి వచ్చేది. నదులు అడ్డం వస్తే నావలమీద దాటవలసిందే కాని లాంచీలు స్టీమర్లు ఉండేవి కావు. దూర ప్రయాణమైతే రాత్రికి ఎక్కడో ఆగుతూ మజిలీలు చేసుకుంటూ వెళ్లేవారు. సత్రవులు ఉన్నచోట ఆహారం దొరికేది. లేనిచోట లేదు. అందుకని ప్రయాణం చేసే వారే కొన్నిరోజులవరకూ నిలవ ఉండే పదార్థాలు తయారుచేయించుకుని పట్టుకు వెళ్లేవారు.

స్కూళ్ళ యినస్పెక్టరు: (విద్యార్థితో) తూర్పుగోదావరి జిల్లాకు, పశ్చిమ గోదావరి జిల్లాకు గల తేడా ఏమిటి?

విద్యార్థి: తూర్పుగోదావరి జిల్లాలో సూర్యుడు ఉదయించి పశ్చిమగోదావరిజిల్లాలో అస్తమిస్తాడండి.

ముందలపర్తి భుజంగరావు (భీమవరం)

అందుకునే వీరన్నా రామయ్యాలు కూడా తగినన్ని తిండి పదార్థాలు, కావలసిన బట్టలు, యితర అవసరమైన వస్తువులూ మూటకట్టుకొని మూటలు భుజాన వేసుకొని బయలు దేరారు. ఇంటిల్లపాదీ వచ్చి గుమ్మం దగ్గర నుంచుని వెళ్లేవారు కనిపించేటంతవరకూ చూస్తూ ఉన్నారు. వారు కనుమరుగు కాగానే బరువు గుండెలతో యింట్లోకి వెళ్లారు.

ప్రయాణంలో కూడా వీరన్న తన గంభీర తనాన్నీ, రామయ్య తన భోళా తనాన్ని విడిచిపెట్ట లేదు. రామయ్య దారివెంట కనిపించే ప్రతివాళ్లనీ పలకరిస్తూ ఉండేవాడు. ఎవరూ ఎదురు రాకపోతే, తనలో తనే యేవో పదాలు పాడుకుంటూ అడుగులు వేసేవాడు. అప్పుడప్పుడూ వీరన్నతో మాట్లాడుతూ అతనిని నవ్విస్తూ ఉండేవాడు. ఒక్కొక్కప్పుడు దారిని పోయే వాళ్లదగ్గర ముక్కుపొడుం ఒక్కపట్టు అడిగి వేయించుకోడానికి ఆగిపోయేవాడు. అంతలో వీరన్న ముందుకి వెళ్లిపోతే పరుగులాంటి నడకతో వెళ్ళి కలుసుకునేవాడు. వీరన్న మాత్రం బయలుదేరింది లగాయతు ఒక్కరీతిగా, ఒకే తరహాలో నడుస్తూ ఉండేవాడు. వెనకబడిన రామయ్య కోసం ఆగితే ఆగేవాడు, లేకపోతే లేదు. నడుస్తూన్నంతకాలం అతని ఆలోచనలన్నీ యింటిమీదే ఉండేవి. తాను చెప్పిన పనులన్నీ పెద్దబ్బాయి సరిగ్గా చేస్తున్నాడో లేదో, యేవేవి పాడయిపోతున్నాయో అనే ఆలోచిస్తూ ఉండేవాడు.

ఈ విధంగా నడుచుకుంటూ వాళ్లు సగం దూరంపైగా వచ్చేశారు. అనేక రకాల ప్రాంతాలూ, జనపదాలూ దాటిరావడంవల్ల వాళ్ళకి ఎన్నో

అను భవాలైనాయి. ఎంతో విజ్ఞానం కలిగినట్లు అనిపించింది. కొన్ని కొన్ని చోట్ల వీరిలాంటి వాళ్లని ఎంతో ఆదరించి భోజనాలూ అవీ పెట్టి ఆదుకొనేవారు. మరి కొన్ని చోట్ల నీళ్ళంతట నీళ్ళు అడిగినా వచ్చి మంచినీళ్లు కూడ ఇచ్చేవారు కాదు. కొన్ని వూళ్ళల్లో డబ్బుపెట్టి కొందామన్నా తినేవస్తువులు దొరికేవి కావు. ఎవరో పుణ్యాత్ములు మార్గస్థుల కోసం సత్రవులు కట్టించి, భోజన సదుపాయాలు చేస్తే, వాటిని నిర్వహించేవారు. వచ్చిన మార్గస్థులకి భోజనం పెట్టడానికి వాళ్ళ సొమ్మంతా పోయినట్టు ఏడుస్తూ ఒప్పుకొనేవారు. కొన్ని సత్రవుల్లో కాస్త డాబుగా కనిపించేవారికి ఒకలాగా, పేదగా కనిపించేవారికి ఒక విధంగానూ పెట్టేవారు. మనుష్యులు ఎందుకు ఈ విధంగా మారిపోతారా అని రామయ్యకి ఆశ్చర్యంగా ఉండేది.

అలాగే కాలక్షేపం చేస్తూ, యాత్రికు లిద్దరూ రాయలసీమ ప్రాంతంలో ప్రవేశించారు. మార్గం వెంట నడుస్తుంటే ఏ ప్రక్క చూసినా బండరాళ్లు; ఎత్తుపల్లాలు. కన్ను పొడుచుకొని చూసినా పచ్చనిచెట్టు కనిపించేది కాదు తరచు. సేద్యం చేసిన పొలాల్లోని పంటకూడా నేల పైకి జానెడు, జెత్తెడు కంటే ఎత్తు ఉండేవికావు. ఇంకా కొన్ని వూళ్లు దాటి వెళ్లేసరికి ఆ మాత్రం పైరు పంటలు కూడా లేకుండా బంజరుగా ఉన్న భూములు కనిపించాయి. అక్కడక్కడ నేలనెరియలు కూడా తీసిఉండడం కనిపించింది. ప్రకృతి మాత ఆ ప్రాంతంవారిని శపించిందా అన్నట్టు ఉంది ఆ బయలంతా.

[ఇంకా ఉంది]

స రా గ ము

ముకురాల రామారెడ్డి

నింగి మేల్కట్టుపై తొంగి తొంగి చూచు
ఓ సహజరాగశీల! సంధ్యా! సుహాసి
నీ! హాయలు దాచు సిగ్గులు నేర్తుగాని
రావె, రారావె, నా రసరాజ్యలక్ష్మి

★

మిలమిల చుక్క పిల్లలకు
మేతలు గాదగు వెండివెన్నెలల్
జలజల రాలగా; కడలు
జాజులు జాజులుగా గులాబి బు
గ్గలు బురణిల్లగా; కలువ
కన్నులతో ఒకసారి నవ్వవే,
కలకల నవ్వవే, నిమిష
కాల విలాసము దాన మీయవే.

★

మంచు ముత్యాలు పండెడి మా పొలాన
విడిది గావింతు నీకయి, వీనువిందు
గాగ ప్రమోగించు కొమ్మ నీ రాగమాల
పూలగాలితరంగాల తేలిపోవ.

★

దవ్వులు దాటలేని చిర
దానవు, నీ నడ తెంచు దారిలో
పువ్వులు జల్లనా! ఊగని
చుక్కగులాల వసంతమాడనా?
మువ్వల మల్లకీ నెదురు
మోయుదునా! అదుగో త్రికుండ నా
నవ్వుల రాణి! మెత్తని ఆ
నారసు పట్టు విచాణ వేయనా?

★

ఆరా మేరలు లేని సీమ యది, ఆ
యాకాశ దేశమ్ములో
జేరావేసిన రంగురంగుల వధూ
టీ! నీవు ప్రేమింప మా
దూరప్రాంతపు పల్లె బాటలను వి
ద్యుద్దాటికల్ నాటనా?
ఈ రత్నాకర మేఖలా పరిధులన్
ప్రేమించి పాలించనా?

మన రాజధాని

(21 వ పేజీ తరువాయి)

పట్నంలో హైస్కూల్ మొత్తంలోనున్న నేనేంది, పట్నాన్ని చదుకుటానికి పోవుడేంది!

ఎట్లయితేంది నేమా, మా మామ తెల్లారి పొద్దుగాల రైల్లకెలి నాంపల్లి స్టేషన్ల దిగినం. మేము స్టేషన్లకెలి అవతలికొచ్చేవరకు అక్కడ లెక్కలేనన్ని మూడు పయ్యాల సైకిల్లూ, మోటర్లూ కనిపించినై. ఇద్దరు ముగ్గురు మూడు పయ్యాల సైకిలోల్లు మా దగ్గిరికొచ్చి "రిక్షా హోనాసాబ్?" అని అడిగిండ్రు. ! మా మామ "గౌలిపుర"కు పొయ్యేనకు ఒక రిక్ష మాట్లాడిండు ఇద్దరం అందుల ఎక్కి కూసున్నం. సైకిలోడు ముందటెక్కి జలా యించుడు మొదలుపెట్టిండు మా రిక్ష ఒకహోటల్ ముందటిదాక పొయ్యి అక్కడ కుడిచెయ్యిదిక్కు తిరిగింది. జర చూసుకో. అడ్నించి బుర్‌బుర్ మంటూ మోటర్లూ, గణగణమంటూ సైకిల్లూ, "బాజు", "చలావ్" అంటూ రిక్షాగాల్లూ..... అందరూ కలిసి రణగొణధ్వని చేస్తున్నరు. ఆ చప్పుడుల మా సైకిలింత చప్పుడు జేసుకుంట పోతుంది. నేను రోడ్డుకు రొండు దిక్కులున్న పెద్ద పెద్ద దుకాణాలనూ, బంగ్లాలనూ చూస్తున్న. మా మామ నాకు ఒక్కొక్కదాని చూపించుకుంట వాటి పేర్లు చెప్పుతున్నడు. ఇంతలోపట ఒక ఎరువురంగు బంగ్లా వచ్చింది.

"దీనిపేరు 'గాంధీ భవనము' దీంట్ల డ్రామాలు జరుగుతయి. పెద్దోల్లు దీంట్ల లెక్చర్లిస్తరు" అని చెప్పిండు మామ.

ఇంతలోపట్లనే ఎడమ చెయ్యి దిక్కు ఒక జాగల ఇనుప సీకుల గోడమీద గిట్ల రాసున్నది. "ఇన్‌ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్." ఆరాత చెక్కల్తోటి చేసిండ్రట! మళ్ళ జర సేపటికి రాయితోటి కట్టిన ఒక పొడుగు బంగ్లున్న జాగను చేరినం.

"ఇది మోజంజాహిమార్కెట్"పలికిండుమామ.

"రిక్షా యింకా ముందుకు పొయ్యేవరకు "దీన్ని ఉస్మాన్‌గంజ్ అంటరు" అన్నడు మామ. ఆ గంజ్ ల అందరు కోమటోల్లే ఉన్నట్టు అనిపించింది నాకు. మల్లా మామ "ఇది అఫ్జల్‌గంజ్" అనే దాకనే ఒకపూలొచ్చింది.

"ఇదే 'నయా పూల్'." మామ మాట.

రిక్షా పూల్‌మీదికెలిపోతుంటే కింది యేరుమీది నుంచి చల్లటి గాలి వస్తుంది.

"దీనిపేరు మూసీనది"

నాకు చటుక్కున రెండో వాచకంల మూసిని గురించి చదివినట్టు యాదికొచ్చింది.

మామ చెప్పుతున్నడు : "ఇది 'సాలార్‌జంగ్ మ్యూజియం' ఇటు కుడిచెయ్యినుంచిపోతే సిటీ కాలేజీ, హైకోర్టూ వస్తయి"

ఇంతట్లోకే మా రిక్ష ఒక వానాచానా పెద్ద గున్న నాలుగగోపురాలమసీదసొంటిదానితాని కొచ్చింది.

"ఇది 'చార్‌మినార్.' దీనిమీదికెక్కిచూస్తె పట్న మంత కనిపిస్తది; ఇగో 'యిది ఆయుర్వేద దవాఖాన' దీంట్లనే 'ఆయుర్వేద కాలేజుంది'; ఇదే మక్కామసీదు. పట్నం మొత్తంల పెద్దది" అంటూ కుడి దిక్కున ఒక రాతిబంగ్లను చూపిండు.

ఇంతట్లో సైకిలోడు యింక జర్ర ముందుకు పొయ్యి మలుపు తిరిగిండు.

"ఇది 'మొగల్‌పురా' అంటరు."

రిక్షా యింకా ముందటికిపోయి సుల్తాన్ మలుపు తిరిగి మళ్ళ పక్కగపోయి మల్లొక మలుపు తిరిగి ఒక కూరగాయల మార్కెటు చేరుకున్నది.

"ఇదే 'గౌలిపురా మార్కెట్'...."

రిక్ష యింక జర్ర ముందటికి పొయ్యి ఆగింది. మేము దిగేసరికి రిక్షోడు పైసలు తీసుకొని పోయిండు. నేను మామ వెనుక నడుచుకుంటూ, సందులు తిరుక్కుంటూ యిల్లు చేరుకున్నం. మా అత్త లోపట ఏసొంటిదోగాని మీదికిమాత్రం నన్ను వాళ్ళోన్నే అన్నట్టు చూసింది. మేము భోజనాలుచేసి జర్రసేపు కుర్చీ లేసుకొని కూసున్నం.

టైము పదయ్యేటప్పుడు నన్ను పట్నం చూపెట్టటానికి తీసుకపోతనన్నడు. నేను అమాంతం ఎగిరి దునికిన ఖుషితోటి. ఇద్దరం యింట్లకెలి బైటికెళ్ళి చార్‌మినార్ దాంక రిక్ష మాట్లాడుకున్నం. చార్‌మినార్ తాన ఆగంగానే "చారానా" యిచ్చి దిగినం. చార్‌మినార్ తాన్నే ఒక దిక్కు బస్సులాగే జాగున్నది. (అక్కడ రెండు బస్సులు ఆగి ఉన్నై) మే మిద్దరము ఒక బస్సుమీద బస్సున్న (డబుల్ డెక్కర్) బస్సు ఎక్కినం. నేను జల్ది జల్ది మీది బస్సుల కెక్కిన అరే! బంగ్లాలన్ని నా యెత్తే ఉన్నై. మనుషులందరూ చిన్న చిన్న భిలోనలున్నట్టున్నరు. సడక్‌మీద అటూ యిటూ పోతున్నరు. ఇంతట్లోనే బస్సు బుర్ మన్నది. పోనీకి కూడా శురువైంది ఎటో చూస్తున్న నేను దబ్బున పక్కకున్న "తురుకమియ" మీదపడ్డ.

"క్యారె భై ! అంఖేనహీ దిఖ్ తారే ! " అను కుంటా నామీద గుస్సైండు.

"మాఫ్‌కర్‌నా సాబ్ ఓ భోలా ఆద్మీహై," అన్నడు మామ "మియా" తోటి అప్పుడు జర్ర సల్లారిండు.

బస్సు పోతుంటే సడక్‌మీద నడిసే మోటర్లూ, సైకిల్లూ, మనుషులూ అందరూ మా బస్సుకిందనే పడుతండ్రా అనిపిస్తుంది.

మా బస్సు నయాపూల్ ఎక్కింది. "అగో, ఆ కనిపించేదే "ఉస్మానియా దవాఖాన" అని చెప్పిండు ఇంకా చెప్పుతనే ఉన్నడు.

"ఇకడ్నించి అఫ్జల్‌గంజ్ రోడ్.....ఇక్కడ్నించి గౌలిగూడా; ఇగో ఇదే కోఠీ...."

కోఠీ అన్న జాగల బోలెడన్ని మోటర్లున్నై. ఒక మాల్‌గాడీ బిండే— ఆ డోల్లున్నరు. కుప్పల కొద్ది మొగోల్లున్నరు. వాళ్ళందరు అటూ యిటూ పోతున్నరు. ఒక కంపోండ్లకెలి రంగు రంగుల చీరల ఆడపిల్లలు వస్తున్నరు.

"అది వుమన్స్ కాలేజి....." మామ చెప్పిండు అదేంద్రా అని నేను సోంచాయించుతుంటే.

మా బస్సు మల్లా మలుపు తిరిగింది.

"ఇది సుల్తాన్ బజారు. ఈ రోడ్‌మీద అన్ని దుకాణాలే . .."

బస్సు గడ్డ ఎక్కుతున్న ట్లనిపిస్తుంది. ఇంతట్లనే మామ చెప్పిండు.

"ఇగో ఈ టాకీస్ ఒక్కదాన్లోనే ఎప్పుడూ తెలుగు సినిమాలు తెప్పిస్తరు దీన్ని 'అబిడ్ రోడ్' అంటరు......' అనేవరకు గడియారాల దుకాణాలు, హోటేళ్ళు, కేవీలాల దుకాణాలూ, పుస్తకాల దుకాణాలూ, భిలోనల దుకాణాలూ ఉన్న పెద్ద రద్దిజాగొచ్చింది

"ఇది 'జనరల్ పోస్టాఫీసు'.... ఇది 'జామ్రోడ్ మహల్' టాకీస్... ఈ సందింకెలి పోతె మెహిదీపట్నం యిన్నట్లూ, అల్‌సెంట్స్ బిల్డింగ్‌లూ వస్తదిక ....ఇగో ఇది గ్రామర్ యిస్కూల్. . . "

ఇంతల మోటరచ్చి ఒక బడే బడే పెద్ద బంగ్ల ముందట ఆగింది.

"ఇది హైద్రాబాద్ స్టేట్ బాంక్" అన్నడు మామ.

మేము అక్కడ బస్సు దిగినం. మామ నన్ను బేంకు పక్క మున్న సందు లోపట్నించి తీసుకపోతండు. అట్నుంచి నన్ను "బాగేఆమ్"కు తీసుకపోత నన్నడు. జర్రదూరం పొయ్యేవరకు ఒక ఆడపిల్లల బడి వొచ్చింది. దానిపేరు స్టేన్లీ గరల్స్ యిస్కూలట! ఇంక జర్ర ముందుకు పొయ్యి కుడి దిక్కు తిరిగి యిస్కూలు గోడంబడి నడిచి ఒక సందులనుంచి దారి చూసుకున్నం. అది మమ్మల్ని బాగేఆమ్ (పబ్లిక్ గార్డెన్) తలుపు దగ్గరికి తీసుకపోయింది. ఆ గార్డెన్ లోపటికి పోయినం. వహ్వా! వహ్వా! ! ఎంత శాన్‌దార్ చెట్లు! ఎంత దిల్‌చస్ప్ పువ్వులు ! ! ఎంతలా బవాబ్ చెరువు! ! ! అది నిజంగా పురానే జమానాలో 'రాజులతోట' ఉన్నట్టుంది. మేము యిట్ల మొదటి తలుపుకెలి చెట్లనూ, పినాగులనూ, బింకలనూ, కతులనూ, బాతులనూ చూసుకుంట పొయ్యి అందునే వున్న "అసెంబ్లి"ని (అంటే ఏందో నా ఎరుకలేదు) కూడా చూసినం. అసెంబ్లిచూసి రెండో తలుపుల కెలి అవతలి కెల్లినం. చెప్పుటం మరిచిపోయిన అందున్న "హెల్త్ మ్యూజియం" (అంటే ఏందో ఎరుకలేదుగాని ఆ బంగ్లలడున్న మనుషుల బొమ్మలూ, బాయిల బొమ్మలూ, పెరుపుల బొమ్మలూ, కూరగాయల బొమ్మలూ చూసిన) చూసినం. "మంచి భోజనం చేస్తె బలము వస్తుంది. మనము ఆరోగ్యంగా ఉంటాము" అని చెప్పిండు అందున్న ఒక మనిషి.

మేము అవతలికి వచ్చినంక "అగో అది ఆకాశవాణి. అందుకెలే రేడియుల్లకు పాటలు వస్తయి" అని ఎడమవైపు ఎదురుంగడున్న ఒక బంగ్ల చూపిండు.

మేము కొంచెంసేపు అడ నిలబడేవరకు ఒక బస్సు వచ్చింది. మేము దాన్ని ఎక్కినం. అది మేము పొద్దుగాల వచ్చిన దారెంబడి తీసుకపొయ్యి 'చార్‌మినార్'కాడ దించింది. అక్కడినుంచి మల్ల రిక్ష మాట్లాడుకొని యింటి కొచ్చినం.

ఇట్ల పట్నం చూసి యిల్లు చేరుకున్నం. మొదటి రోజు ఆవిధంగా గడిచింది. ఆ తర్వాత ఎన్నో రోజులూ, వారాలు, నెలలూ పొల్లా గుజారాయిం దినై. వాటన్నిటి కథలు చెప్పే ఓపిక యిప్పుడు నాకు లేదు. చెప్పినా వినే ఓపిక మీకు లేదని నాకు తెలును(అని మీకు కూడ తెలుసునా?) మనకున్న యింలకంటే ఎక్కువైతే కథను ప్రింటుచేసే ఓపిక కంపినోల్లకు లేదు. అందుకని యిప్పుడింత చాలు. మళ్ళెప్పుడన్న నాకు రెస్టు దొరికితే చెప్పుత. ఇకవుంటు! ఇంతసేపు 'నాకూఫ్' నవాల్లు ఏమి వెయ్యకుంట విన్నందుకు మీకు బహుత్ బహుత్ శుక్రియా! !

అల్జీరియా అంతర్యుద్ధం

(28 వ పేజీ తరువాయి)

ఈయనద్వారా సమస్యలన్నీ రాష్ట్రాలు జాతీయవాదులకి తాము సహాయపడటానికి సంసిద్ధులమని చెప్పారు అందువేత ఫ్రాన్సుపైన అంతగా ఆధార పడవలసి రానక్కరలేదని మరికొందరు భావిస్తున్నారు.

సహారాలో పెట్రోలు దొరకటంచేత అల్జీరియాలో ఫ్రాన్సు పెట్టుబడికి మరొక అవకాశం ఏర్పడింది

అల్జీరియాలో యూరోపియన్ల స్థితి తీవ్రమైనదైనా ఫ్రాన్సులో ప్రజలు కూడా జాతీయవాదులయెడ సానుభూతి చూపుతున్నారు. అల్జీరియాలో ఉన్న ఫ్రెంచిసైన్యం తీవ్రవధ నొక విధానంగా అవలంబించటంచేత పిందరికీ జుగుప్స ఏర్పడింది ఆర్థికంగా దుర్భర మవటమే కాక, నైతికంగా కూడా అల్జీరియా యుద్ధం ప్రజాబాహుళ్యంలో ఏవ్యాకులం కలిగించింది.

ఇటీవల జరిగిన తిరుగుబాటు సైన్యాధికారుల దంటారు కాని మొత్తం సైన్యంకాక, అందులో 'అల్ట్రా'ల నాయకులే ముస్లింల విరోధులనీ, మిగిలిన సైన్యమంతా మొత్తంమీద ముస్లింలంటే సానుభూతి కలదేననీ కొందరంటారు ఎన్ని హింసలు పెట్టినా తమ ఖైదీల 'కాంపు'లను రెడ్ క్రాస్ వారు స్వేచ్ఛగా పరీక్షించుకోవచ్చునని ఫ్రెంచి సైన్యంవారులంటూ వచ్చారు. యఫ్. యల్. యన్. వారు తమ ఖైదీల పరిస్థితులను పరిశీలించేందుకు ఒప్పుకోలేదు

యఫ్. యల్. యన్. నాయకులలో మరి కొందరు ప్రముఖులు, క్రింబెల్ కాసెం బెన్ బెల్లా, అబ్దుల్ హాఫీద్ బుసూఫ్ బుసూఫ్ వయసు 32 మాత్రమే. అబ్బాస్‌కన్నా ఈయనే యఫ్. యల్. యన్ లో బలం కలవారని అంటారు.

భారత దేశాన్ని పాకిస్తాన్, ఇండియాగా విభజించి నట్లు యూరోపియన్లకు కొన్ని ప్రదేశాలు కేటాయించి రెండు అల్జీరియాలు ఏర్పరచే సూచన కొందరు చేశారు. ఇది ముస్లింలకు నచ్చ దాయకమని వేరే చెప్పనక్కరలేదు. సారవంత మయిన భూములన్నీ యూరోపియన్లకుపోయి వీరి పరిస్థితి మరీ చెడిపోతుంది. ★

* * *


సహారా ఎడారిలో ఒక తెగవారు వింత ఆచారా న్నొకదానిని అనుసరిస్తారు వీరిలో మగవారు మాత్రమే బురఖాలేసుకుంటారు! ఈ బురఖాలు కూడా నీలిరంగువే అయిఉంటాయి. ఈ ఆచారం ఎలా వాడుకలోకి వచ్చిందో ఎవరూ చెప్పలేకుండా ఉన్నారు



హాజ్



బెల్ కాసెం



తల్లి మనసు

(18వ పేజీ తరువాయి)

"గోపి రెడ్డొరింటికాడ బీతానికి పోతే పీడు కొజాలు పడతాట్నా?"

"కాను"

"ఈ కొజా యాణ్ణించి దాపరించిందబ్బా!" ఆలోచనలో తల గోక్కుంటూ అందావిడ.

శంకరంగారు, గోపి అలాగే నిలబడ్డారు. కాస్సేపటికి ఆవిడే అంది.

"గోపీ! బయపడమాకు రేప్పొద్దున బల్లోకి పోదూగానిలే!"

ఆవిడ వెళ్ళిపోయింది శంకరంగారు ఆశ్చర్య పోయ్యారు —ఆవిడ మాటకు కొండంత కొండయ్యను కాదని పిడికెడంత లేని ఈవిడ గోపిని బడికెళ్లమంటే కొండయ్య అగ్గిరాముడై పోడూ? లేకుంటే కొండయ్య కండలు తిరిగిన దండలకంటే ఈవిడ చూపులే బలిష్టమైనవేమో!

"గోపీ మీ అమ్మనుచూస్తే మీనాన్నకు భయమా?" ప్రశ్నించారు శంకరంగారు.

ఎక్కడో చూస్తూ, దిగాలుగా ద్వారబంధానికి నిలబడ్డ గోపీకి నవ్వొచ్చింది

"లేదండి మా నాన్న ప్రతిరోజూ మా అమ్మని చావగొడతాడండి ఆ దెబ్బలు మా అమ్మకు లెక్కే లేదండి నవ్వుతూనే ఉంటుంది" అన్నాడు నవ్వుతూ

* * *

తెల్లవారుజామున కొండయ్య కంఠం విన్న శంకరంగారు దిగ్గున లేచి వీధిలో కొచ్చారు వీధిలో అరుగుమీద గోపీ ఇంకా పడుకొనే ఉన్నాడు. కొండయ్య కొడుకును నిద్ర లేపుతున్నాడు శంకరంగారలాగే వాకిట్లో నిలబడ్డారు

"ఒరేయ్! లెయ్‌రా! లెయ్!"

గోపీ కళ్ళు నులుముకుంటూ నిద్ర లేచాడు. నిట్టూరుస్తూ కొండయ్య అరుగుమీద కూలబడ్డాడు ఎందువల్లనో కెంపుదేరిన అతని కళ్లలో —విషాదచ్ఛాయలు అలుముకున్నాయి.

"ఒరేయ్! రేతిరి నా కొజా సచ్చిపోయింది" అంటున్నాడు కొండయ్య

శంకరంగారు ఆశ్చర్యంతో స్తంభించిపోయ్యారు. గోపీకి నిద్రమత్తు వదిలిపోయింది ఆశ్చర్యంతో కొండయ్యకేసి చూస్తుండిపోయ్యాడు

"రేతిరి పండుకునే ముందు ఈ సేతుల్తోనే నా కొజాకు సెదులేశాను దాంట్లో ఏముందో యేమో తెల్లారి చూసేసరికి సచ్చిపడుంది"

"చదుల్లో ఏమీ ఉండదు నాన్నా" అన్నాడు గోపి

"ఏముందో, ఏం లేదో రుణానుబంధం తెగి పోయింది —సచ్చిపోయింది పోనీ! నువ్వియాల నుంచి బళ్లోకెళ్లి బుద్ధిగా సదువుకో బళ్లో కెళ్లే ముందు గుడిసె కాడికి రా. సద్ది తాగుదూ గానీ నే పోతా." శక్తిలేనివాడిలా కర్ర పొడుచుకుంటూ వెళ్ళిపోయ్యాడు కొండయ్య

తల్లి మనసంటే ఏమిటో ఊహించుకుని తృప్తిగా నిట్టూర్చారు శంకరంగారు. ★

ఐక్‌మన్

(28-వ పేజీ తరువాయి)

ఆష్విట్జ్, డాకా, బెల్‌జెక్, ట్రెబ్లింకా, బూచెన్‌వాల్డ్ మొదలైనచోట్ల నెలకొల్పిన విష వాయు ప్రయోగ కేంద్రాలు ముఖ్యంగా పేర్కొనదగినవి. ఈ కేంద్రాలలో రోజుకు 9 వేల మంది యూదులను వధించేవారు. జర్మనీ ఆక్రమణ క్రిందకు వచ్చిన ఐరోపా దేశాలన్నింటిలోను యూదులను ఖైదీలుగా పట్టుకొని ఎప్పటికప్పుడు ఈ కేంద్రాలకు పంపేవారు. ఇందుకు ఎక్కడెక్కడి మోటారు వాహ్నాలు, రైళ్లు సరిపోయేవి కావు ఈ కార్యక్రమంలో మునిగి తేలుతున్న ఐక్‌మన్ జర్మనీ యుద్ధం చేస్తున్నదన్న విషయం కూడా మర్చిపోయాడు ఒక వంక రష్యామీద దాడి జరుగుతోంది. అక్కడ పోరాటం సాగిస్తున్న జర్మన్ సైన్యాలకు ఆహారం, ఆయుధాలు పంపడానికి రైలు బండ్లు కావలసి వచ్చాయి. అయినా ఐక్‌మన్ తన కార్యక్రమాన్ని ఏమాత్రం తగ్గించుకోలేదు వధించడానికి వీలుకానంత మంది యూదుల తనవద్దకు పంపబడుతున్నారని అష్విట్జ్ విష వాయువు కేంద్రం అధికారి రుడాల్ఫ్‌హెస్ ఐక్‌మన్‌తో మొత్తుకున్నాడు.

1942 మే 29 వ తేదీన ఐక్‌మన్‌పై అధికారి రీన్‌హార్డ్ హెడ్రిక్‌మీద, లిడ్సైస్ గ్రామ సమీపంలో కొందరు చెక్ దేశస్థులు ఒక బాంబు విసిరారు. అతని వెన్నెముక విరిగింది ఆరు రోజులు నరక యాతనపడి అతడు మరణించాడు. ఇందుకు ప్రతీకారంగా లిడ్సైస్ గ్రామంలోని పురుషులందరినీ ఐక్‌మన్ అప్పటికప్పుడే చిత్రవధ చేయించాడు 302 మంది స్త్రీలను, పిల్లలను హత్యా శిబిరాలకు పంపాడు.

ఒకసారి ఐక్‌మన్, హిమ్లర్‌తో కలిసి, మిన్స్క్‌లో పరిస్థితులను పరిశీలించడానికి వెళ్లాడు వీరి రాకను పురస్కరించుకొని అక్కడి నాజీ రహస్యదళం 400 మంది యూదులను నరికి వేసి తన నైపుణ్యం ప్రదర్శించింది. ఐక్‌మన్ నిశ్చలంగా ఉండి చూడగలిగాడుకాని, హిమ్లర్‌కు తల తిరిగి మూర్ఛ వచ్చేంత పని అయింది.

అష్విట్జ్ సైనిక నిర్బంధం నుంచి బ్రతికి బయటపడ్డ కొద్ది మందిలో అబ్రహామ్ బెర్గర్ ఒకరు ఇతడు హంగరీ దేశస్థుడు. 1944 లో ఇతనిని, ఇతని తల్లి దండ్రులను, చెల్లెలిని, తమ్ముణ్ణి నాజీ రహస్య దళం అష్విట్జ్‌కు పంపింది. అది హత్యా శిబిరంఅని అప్పటికింకా హంగరీలో తెలియదు అందుచేత చాకిరీ చేయించడానికి తమను తీసుకు వెడుతున్నారని ఈ కుటుంబీకులు అనుకున్నారు తీరా శిబిరాన్ని సమీపించేసరికి పొగ కనిపించింది దాని వాసన మాంసం కాలుతున్నప్పుడు వచ్చే వాసనవలె ఉండటంతో తమను అక్కడకు ఎందుకు తీసుకువెడుతున్నారో వారికి అర్థం అయింది "శిబిరంలో కాపలాదారులకు ఎవరైనా ఎదురు తిరిగినట్లయితే వారిని బహిరంగంగా ఉరి తీసేవారు లేదా చచ్చే వరకు తన్ని బాయ్‌నెట్లతో పొట్టలో పొడిచి నాలుగు రోడ్లు కలిసేచోట ప్రదర్శించేవారు శిబిరం సంగీత బృందం నాట్యానుకూలమయిన సంగీతం వినిపించేది" అని బెంగర్ చెప్పాడు.

పలాయనం

ఒకవంక ఈ హత్యాకాండ ఇలా సాగిపోతోంది రెండోవంక జర్మనీ అనేక రంగాలలో పరాజయం పొందుతోంది. రష్యన్లు బుడాపెస్టును ముట్టడి వేశారు. ఆ కొద్ది వారాలలో జర్మనీ ఓటమి ఖాయమని తెలిపోయింది ఐక్‌మన్ తన కార్యక్రమాన్ని తీవ్రతరం చేశాడు శత్రువుల చేతులలో పడటం అంటూ సంభవిస్తే విషం తిని మరణిస్తానని తన సహచరులను నమ్మించాడు. "కనీసం ఐరోపాలోనైనా యూదులను తుడిచి వేయ గలిగాం కాబట్టి సంతోషంగా మరణిస్తాను" అని చెప్పాడు.

ఆ సమయం రానే వచ్చింది. కాని ఐక్‌మన్ ఆత్మహత్య చేసుకొనడానికి బదులు ఎడాల్ఫ్ బార్త్ అని మారుపేరు పెట్టుకుని అమెరికా సైనిక దళాలకు లొంగిపోయాడు. శిబిరాలలో అమెరికన్ అధికారులు ఖైదీల నందరినీ తల్యాపరీక్ష చేస్తున్నారు. ఈ పరిస్థితులలో తాను ఫలానా అని ఎక్కడ బయటపడిపోతుందో నని భయపడి, అక్కడనుంచి ఐక్‌మన్ తప్పించుకు పారి పోయాడు. మూడు సంవత్సరాలపాటు ఉత్తర జర్మనీలో అజ్ఞాతవాసం చేసి, స్విట్జర్లాండ్ మీదుగా ఇటలీ చేరుకున్నాడు. అక్కడ కమ్యూనిస్టులనుంచి తప్పించుకు వచ్చిన శరణార్థిగా నాటకం ఆడి, ప్రయాణానుమతి పత్రాలు సంపాదించి అర్జెంటైనాకు చేరుకున్నాడు అప్పటి నుంచి అక్కడే ఉన్నాడు ,గత సంవత్సరం మే నెలలో ఇజ్రేలీ గూఢచారులు ఇతనిని బ్యూనోస్ ఎయిరెస్‌లో పట్టుకొని రహస్యంగా ఇజ్రేల్‌కు చేరవేశారు

విచారణ ఏర్పాట్లు

"యూదు జాతిని అంతమొందించడానికి ప్రయత్నించాడ"ని ఇజ్రేలీ ప్రభుత్వం ఐక్‌మన్‌మీద ఆరోపణ చేసింది. ఇజ్రేలీ అటార్నీ—జనరల్ గిడియాన్ హాస్‌నర్ ప్రభుత్వం తరఫున, పశ్చిమ జర్మనీకి చెందిన డా రాబర్ట్ సర్వేటియస్ ఐక్‌మన్ తరఫున వాదిస్తున్నారు. ఇలాంటి నేరాలకు ఇజ్రేలీ శాసనాన్ని అనుసరించి మరణశిక్ష విధించవచ్చు.

ఐక్‌మన్‌ను ఇజ్రేలీ గూఢచారులు రహస్యంగా ఇజ్రేల్ చేర్చడాన్ని గూర్చి, ఈ విచారణ గూర్చి న్యాయశాస్త్రవేత్తలు విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఐక్‌మన్ ఈ నేరాలు చేసినప్పుడు ఇజ్రేల్ ఏర్పడి ఉండక పోవటం చేత అంతర్జాతీయ న్యాయశాస్త్రం ప్రకారం యితనిని విచారించే అధికారం ఇజ్రేల్‌కు లేదని కొందరి వాదం. ఈ వాదోపవాదాల మాట ఎలా ఉన్నా ఐక్‌మన్ నేరాలు ఒక్కటొక్కటే న్యాయస్థానంలో బయటపడుతుంటే ఈనాటి జర్మన్లు అవమానంతో తల వంచుకోవలసి వస్తుందని పశ్చిమ జర్మనీ ప్రధాని అడనోవర్ చెప్పిన మాటలు యదార్థం. ఈ పైశాచిక కృత్యాలకు ఒడిగట్టిన నాజీనాయకులలో ఐక్‌మన్ ప్రముఖుడైనా ఎందరో అతనితో సహకరించారు వీరితోనే భారత దేశం విముక్తికోసం నేతాజీ సుభాస్‌చంద్రబోస్ వంటి నాయకులు చేతులు కలిపారంటే ఆశ్చర్యం కలుగక మానదు! ★



వనితా వాణి

మీవాళ్లేం పెట్టారు?

"మీవాళ్లేం పెట్టారు?" వ్యాసంనాకు చాలా నచ్చింది. రచయిత్రి వ్రాసినట్లే మన స్త్రీ జీవితాలు సుఖంగా సాగాలంటే మన మనస్తత్వాలు మారాలి. ప్రతిస్త్రీ తనూ ఒకప్పుడు క్రొత్తకోడలేనన్న సంగతి గుర్తించి (క్రొత్త) కోడళ్ళ కష్టాలను కనిపెట్టి సానుభూతితో ప్రవర్తించాలి. "వసంత" గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీమతి పి. యస్. యస్ రాజశ్రీ నారాయణరావు (నెల్లూరు)

* * *

శ్రీమతి వసంతగారు వ్రాసిన మీవాళ్లేంపెట్టారు? అన్న వ్యాసము చాలా బాగుంది. క్రొత్త కోడలు కాపరానికి వచ్చిందనగానే అమ్మలక్కలువేసే మొదటి ప్రశ్న మీ వాళ్లేంపెట్టారు? అని. ఇద్దరు ఆడపిల్లలకు పెళ్లిళ్ళు చేసి వారిని కాపరాలకు పంపే సరికి ఎంతలాటి సంసారాలయినా చితికిపోతాయి. అయినా సూటీపోటీ మాటలను వినవలసి వస్తుంది ఇక ఇంట్లో ముసలివాళ్లూ ఉంటే మరీను ఒరేయ్ అమ్మాయికి చీర సారె పెట్టవద్దూ?" అని అమ్మాయికి నెల తప్పిందిట, పురిటికి తీసుకురారా? అని గృహ యజమానిని పీక్కుతింటారు కట్నము ఇచ్చి పెళ్లి చేసిన—యజమానికి ఇటువంటివి గుండెల మీద కుంపటిలా ఉంటాయి. చీర, సారె నెల తప్పితే గాజులు పెట్టించడము, పురిటిఖర్చు, బారసాల ఖర్చు ఇవి పెట్టవలసిందే పెట్టకూడదని కాదు. కాని మరీ అంత తాహతు లేకపోతే మాట్లాడ కుండా ఊరుకోడము మంచిది రచయిత్రికి, పత్రికకు నా అభినందనలు

పేరి భానుమతిశాస్త్రి (చక్రధరపూర్)

* * *

"మీవాళ్లేంపెట్టారు"అనే వ్యాసం చాలా బాగుంది. వసంతగారు వ్రాసినట్లే చాలామంది ఆడపిల్లలు సారె తెచ్చుకోవటంలో యిటు పుట్టింటికి, అటు అత్తగారి మాటలకు మధ్య నలుగుతారు ఎక్కువగా యిటువంటి సంఘటనలు మధ్య తరగతి ఆడ పడుచులు ఎదుర్కోనవలసి వస్తుంది

రచయిత్రికి నా అభివందనములు

వాళ్ళ సౌభాగ్యం (ఖమ్మంమెట్టు)

* * *

సి. అన్నపూర్ణగారి 'సన్నిహిత బంధు వర్గంలో వివాహాలు' అన్న వ్యాసం నన్నెంతో ఆకర్షించింది. వారు చెప్పినట్లు మన పిల్లల మనస్తత్వాన్ని అర్థం చేసుకోవడము ఎంతో ముఖ్యమైన విషయం—రెండవ విషయం, మన పిల్లల ఇష్టాయిష్టము లను తెల్సుకోనిగాని మనము పెండ్లి చేయరాదు. అను సరి ఈ రెండు విషయాలనేకాక, వారు యింకా చాలా విషయాలను ప్రస్తావించారు కాని నా ఉద్దేశ్యములో యీ రెండు అంశాలను గుర్తిస్తే మిగతావి వాటంతటవే పరిష్కరించబడతాయి. సన్నిహిత బంధువర్గంలో వివాహాలే శ్రేయస్కరం. పెండ్లికూతురు తరఫువారికి పెండ్లి కొడుకు పుట్టు పూర్వోత్తరాలు, నడత, మంచితనం మొదలైనవన్నీ తెలిసి ఉంటాయి అలాగే పెండ్లి కొడుకు తరఫు వారికి కూడా.

ఎ. ఎస్. ఆర్ (విశాఖ—4)

* * *

సి. అన్నపూర్ణగారు వ్రాసిన సన్నిహిత బంధు వర్గములో వివాహాలు నా మనసుకు చాలా బాగుగా నచ్చినది బంధు వర్గములో వివాహ మాడినపుడు కలిగెడు ప్రేమ అనురాగాలను గురించి చాలా విశదముగా తెలిపినారు.

జానకి రాజేశ్వరి (మద్రాసు—20)

* * *

అనుభవించేవారు

శ్రీమతి రాజ్యలక్ష్మిగారి వ్యాసం నాకు ఆశ్చర్యం కలిగించింది. చుట్టాలు ఇంటికివచ్చి ప్రాణాలు తీస్తే త్వరగా దయ చెయ్యమని అడగాలి కాని పత్రికలలో వ్యాసాలు వ్రాసినంత మాత్రాన వాళ్ల మనసులు మారుతాయా? ఖర్చు తగ్గించుకోవాలని కదా ఇటువంటివారు వచ్చి తమ 'చుట్టాల' ఇళ్ళలో చేస్తారు? కేవలం తమ రచనా నైపుణ్యాన్ని చూపించేందుకు ఈ వ్యాసం వ్రాసినట్లుంది

ఈ. గజలక్ష్మి (రామాపురం)

* * *

'అనుభవించేవారు' వ్యాసం చాలా బాగుంది శ్రీమతి రాజ్యలక్ష్మిగారు చెప్పినట్లు ఈకాలంలో దేవుళ్లకి ఆతిథ్యమివ్వలేకుండా ఉన్నాం! ఇక అతిథి దేవుళ్ళ సంగతి వేరే చెప్పాలా?

కె కామకోటి (జయపూర్)

పేరు పిలిచే తప్పా

భర్త పేరు పిలిచే తప్పా అన్న విషయంపై శ్రీమతి ప్రభంజనరావుగారి ప్రశ్నకు శ్రీమతి వి. సావిత్రి హైదరాబాద్ గారు యిచ్చిన సమాధానం 3—5—61 నాటి పత్రికలో ప్రచురించబడింది. భర్త పేరు పిలిచే భర్తకు ఆయుః క్షీణమని పెద్దలు చెప్తారని వారు వ్రాశారు. ఆ విషయానికి సమాధానంగా క్రింది ప్రమాణం తెల్పుకోరిక

శ్లో. ఆత్మనామ గురోర్నామ, నామాతి కృపణస్యచ ఆయుష్కామో నగృహ్ణీయాత్ జ్యేష్ఠాపత్య కళత్రయోః

భావం :—తన పేరు, గురువు పేరు, పీనుని పేరు, పెద్ద కుమారుని పేరు, భార్య పేరు ఆయువును కోరు వారు చెప్పరాదు. అంతేకాని భర్త పేరు చెప్పరాదన్న లేదు కాని స్త్రీలకు సిగ్గు భూషణం కనుక వారు తమ భర్తల పేర్లు చెప్పటానికి సాహసించేవారు కారు అంతేకాని దీనికి వేరే ఆధారం కనుపించదు. భార్య పేరు భర్త ఇతరులతో చెప్పరాదని ధర్మం శాసించింది. అంతేకాని భర్త పేరు చెప్పటానికి అభ్యంతరం లేదని, కాని లజ్జా విభూషితలగులల నలు పలుకరు. "మహాజనో యేనగతః సపంథాః" అను దానికి అనుసరణీయంగా పూర్వీకుల ఆచారమే నేటికి నడుస్తోంది ఈ విషయంలో శ్రీమతి ప్రభంజనంరావుగారి దోషం కనుపించదు

శ్రీ అరవల్లి (పాలకొల్లు)

* * *

'వసంత'గారు వ్రాసిన వ్యాసం బాగానే ఉందికాని వస్తువుని కొంచెం అనవసరంగా పెంచినట్లు తోస్తుంది ఏమీ తోచక ఏవేవో ప్రశ్నలు వేస్తారు. సందర్భాన్నిబట్టి—వాళ్ల మనస్తత్వాలనుబట్టి—పెట్టిన కానుకలను గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారు విన్నవారికి బాధ కలిగించవచ్చు. అంతమాత్రాన దీనిపైన ఇంత పెద్ద వ్యాసం అవసరమా అనే సందేహం కలగక మానటంలేదు. ఇంకా కొన్ని ఉదాహరణలు ఇచ్చినా చదవటానికి బావుండేది.

బి. సీతాలక్ష్మి (కడప)

* * *

'ఆడవారూ-ఐకమత్యం'

ఆడవారందరూ కలిసి మగవారికి ప్రతిగా ఐకమత్యం చూపాలనేవాదం చిత్రంగా ఉంది. స్త్రీలంతా ఒకరై ఏం చెయ్యాలని రచయిత్రి అభిప్రాయం? ఏదో ఒక సంస్కరణ కావలసి వచ్చినప్పుడు దానికి కృషి చెయ్యాలిగాని రాజకీయ పక్షాలు ప్రచారంచేసినట్లు 'ఐక్యమత్యం' 'ఐకమత్యం' అని వ్యాసాలు రాయడం నాకు నచ్చలేదు

కె. భానుమతి (బరంపురం)

★

సాందీపనిపర్వం - 15

పినాకపాణి దాపలిదెస శైలతన్య ఉన్నది. వైశ్రవణుని మేల్కొన్న చూపులు ఆమెయందు తగులుకొన్నవి. వైశ్రవణుడు ఆమెను చూచి ఇట్లా అనుకున్నాడు : ఈ యువతి ఎవ్వరు ? పదునారేండ్ల బాలిక వలె ఉన్నది. మత్త చకోర నేత్రములు [illegible] కన్నులతో, ఉత్పలదళ కోమలాంగ [illegible] [illegible] గాత్రంతో, [illegible] కనకాంగ [illegible] కనక బహురత్న విభూషణోజ్జ్వల, ఈమె ఒప్పుతున్నది. ఈమె ఎవ్వరు ? [illegible] కారులయిన, వక్షోజములయిన, మెరుగారు క్రొత్త [illegible] చేత గ్రుచ్చబడిన హారమును ధరించి, చేతులలో హేమరత్న కర్ణికలు [illegible], [illegible] [illegible] [illegible] ప్రకటితం చేయగా, మందహాసితో [illegible] నా స్వామిని [illegible]! ఈమె [illegible] [illegible] అయివుంటుంది. [illegible] సౌభాగ్య జన్మభూమి అయివుంటుంది. [illegible] ఏమి చేయుట. [illegible] మూర్తి [illegible] సుకుమారములు [illegible] [illegible] ! ఆమె ఎంత [illegible] లేనిది ? భుజంగాభరణుడ్ని, ఫాలలోచనుడ్ని, భుజం ఒరయుచున్నట్లుగా నిలబడుతున్నది! నేను ఇంత తపస్సు చేసినానే ! నా కన్నుకు [illegible] ఈమె ఏమి చేసింది ! శివా ! పరమేశ్వర ! నిన్ను నాకన్నను అగ్గలంగా ఈ బింబఫలపాటలాధరను మన్నిస్తున్నావు. అది మేలా ? బాలేందుశేఖరుని కృపను కాంచిన ఈ రాజకీరవాణి భాగ్యమే భాగ్యము" వాని ఆలోచనవలెనే వాని చూపు గూడ నిల్చిన చోట నిల్వడంలేదు. సవతిని చూచే ప్రౌఢయోషకు పోలె, వైశ్రవణుడు, క్రీగంట నీరసం అవహించగా, [illegible] [illegible] [illegible], [illegible] [illegible], [illegible] [illegible] చూచినాడు. వానికి ఆ యింతి [illegible] కృతాంతభంజనుడు కృత్యవంచకము [illegible] లేదని అర్థము కాలేదు. పంచబాణవిరోధిని ఎప్పటి [illegible] చంద్రశేఖరుని విడిచి ఉండదో, ఆమె ఈమెయని వానికి అవగతము కాలేదు. పరమశివునకు ఇచ్ఛా క్రియా జ్ఞాన శక్తి [illegible], ఆమె ఈమెయని వైశ్రవణుడు తెలియలేక పోయినాడు. ఆమె భవుని తనువులో అర్ధభాగమ్ము కైకొన్నది. ఆమె [illegible] [illegible]; ఆమె [illegible]. ఆమె [illegible] వైశ్రవణుడు ఆమెను ఎరుగలేకపోయినాడు. దురాత్ముడై అహంకృతిచేత ఆమెను పూజించినాడు. బహుభంగులైన వికారములచేత ఆరాధించినాడు. తల్లికి వానిని చూడగా నవ్వును వచ్చినది; ఈరసమును కల్గినది. ఆమె భగవంతునితో అన్నది:

"ప్రభూ ! వీడు ఎవ్వడీ దురాత్ముడు ? నీయెడుంటు ఈ అనల్పమిదం ఏమిటి ? ఆంగికములచేత మాటిమాటికి నన్ను కనుగొంటున్నాడు. బహుభంగులైన వికారములు ప్రదర్శిస్తున్నాడు. వీనిలోపల తరతరం అబద్ధమేగాని, నిజము లేదు వలె ఉంది స్వామి ! వీనికి ఈ చనువు ఎవ్వరు యిచ్చారు అభవ ! ఇది అంతా నీ కృపపెంపు అనుకుంటాను ఆర్యపుత్ర ! వీడు నా రూపాన్ని చూచి మదిలో [illegible]. ఇందుకు కారణం కనుపించదే ! ఇది ఏమిటో తెలుసు [illegible] కుంటా విచారించవలసి ఉంది."

ఇందుధరుడు మందస్మితసుందరవదనార విందుడైనాడు. ధరాధరపుత్రికి ఇట్లా అన్నాడు :

"శివా ! పార్వతీ ! శివా ! ధర్మపత్నీ ! నీవియుండా నీవు ఎక్కువ తలుస్తున్నావు. వీడు నీకు పుత్రుడు. వీడు వైశ్రవణుడు మనకు కూర్చిన భక్తుడు. నీకు కుమారస్వామి యెట్లో, విఘ్నేశ్వరుడు యెట్లో వీడును అట్లే. మరి పుత్రులు ఉన్నారంటే, వారు బహుభంగుల దౌర్జన్యాలు ఆచరిస్తూ ఉంటారు. తల్లులు అప్పుడు వారియందు కినుక వహిస్తారా ? అసలు యిందులో కీడు ఏమిటో గ్రహించావా ! భక్తులైన పుత్రులు ఏమిచేసినా భావములోని మంచి దేవతావలంబనపరభావముకై జరుగుతూ ఉంటాయి. మరి వీడు సామాన్యుడా ! ఈ అవి ముక్తంతో, ఈ మన ఆనందకాననంతో, కాశికా క్షేత్రంలో అనేక సంవత్సరములు తపస్సుచేసినాడు. నీవు ఆశ్చర్యపడుతున్నావు. వీనిని కరుణా



చిత్రకారుడు: ఎస్. జయదేవ్ బాబు (విజయవాడ)


దృష్టితో చూడవలయును సుమా! నేను యిప్పుడు వీనికి వరం యిస్తాను. నీవుగూడా ఒక వరాన్ని వీనికి ప్రసాదించు. భక్తులదగ్గర నీకును వాకును, భేదాన్ని ఆవిష్కరింపవచ్చునటే! ముద్దు లాల! ఓయి! యాజ్ఞదత్తి! ఓయి! వైశ్రవణ! నీకు నేను యక్షకిన్నర గుహ్యక లోకాధిపత్యం ఇస్తున్నాను. వాతో సఖ్యం ఇస్తున్నాను.


హరివంశము

ఉత్తరదిశకు నిన్ను అధిపుణ్ణి చేస్తున్నాను ...."

"అవును! అవును! అన్నీ చేస్తున్నారు. ఓయి వైశ్రవణ! నేను నిన్ను కుబేరుణ్ణి, చేస్తున్నాను. నీ ఎడమకన్ను ఉన్నదే, అది గ్రుడ్డిగని గవ్వనుపోలి, ఉగ్రరూతలూగుతూ ఉంటుంది

గాక! కుడి ఉన్నదే, అది తారగోళం వల్లనైతే ఒందులోచనముతో ఒరనూ ఉంటుందిగాక. మరి పరమేశ్వరుడు నీకు వరములు యిచ్చినారు గదా! అవి అట్లాగే చెల్లుబడి అవుతాయి గాక! నీవు నా ఒప్పిదమునకు అనూయచేసినావు. అందు చేతనే నీకు కుబేరుడు అన్న అభిదను ఏర్పాటు చేశాను. నీవు పాలించే దిక్కు అందుచేత కౌబేర





పెద్ద కొట్టు అందరికద్దు ఆడించును.

కీర్తి పేరు పొందుతుంది."

వైశ్రవణునికి ఇది అంతయు ఆశ్చర్యమై పోయినది. తాను అడుగకయే తల్లియు, తండ్రియు ఇన్ని వరములను ప్రసాదించినారు. అహో! అవి ఏమి వరములు! తల్లీ! నన్ను నీవు ఏమి చేసినావు! నేను ఇక కుబేరుడనా! అతనికి ఏమి పాలుపోలేదు తాను లంకను వదలి, లంక వంటి పట్టణమును కోరి తపస్సుచేసినాడు. మరి తనకు విశ్వేశ్వరదంపతులు ఇచ్చిన వరములేమి! వైశ్రవణుడు ప్రకాశముగా భగవంతునితో అని నాడు: "తండ్రీ! నేను లంకనుండి వెడలగొట్టబడినాను. నాకు మరియొక పట్టణము కావలయును. మరి నీవు నాకు అట్టి వరమును ప్రసాదించలేదే!"

పార్వతి నవ్వినది. "ఓయి! వైశ్రవణ! ఈ ఆనందకాననం ఇట్లా అడివినిపోలి ఎంతకాలం ఉంటుంది. నీవు ఇక్కడ ఒక పట్టణం కట్టు! ఏమి స్వామి! తమరు ఏమి సెలవిప్పిస్తారు."

భగవంతుడు అన్నాడు: "కుబేరా! కైలాస ద్వార వాటమునుపోని పట్టణాన్ని నీవు యక్షాధిపతోక రాజధానిని నిర్మించుకో."

రామ! కృష్ణా! కుబేరుడు అప్పుడు విశ్వకర్మను ప్రార్థించి అతనిచేత కాశికాపట్టణాన్ని ర్మింపజేసినాడు. తాను అలకాపట్టణాన్ని రాజధానిగా నిర్మించుకున్నాడు. ఇది కాశీనగర వృత్తాంతము

అక్కడ కుబేరుడు విశ్వేశ్వరశ్రీ మన్మహాదేవుని దక్షిణభాగంలో కుబేరేశ్వరస్థానంలో కుబేరేశ్వరలింగాన్ని స్థాపించినాడు. మరియు సకలదేవతలును కాశిలో తమతమ పేరుల మీదుగా శివలింగములను నెలకొల్పినారు. సకల దేవతలు కాశిలో నివసిస్తూ ఉంటారు. తండ్రీ! కాశి ఉన్నదే, అది సిద్ధ సంసేవితమును, సర్వసిద్ధికరమును. అది సకలతీర్థములకు రాజు

—హారీతశివశర్మ



చిన్నారిపాప ముస్తాబు

ఫొటో: శ్రీ ఎ. వి. రామమూర్తి (మయూరం)

న్యూఢిల్లీ లేఖ

(11-వ పేజీ తరువాయి)

లకు, కొత్త ఢిల్లీ మురికిపేటల్లో వారికి ఎలాంటి సావత్యం ఉంది? ఏదో ప్రచారం కోసం తప్పితే ఈ పెద్దవాళ్లెవరు సాధారణంగా ఆ మురికిపేటల జోలికే పోరు.

మురికి ప్రదేశాల సమస్య పరిష్కారానికి ఇప్పు డనుసరిస్తున్న విధానం పూర్తిగా తప్పు. మొదటి విషయం. ఒకమాత్రంగా బలం ఉపయోగిస్తేనే తప్ప మురుగు సమస్య పరిష్కారం కాదు. ఢిల్లీ నగరంలో ఎక్కడ పడితే అక్కడ ప్రత్యక్షమయ్యే మురికివాడలు తొలగించాలి. చైనా రాయబార కార్యాలయం ముందు గల 1 ఎకరం ఒక మురికిపేట ఉంది అందాకా ఎందుకు, మన పారిశుద్ధ్య ప్రమాణాలు నానాటికి తీసికట్టైయ్యేంతగా ఉన్న మెతకతనానికి మన్ని మనం అభినందించుకోవాలేమో గూడా. రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా, లిట్టన్ రోడ్డులో ఉన్న ఫరిద్కోట భవనంలాంటి దివ్యసుందర మందిరాలు ఈ విషయానికి సాక్ష్యాలుగా ఉన్నాయి. రోజురోజు కొత్తకొత్త మార్గాల్లో రిజర్వుబ్యాంకు భవనం అతికశ్మలంగా తయారవుతోంది. ఒకనాటి మహా రాజభవనం, ఫరీద్‌కోట మందిరానికి పట్టిన దుర్గతి చెప్పనక్కరలేదు. అమూల్యమైన ఎల్రక్ట్రిక్ ఫిట్టింగులు అమాంతం కనబడకుండా పోయాయి. అయితేనేం, ప్రభుత్వ ఆస్తి సంరక్షణకు అదనపు ఛీఫ్ ఇంజనీయరు అధ్వర్యంలో ఒక పెద్ద మొత్తం సిబ్బందిని మన దేశం పోషిస్తున్నదిగా.

అసలీ గొడవంతా ప్రధానమంత్రి పేరు ప్రస్తావించటంతో కదిలింది. ఐదేళ్ల క్రిందట అనగా 1956, ఏప్రిల్ నెలలో ఆయన ఈ మురికి వాడలు తనిఖీచేసి ఈ క్రింది విషయాల్ని వెల్లడించారు:

కొన్నాళ్ల క్రిందట నేను ఈ మురికివాడలు చూశాను. నాకు కన్పించిన విషయాలు దిగ్భ్రమ కలిగించాయి. ఈ సమస్యను పరిష్కరించటం మన విధ్యుక్తధర్మమనే అనుకుంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించటానికి నిధులు అవసర మనేది ఒక ముఖ్యమైన విషయం. అయితే భారీ ఎత్తున ఖర్చుపెట్టకుండానే ఈ సమస్యను పరిష్కరించ వచ్చుని నా ఉద్దేశ్యం. నేను చూసిన మురికి వాడల్లో, గుడిసెల చుట్టుపక్క చాలా ఖాళీ స్థలం ఉంది. ఆ ఖాళీ స్థలం చాలా అసహ్యంగా ఉంది కూడా. అయితే అంత పెద్ద విశాల ప్రదేశంలో రెండంతస్తుల భవనాల్లాంటివి నిర్మించి, మధ్యలో పార్కులాంటివి ఏర్పాటుచేసే అవకాశం ఉంది. ఈ పద్ధతివల్ల ఇదివరకున్న ప్రజలు ఎక్కువ చోటు లభించటమే గాక పార్కు లాంటివి కూడా అదనంగా ఏర్పడతాయి. ఈ ప్రదేశాల కోసం మనం ఎక్కువ ధనం ఖర్చు పెట్టక్కర్లేదు. మన రాజ్యాంగాన్ననుసరించి, ఈ మురికి వాడలకు ప్రతిఫలం చెల్లించాల్సిన అవసర మేమీ లేదు."

"ఈ మురికివాడలు మూడు రకాలుగా ఉన్నాయి. (1) కాందిశీక ఆస్తి సంరక్షణాధికారి అజమాయిషీ క్రింద ఉన్నవి. (2) ఢిల్లీ నగరాభివృద్ధి మండలి అధీనంలోవి. (3) ప్రయివేటు వ్యక్తులకు చెందినవి."

"సంరక్షణాధికారి అధీనంలో ఉన్న ఆస్తిని ఎవ్వరికి అమ్మరాదని, అభివృద్ధి పథకాల్లాంటి వాటి కోసం ప్రభుత్వమే భుక్తం చేసుకోవాలని ప్రభుత్వం ఎప్పుడో నిర్ణయించినట్లు జ్ఞాపకం. అందువల్ల గృహాలు ఖాళీ చేసేవారికి తగిన రేటు ప్రకారం తప్పితే పెద్ద పెద్ద మొత్తాలు ప్రతిఫలంగా యివ్వట మనేది జరగకూడదు.

"ఇంక నగరాభివృద్ధి మండలి క్రింది ప్రాంతాల విషయం: ఇవి ఇదివరకే ప్రభుత్వం క్రింద ఉన్నవి గనుక సాధారణ సిద్ధాంతాలు దృష్టిలో ఉంచుకొని వీటి విషయం పరిష్కరించగలం

ఈ విషయంలో మాత్రం సానుభూతిదృష్టి నుంచి ఇదివరకు చేస్తున్నట్లుగా లాభసాటి అంచనాలు వేసుకోకూడదు"

ప్రయివేటు వ్యక్తుల క్రింద ఉన్న మురికి కూపాలను ప్రభుత్వం స్వాధీనపరచుకొని క్రమంగా పరిశీలించాల్సి ఉంటుంది."


"ఈ పథకం సక్రమంగా త్వరలోనే ప్రారంభ మవుతుందని అనుకుంటున్నాను. ఏదో కొంత భాగం మాత్రమే చేపట్టినా ఈ పథకం నిజంగా సత్వరం అనుసరణీయం. ఇంక జరిగే ఏవిధమైన ఆలస్యం కూడా నిరాశా, నిస్పృహలకు కారణం కావచ్చు. అందువల్ల సత్వరం కార్యక్రమం కొన సాగేందుకని ఈ మురికివాడలలో ఇప్పుడు కొన్నిటి లోటె మాత్రమే ప్రారంభిస్తున్నాం. ఈ పథకంలో ఈ వాడలు చాలవరకు శుభ్రపరచటం, లేకపోతే వాటిని పూర్తిగా నిర్మూలించి ఖాళీ స్థలాలలో కొత్త భవనాలు నిర్మించటం, ఉన్నాయి. ఇందుకుగాను తొందరగా పని తెమిలిపోయే దారి ఐను ఎంచుకోవాలి."

"ఈ ఇళ్లలో నుంచి ఒక్క సారిగా జనాన్ని బయటకు నెట్టటానికి వీలులేదని గ్రహించాలి. కొత్త ఇళ్లు కట్టేలోపల వీరికి వేరే వసతి సౌకర్యం చూపించాలి."

"ఇవన్నీ ఇట్లా ఉంచి ఇప్పుడీ మురికివాడలలో ఉంటున్నవా రందరికి మురుగునీటి పారుదల, పాయిఖానా సౌకర్యాల్లాంటివి సత్వరం ఏర్పాటు చేయాల్సి ఉంది. 200 కత్రాల వరకు బాగు చేయటానికి ఢిల్లీ పురపాలక సంఘం తగిన పథకాలు సిద్ధం చేసినట్లు కూడా తెలిసింది. ఈ పథకం అమలుకు సుమారు రు. 7 లక్షలు అవుతుందని కూడా వారివల్ల తెలిసింది. ఈ పథకం క్రింద, పురపాలక సంఘాధికార్లు రు. 160000 గ్రాంటుగాను, రు. 5 లక్షలు అప్పుగాను ఇవ్వమని అర్థించారు ఈ ధనం వారికి లభ్యమైన వెంటనే వారు పని ప్రారంభిస్తారు. మురికివాడ నిర్మూలనా సక్మెటైన వ్యక్తుల నుండి, భారతసేవక సమాజ్ నుండి, పురపాలకాధికార్లకు సహాయం లభిస్తుంది.

"ఈ వాడలలో నివసించేవారు కొంతమంది, ప్రస్తుత యజమానుల నుంచి ప్రభుత్వం స్థలం స్వాధీన పర్చుకుంటే, తాము సహకార సంఘాలుగా ఏర్పడి స్వయంగా గృహాలు నిర్మించుకోగలమని నాతో చెప్పారు. వారు ఈ పని తక్షణం చేయటానికి కూడా సంసిద్ధులుగా ఉన్నారు."

"కరోల్ బాగ్‌లో ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించుకొని కట్టుకొన్న ఇళ్ళు కూడా ఉన్నై. ఇవి చాలా అసహ్యంగా ఉన్నాయి. కొందరు అధికారులు ఈ ఇళ్ల నుంచి జనాన్ని బయటకి పంపి వేశారు ఈ సంఘటన ఈ లోజాన ఒక ప్రాంతంలో జరిగినట్లు, పోలీసులు కూడా రావల్సిన పరిస్థితి ఏర్పడ్డట్టు నాకు తెలిసింది. ఈ స్థితిలోనే పోలీసులు జోక్యం కల్గించుకోటం నాకు అంగీకార్యం కాదు. ఈ సమస్య పట్ల మనం మానవత్వంతోనే వ్యవహరించాల్సి ఉంటుంది. ఈ ప్రజల్లో చాలామంది, తమకు ఋణాలు ఋక్కై తామే



న్యూఢిల్లీ లేఖ

"నేను చూచిన ప్రదేశాల్లో కాదం షరీఫ్ కూడా ఒకటనుకుంటాను. ఈ ప్రాంతంలో పని చేసేందుకు భారతసేవక సమాజ్ నిశ్చయించింది. కానీ, అంతో ఇంతో పి. డబ్ల్యు. డి శాఖ, ఆరోగ్య మంత్రిత్వ శాఖల సహకారం లభించకపోతే ఈపని సాగదనుకుంటా. ఈ ప్రాంతంలోని మురికి పేటలు తొలగించి దీన్ని అందమైన కాలనీగా రూపొందించటం తేలికేనని తెలిసింది."

ఈ మురికివాడల సంగతటుంచుదాం. వీటితో పాటుగా న్యూఢిల్లీలో గృహనిర్మాణ కార్మికుల తాత్కాలిక గృహాలు కూడా కొన్ని ఉన్నై. వారి పరిస్థితి చాలా దారుణంగా ఉంది. నా ఉద్దేశ్యం వారిని కంట్రాక్టర్లు నిర్దయగా చూచారనే. కార్మిక సౌకర్యాలకోసం కంట్రాక్టర్లకు 10% ధనం కూడా ఇచ్చినట్లు తెలిసింది అయితే ఈ ధనం వారు వినియోగించలేదని నాకు తెలుసు. తమ కంట్రాక్టులో భాగంగా, తమ కూలీలకు తాత్కాలిక వసతి సౌకర్యాలు చూపించాల్సిందిగా వారిని (కంట్రాక్టర్లను) అడగాలి కేవలం 10% ధనం వారికి ఇచ్చినందువల్ల ఒరిగేదేం లేదు చాలా దేశాల్లో ఇది వారి కంట్రాక్టులో భాగం. వారు చక్కని సౌకర్యాలు కార్మికులకు కల్పించారు కూడా. ప్రస్తుతం న్యూఢిల్లీ కార్మికవాడల్లో వేలకువేలు నివసిస్తున్నా పాయిఖానాలు, నీటి సౌకర్యాల విషయంలో జరిగిన అభివృద్ధి చాలా తక్కువ. చాలా ఏళ్లుగా ఈ జనం ఇక్కడ నివసిస్తున్నారు. నిర్మాణం జరిగే కాలంలో కూడా ఇంకా అక్కడే నివసించేట్లున్నారు. అందువల్ల కొన్ని ప్రత్యేక సదుపాయాలు కలిగించాల్సి ఉంది ఏదైనా అద్దె వేస్తే సంతోషంగా చెల్లించటానికి ఇక్కడ స్త్రీ పురుషులు సంసిద్ధులనే నా నమ్మకం."

"ఈ విషయంలో ఏదో కొంత జరగాల్సి ఉందనే ఆశ ఢిల్లీ పౌరుల్లో కనిపిస్తున్నందున ఈ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉందని అభిప్రాయపడుతున్నాను. ఈ ప్రకటన కాపీలను (1) ఆరోగ్యశాఖ మంత్రికి, (2) డబ్ల్యు. హెచ్ & ఎస్. శాఖ మంత్రికి, (3) పునరావాస మంత్రికి, (4) ఢిల్లీ ముఖ్య మంత్రికి (5) ఢిల్లీ చీఫ్ కమీషనరుకు, ఢిల్లీ రాష్ట్ర మంత్రి శ్రీ బ్రహ్మప్రకాశ్‌కు, నగరాభివృద్ధి మండలి, ఢిల్లీ పురపాలక సంఘాల అధ్యక్షులకు, కొత్తఢిల్లీ పురపాలక సంఘ అధ్యక్షులకు, భారత సేవక సమాజ్ కార్యదర్శికి పంపుతున్నాను."

"ఈ విషయం చర్చించేందుకు పై వ్యక్తుల సమావేశం జరపాల్సిందిగా సలహా యిస్తున్నాను. ఈలోగా కొన్ని ఖచ్చితమైన పథకాలు తీసుకోవచ్చు."

1956 కన్న ఇప్పుడు పరిస్థితి మరీ దరిద్రంగా తయారైంది గనుక, మురికిపేటలు ఇదివరకు కన్న ఇంకా ఎక్కువైనై గనుక ప్రధాన మంత్రి విభ్రమం కూడా ఎక్కువ కావచ్చు. అతలు భారత దేశానికి ప్రజాస్వామ్యం ఏమగ జరువని బుజా వవటం శోచనీయం కాదూ ? ★



మద్రాసురాష్ట్రసంగీతనాటకసంఘం స్వర్ణపతకం పొందిన ఉత్తమ నటీమణి పసుపులేటి కన్నాంబ.

<u>సినిమా:</u>

కళాతపస్విని కన్నాంబకు కాంచన పతకం

ఆంధ్రుల అభిమాన నటీమణి శ్రీమతి పసుపులేటి కన్నాంబకు అత్యుత్తమనటీమణిగా బంగారు పతకం, ప్రశంసాపత్రం లభించాయి. మద్రాసు సంగీత నాటక సంఘం పక్షాన మద్రాసు గవర్నరు శ్రీవిష్ణురామ్ మేధీ ఈ పతకాన్ని రసికరంజనీసభ భవనంలో జరిగిన సన్మానోత్సవంలో అందజేశారు.

నటనలో నిగ్రహాన్ని చూపగల నేర్పు ఓర్పు గల్గిన నటీమణి శ్రీమతి కన్నాంబకు ఇలాంటి బహుమానాలు రావటంలో విశేషం లేదుగాని, తమ ఆడపడచుకు ఈ బహుమతి లభించినందులకు ఆంధ్రులు నిజంగా గర్వించదగ్గ విషయం.

తనకు లభ్యమైన పాత్రను సక్రమంగా ఒడుదుడుకులు లేకుండా నిర్వహించుకుపోగల సామర్థ్యం శ్రీమతి కన్నాంబకుంది. చూచేవారికి గౌరవ భావం కలిగించే నిండైన విగ్రహం, విగ్రహానికి తగ్గ నటనా కౌశలం, తోటి నటకులకు తోడ్పాటునిచ్చే సౌమ్యస్వభావం, కళాత్మక హృదయం ఆమెకున్నందువల్లనే ఆమెతో వివిధచిత్రాల్లో నటించిన నటులు సైతం ఇటీవల సన్మాన సభలో పాల్గొని ప్రశంసించారు.

రసికరంజనీ సభలో జరిగిన సన్మానసభలో శ్రీమతి కన్నాంబ అస్వస్థత కారణంగాను, ఆమె భర్త శ్రీనాగభూషణం కారణాంతరాలవల్లను పాల్గొనలేకపోయారు అందువల్ల గవర్నరు శ్రీ మేధి, శ్రీమతి కన్నాంబ ప్రతినిధికి కాంచన పతకం, ప్రశంసాపత్రం అందచేశారు

ఈ సభలో శ్రీమతి కన్నాంబను ప్రశంసిస్తూ శ్రీయుతులు యం. జి. రామచంద్రన్, వి. నాగయ్య, టి. కె. షణ్ముఖం ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ యం. జి. రామచంద్రన్ ప్రసంగిస్తూ "శ్రీమతి కన్నాంబకు నటించడంలోనేగాక, పాత్రలను నిర్ణయించుకోటంలో కూడా నైపుణ్యం వుంది. జూపిటర్ ఫిలిమ్స్‌వారి కన్నగి చిత్రంలో నటిస్తున్న రోజుల్లో ఆమె తన మనస్తత్వానికి సరిపడని పాత్రను నిర్మాతలు "దుర్గాదేవి" చిత్రంలో ఇవ్వజూపగా ఆమె నిరాకరించింది. కన్నగి చిత్రంలో సచ్ఛీల పాత్ర ధరించి, ఈ చిత్రంలో మాయలాడి పాత్రను నిర్వహించేందుకు శ్రీమతి కన్నాంబ అంగీకరించలేదు. తరువాత నిర్మాత కథను మార్పుచేసి పవిత్ర ప్రవర్తనగల మహామాయ పాత్రను ఆమెకు ఇచ్చాడు. పాత్రల్లోవుండే ఔచిత్యానౌచిత్యాలు గమనించుకోవటం కూడా ఆమె ఉత్తమ నటిగా ఎన్నిక కావటానికి ఒక కారణమని స్పష్టమైంది" అన్నారు.



కళాతపస్విని కన్నాంబ

శ్రీ రామచంద్రన్. తోటి నటీనటుల తోడ ఆమె ప్రదర్శించే సోమనస్యాన్ని, వాత్సల్యాన్ని ప్రశంసించారు

శ్రీ నాగయ్య చలనచిత్రరంగంలో తమకు, కన్నాంబతోగల పరిచయాన్ని వివరించారు. తమకు తొలిసారిగా శ్రీమతి కన్నాంబతో గృహలక్ష్మి చిత్రంలో పరిచయమైందని, తమిళం నేర్చుకొని, ఆభాషా చిత్రాల్లో కూడా నటించవలసిందిగా సలహా ఇచ్చామని, తమ సలహాను పాటించి ఆమెతమతో కలిసి అశోక్‌కుమార్ అనే తమిళ చిత్రంలో ప్రథమంగా నటించిందని అన్నారు.

శ్రీ టి. కె. షణ్ముఖం ప్రసంగిస్తూ "శ్రీమతి కన్నాంబ" అనగానే కణ్ణగి చిత్రాల్లో ఆమె నటించిన పాత్ర జ్ఞాపకం వస్తుందని, తమిళ సాహిత్యంలో ఉత్తమస్థానం ఆక్రమించిన 'కణ్ణగి' పాత్రకు ఆమె జీవం పోసిందని అన్నారు. ఆమెను త్వరలో కేంద్ర సంగీత నాటక సంఘం కూడా సన్మానించాలని అన్నారు.

ఈసభకు రాష్ట్ర సంగీత నాటకసంఘ అధ్యక్షులు శ్రీ యస్. వెంకటేశ్వరన్ స్వాగతం చెప్పారు. శ్రీ కృష్ణయ్యర్ వందన సమర్పణ చేశారు.

* * *

శ్రీమతి కన్నాంబ స్వస్థలం నెల్లూరు. 1932 లో నాటకరంగంలో ప్రవేశించారు తన నటనా నైపుణితో ప్రేక్షకుల మన్నన అందుకొని ఆమె శ్రీరాజరాజేశ్వరీ నాట్యమండలి స్థాపించి సావిత్రి, సతీ అనసూయ లాంటి నాటకాలు ప్రదర్శించారు. 1935 లో చలన చిత్ర రంగం ప్రవేశించారు స్టార్‌కంబైన్సువారి హరిశ్చంద్రలో ప్రప్రథమంగా నటించారు. తరువాత ద్రౌపదీ వస్త్రాపహరణం, కనకతార, గృహలక్ష్మి, చండిక, పాదుకా పట్టాభిషేకం, పల్నాటి యుద్ధం, పేదరైతు, ముగ్గురు కొడుకులు, ఉమాసుందరి, సౌదామినీ, తోడి కోడళ్ళు, మాంగల్యబలం, రాజమకుటం, వచ్చిన కోడలు నచ్చింది, అనార్కలి.....లాంటి ఎన్నో చిత్రాల్లో నటించి సుప్రసిద్ధ ఆంధ్రుల అభిమాన నటీమణిగా ప్రశంసలు పొందారు.

శ్రీమతి కన్నాంబ ఇంతవరకు ధరించిన పాత్రలను పరిశీలిస్తే సృష్టిలో స్త్రీ స్వభావం పరిపూర్ణంగా కన్పిస్తుందనటంలో అతిశయోక్తిగాని, అసత్యంగాని వుండదు. ఈర్ష్యాళువైన వదినగారుగా (ఉమాసుందరి), పుత్ర ప్రేమకు భర్తృ ప్రేమకు మధ్య నలిగి ఆత్మబలిదానం చేసిన అమృతమూర్తిగా (తలవంచనివీరుడు), తన బిడ్డలతో సమంగా ఇతరుల బిడ్డలను కూడా చూడగల్గిన విశాల హృదయగా (తోడి కోడళ్ళు), పంతాలలో పురుషులను పతితుల తిరిపోతని నిరూపించిన శక్తిస్వరూపిణిగా (పల్నాటి యుద్ధం) పుత్రుని సౌఖ్యంకోసం భర్త మరణానికైనా సాహసించిన తీవ్రకోపన (పాదుకాపట్టాభిషేకం)గా, అతి బలసంపత్తిగల తండ్రి కొడుకుల సంఘర్షణలో నలిగిపోయిన అభాగినిగా (అనార్కలి, రేణుక—జగదేకవీరు) భర్త కష్టసుఖాల్లో పాలుపంచుకొని, దుర్మార్గుడైతే పత్నిత్వక బాధలు పడిన మహాపతివ్రతగా (సుమతి, గృహలక్ష్మి) గుణం ప్రధానం కాని, కులం ప్రధానం కాదని కోడల్ని తెచ్చుకున్న విశాల హృదయగా (వచ్చిన కోడలు నచ్చింది) ఇలా వివిధ దృక్పథాలుగల స్త్రీ పాత్రలను సలక్షణంగా నిర్వహించి రోజు రోజుకూ గౌరవ మినుమడింప చేసుకుంటున్న శ్రీమతి కన్నాంబకు ఈ బహుమతి రావటం ఎంతైనా హర్షదాయకం.

తెలుగు చలన చిత్రరంగంలో వ్యతవాగా కారిరకం గావేగాక, గాత్రసౌష్ఠవంవున్న బహుకొద్దిమంది నటీనటుల్లో శ్రీమతి కన్నాంబకు అగ్రస్థానం వుంది. నాటక రంగంనుంచి చలన చిత్ర ప్రపంచంలో అడుగు పెట్టినప్పుడున్నట్టుగానే ఈనాడు కూడా శ్రీమతి కన్నాంబ కంఠస్వరం వింత సొయగాలు పొలికిస్తూనే వుంది. ఇప్పుడు శ్రీమతి కన్నాంబకు జరిగిన సన్మానం ఆమెకేగాక, కళారంగంలో సార్థకమైన సంపూర్ణత గల కళాకారులందరికీ జరిగిన సన్మానంగా భావించవచ్చు.

కాలగతితో కదలిపోతున్నా, వన్నెతరగని ఆమె కళాత్మక హృదయం, కొత్తబలం పుంజుకొని నవనవోన్మేషప్రతిభతో, క్రొంగ్రొత్త రీతుల్లో పాత్ర కల్పన చేస్తోంది. ఈ కళాతపస్విని త్వరలోనే శత చిత్రోత్సవంలాటివి జరుపుకుని వివిధ కళా సంస్థల సన్మానాలు పొంది చిరకీర్తి నార్జించాలని ఆకాంక్షిస్తూ, కుమార్తె వివాహముహోత్సవ సంతోషంలో వున్న ఈ శుభ సమయాన శ్రీమతి కన్నాంబకు మా శుభాకాంక్ష లందజేస్తున్నాం. ★

వార్తాభరణం

విడుదలైన చిత్రాలు

ఈవారంలో విశాలాంధ్రలో రెండు చిత్రాలు విడుదలయ్యాయి. ఒకటి శ్రీకాంత్ ప్రొడక్షన్సు "పతి సులోచన": అతి వ్యయప్రయాసలకోర్చి భారీపెట్టుబడులతో నిర్మించిన ఈ పౌరాణిక చిత్రంలో యన్. టి. రామారావు, అంజలీదేవి, యస్ వి రంగారావు, కాంతారావ్, రమణారెడ్డి, సంధ్య ప్రభృతులు నటించారు. ఈ చిత్రానికి దర్శకులు: యస్ రజనీకాంత్ రచన : సముద్రాల. సంగీతం : టి. వి. రాజు, ఛాయ : సి. నాగేశ్వరరావు, నిర్మాతలు : సూర్యారావు, మాధవరావు

ఇక రెండవది అధునాతన వాతావరణంగల సాంఘిక చిత్రం. డి. బి. యన్. వారి పెండ్లిపిలుపు. నటీనటులు : యన్. టి రామారావు, దేవిక, కన్నాంబ, గిరిజ, రేలంగి, కె వి. యస్. శర్మ, హేమలత, సూర్యకాంతం, సి. యస్. ఆర్, పేకేటి ప్రభృతులు. దర్శకుడు : అమంచర్ల శేషగిరిరావు. మాటలు : ఆత్రేయ, ఆరుద్ర, పాటలు : శ్రీశ్రీ, ఆరుద్ర సంగీతం : కె. ప్రసాదరావు, ఛాయ : బుల్‌బుల్ కళ : కృష్ణారావు, నృత్యం : తోడ్రి, మెంటల్ మేకప్: భద్రయ్య. నిర్మాత : డి. బి. నారాయణ.

"లవకుశ" వర్ణచిత్ర ప్రారంభం

"లవకుశ" వర్ణచిత్రంగా (గేవాకలర్) నిర్మించేందుకు లలితాఫిలిమ్స్‌వారు ప్రయత్నిస్తున్నారు. ఈ చిత్ర నిర్మాణం గత వారంలో ప్రారంభమైంది.

వాహినీ స్టూడియోలో కుశుడు పాడిన పద్యాన్ని చిత్రీకరించారు. పి లీల కుశునకు ప్లేబాక్ పాడారు. కుశుడుగా సుబ్రహ్మణ్యం నటిస్తున్నాడు తెలుగు, తమిళ భాషల్లో చిత్రీకరిస్తున్న దీంట్లో యన్ టి. రామారావు, అంజలీదేవి, జెమినీ గణేశన్, యస్ వి. రంగారావు, కన్నాంబ నటిస్తున్నారు. ఛాయా దర్శకులు : పి. యల్. రాయ్, దర్శకులు : సి. పుల్లయ్య. ★



శ్రీకాంత్ ప్రొడక్షన్స్‌వారి "సతిసులోచన"లో జ్యోతి.

మన ప్రేక్షకులకి ఈనాడు ఇంతకన్నా గొప్పచిత్రాలు తీయనవసరంలేదు

ఒక నిర్మాత

"రైళ్లలో రద్దీ తరుగుదల పెరగడం అంటూ ఉండదు. గ్రేత లోకకిఎదుగూ బొడుగూ ఉండదు. తెలుగుసినిమా స్థాయికి పెరగడం అనేది ఉండదు" అని ఎవరో చమత్కారంగా ఒక చోట రాయగా చదివినట్టు గుర్తు.

ఇవాళ ప్రొద్దుటే పరగడుపున ఇట్లాంటి మాటలు ఎందుకు గుర్తు రావాలి అంటే కారణం ఉంది. మా పక్కయింటబ్బాయి ప్రొద్దుటే పత్రిక ఎరువు అడగడానికి వచ్చి పట్టుకుపోకుండా నిలబడి అందులో ఏదో సినిమా ఎడ్వర్టయిజమెంటు చూసి "అ యా మ్ అ షే మ్ డా ఫ్ టె లు గూ సినిమాస్. మై గాడ్ దే నెవర్ గ్రో" అన్నాడు. సినిమా వ్యాపారంలో నేను కొద్దిగా పెట్టుబడి పెట్టి ఉండడం అతను ఎ రి గి ఉ న్నా డు. అ యి తే అది తెలిసి నన్ను హేళన చేయడం అతని ఉద్దేశ్యం అని నేను అనుకోలేను. ఎందుకంటే నేను పెట్టింది బహుకొద్ది అవీ, ఎప్పుడూ మద్రాసు వెళ్లి సినిమా నిర్మాణంలో స్వయంగా పాల్గొనలేదని అతనికి తెలుసు.

విమర్శ నాకు తగలదు కాబట్టి ఊరుకోవడం నా మతం కాదు. అతని దృష్టిలో తప్పు అయిన పద్ధతులను నేను స్వయంగా అనుసరించక పోయినా వాటిని ఆమోదించేవాడిని కావడంవల్ల అతనికీ, అతనిలాగే సినిమాలు తీసే వారి మీద అపోహలూ, సినిమాలు చూసేవారిమీద లేనిపోని నమ్మకాలూ పెట్టుకున్నవారికీ సమాధానంగా రెండు మాటలు వ్రాస్తాను.

అపరాలూ, పొగాకు, పసుపు వగైరాలలో డబ్బు తిప్పుతూ ఉన్నవాడిని నేను కొందరు మిత్రుల సలహామై ఇందులో కొంత పెట్టడం జరిగింది. ఇంతకు పూర్వం కంట్రాక్టు నాటకాలు ఆడించబోయి చేతులు కాల్చుకున్నవాడినే లెండి. (శ్రీ ఎడిటరు గారికి ఈ వివరములన్నీ అనవసరముమైనచో తీసివేయుగలరు) సినిమాలో దిగేముందు కళాకారుడి దృష్టితోగాని, విమర్శకుల — లేదా ఉపన్యాసకుల దృష్టితోగాని నేను దిగలేదు. ఫక్తు వదహారణాల వ్యాపారస్థుడిలాగే వచ్చాను. వ్యాపార దీక్షతతోనే దిగాను.

దిగేముందు ఎటువంటి సినిమాలను ప్రజలు ఎక్కువగా చూస్తున్నారు? దేటికి ఎక్కువ డబ్బు వస్తోంది అనే వివరాలు 1931 నుంచీ నాకబు చేసి సేకరించాను. దాని ఫలితం జానపద చిత్రాలు, పౌరాణిక చిత్రాలకూ మాత్రమే ఎక్కువ డబ్బు వస్తోందని తేలింది. వస్తే వాటికి వచ్చినట్టు మరి దేటికీ రాదు. ఒకవేళ వ్యాపార పరిభాషలో చెప్పుకున్నట్టు అది ఫ్లాపు అయినప్పటికీ దానికి ఒకటి రెండేళ్లమీద జాగానే డబ్బు వస్తుంది. అదే "సోషల్స్" అయితే అదే పోత. పల్లెటూళ్లలో పట్టుమని పది పైసాలు కూడా రావటంలేదు. నాకు తెలిసిన వివరాల ప్రకారం 12, 13 లక్షలూ అంతకు పైగానూ వసూళ్లు చేసిన చిత్రాల వైనం ఇట్లా ఉంది:

బాలరాజు, మాయలోకం, బాలనాగమ్మ, స్త్రీ సాహసం, స్వప్నసుందరి, గొల్లభామ, కీలుగుర్రం, బాలాజీ వేంకటేశ్వర మహాత్మ్యం, పాతాళభైరవి, సువర్ణసుందరి, జయసింహ, మాయాబజారు. ఇంకా రెండుమూడు ఉన్నాయేమో నాకు గుర్తులేదు.

ఇకపోతే, నేను ఎరిగినంతలో రజతోత్సవాలూ అవీ చేసుకుని చాలామంది ప్రజలు విరగబడి చూశారని చెప్పుకున్న సాంఘిక చిత్రాల వసూళ్లు ఏవీ పైన పేర్కొన్న జానపదాల లేదా పౌరాణికాలసాటి కావు. అంతకు మూడునాలుగు లక్షలు లోవుగానే ఉన్నట్టు తేలింది.

దీనినిబట్టి ఒకటి విశదం అయింది. మన దేశంలో ప్రజలకు—అనగా తెలుగు వారికి ఇంకా జానపద కథలమీద, పురాణ గాథలమీద అభిమానం తగ్గలేదు. అది వెయ్యేళ్లకీ ఉండవలసిందే. అయితే ఇటు సాంఘిక చిత్రాలమీద మోజు పెరగనూ లేదు. ప్రజలంటే, బెజవాడ, గుంటూరు, రాజమండ్రి పట్టణాలలో వారు మాత్రమే అనుకో



కె. పి. ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారి 'కన్నకొడుకు'లో కృష్ణకుమారి.



రాజలక్ష్మీ పిక్చర్సువారి "విప్లవవీరుడు"లో అంజలీదేవి.

కాదు. వారికి మూరింతలు జనం పల్లెటూళ్లలో ఉన్నారు. సినిమాకి లక్షలకొద్దీ వచ్చేది వారివల్లనే. ముమ్ముందు రావలసినదీ రాబోయేదీ వారివల్లనే.

అందువల్ల ఈనాడు సినిమాకు కథ ఎన్నుకున్నా, కాకరకాయ ఎన్నుకున్నా పల్లె ప్రజలు అధిక సంఖ్యాకులు కాబట్టి, మనది మెజారిటీ పలుకుబడి కాబట్టి, పల్లె ప్రజల అభిరుచులను అవసరాలను బట్టే పోవాలి. పెట్టిన డబ్బు రాబట్టు దలుచుకున్నవాడు అలాగే పోతాడు కూడాను. దీని మీద పత్రికలు ఎన్ని వ్యాసాలు రాసినా "పెద్దలు" ఎన్ని నీతులు చెప్పినా లాభంలేదు. అయితే ఎంత సేపూ ప్రజల వెనకనే పోవాలా ? దారి చూపరా అని ప్రశ్నించవచ్చు. సినిమాలో దేశానికి దారి చూపగల మేధావులు లేరు. ఉన్నామన్నా లేరు వారి మాట చెల్లదు. ఏదో కొద్దికొద్దిగా కొత్త ప్రయత్నాలు చేస్తే చేయవచ్చును గాని వినోదం కోసం వచ్చినవాడికి ఉపన్యాసాలు, నీతులు చెప్పితే వాడు లేచి చక్కా పోతాడు.

అసలు ఈ వ్యాసాలు రాసేవాళ్లలో ఓ అపోహ ఉన్నట్టు నాకు తోస్తుంది సినిమా అక్షరాది ప్రజలమీద ప్రభావం చూపగల బలమైన సాధనాలలో ఒకటి అన్నది నిజం కావచ్చు. అయితే దానిని సాంఘిక సంస్కరణకు ఉపయోగించి తీరాలని కాదు. ఉపయోగిస్తున్నట్టు అందరూ చెప్పుకోవడం లేదు. అయినా ఈ విమర్శకులు, సినిమా గొప్పసాధనం కాబట్టి దానిని అందరూ అద్భుతంగా ఉపయోగించి తీరాలన్న భావంతో మాట్లాడుతున్నారు. అసలు సినిమా ప్రభావం ఫాషనులు చమత్కారాలవంటి సరదా విషయాలమీదే ఉంటుంది తప్ప నీతులమీద అట్టే ఉండదు. ఉండేటట్లయితే మనవాళ్ళు చెప్పిన సినిమా నీతులకి ఈపాటికి దేశం స్వర్గమే అయిపోయేది. అది అట్లా ఉంచండి

చెప్పవచ్చిన దిది : మన ప్రజలలో అధిక సంఖ్యాకులు విద్యావంతులు కారు. విద్య అంటే నాలుగక్షరాలు గుర్తు తెలియడమే కాదు. మంచి పుస్తకాలు, పత్రికలు చదవడం, వాటిలో విషయాలగురించి స్వతంత్రంగా ఆలోచించడం, తర్కించడం, సౌందర్య పిపాస ఉండడం, మంచి పనులలో, అందచందాలలో తరతమాలు తెలుసుకోగలగడం ఇవన్నీ ఉండాలి. అప్పుడయితే మీరు 12 వేల అడుగులలో చక్కని కథను ముక్కుకు సూటిగా చెప్పుకుపోతూ మధ్యలో కాని పోని డాన్సులు, అవీ లేకుండా తీసినా చూసి పోగలరు. కాని వారి స్థాయి అంతవరకూ రాలేదు.

అది మరచిపోయి బెంగాలీ చిత్రాలు, హాలీవుడ్ చిత్రాలు చూసి అమాంతంగా ఆ స్థాయికి మన చిత్రాలను పోల్చి ఇవి బాగులేవనీ ఎదుగూ బొదుగూ లేదనీ అనడం న్యాయంకాదు. వాటిలో మాత్రం ఎన్ని తలకుమాసిన చిత్రాలు లేవు ? మన ఉపన్యాసకులు, విమర్శకులు అందరూ అక్షరాలా ఈ పొరబాటే చేస్తున్నారని నాకు నమ్మకం కుదిరింది. మన చిత్రాలు విలువ కట్టడానికి కొలబద్ద—మనకున్న తరహా పరిస్థితులలో మనలాగే తీసే చిత్రాలు ఉండాలి తప్ప, మనకన్న పదింతలు ఎత్తుగా ఉండి, విద్యాధికుల కోసం తీసే చిత్రాలను ప్రమాణం చేసుకోవడం న్యాయంకాదు. వారి మాటలు నమ్మి కొందరు నిర్మాతలు అట్టి ప్రయత్నాలు చేయడం గోడగుర్రాల సవారీకి ఒడిగట్టడమే.

రాజును చూచిన కంటితో మొగుణ్ణి చూస్తే మొత్త బుద్ధి అయిందన్న ముతక సామెత వూరికే రాలేదు. అందువల్ల మన ప్రజల స్థాయితోపాటే చిత్రాల స్థాయీ పెరగాలి తప్ప అమాంతం ఎగిరి లాభంలేదు. కావలిస్తే కళాఖండాలకు దేశ మధ్యంలో సిగతి పట్టేదీ చూడవచ్చు. పసిపిల్లవాడికి బలం వస్తుందని ఒక్కుమ్మడిని కోడిగుడ్లూ, పప్పూ దినుసులూ పెట్టినట్లవుతుంది

కాబట్టి మనం ఈనాడు తీస్తున్న చిత్రాల స్థాయి మన పరిస్థితులకు ప్రేక్షకులకు తగినట్టే ఉంది. ఇంతకన్న గొప్ప స్థాయిలో ఇపుడు సినిమాలు తీయబోవడం అనవసరం.

కాదని వాదించేవారికి నేను ఇతర ఉదాహరణలతో నచ్చచెప్పగలను. ★



ప్రస్తుతం తమిళ చిత్రాల్లో నటిస్తున్న ఈజిప్షియన్ నాట్యతార షైలా.

పెంపుడు జంతువులు

(16-వ పేజీ తరువాయి)

చెవులు

తలకు అప్పుడప్పుడు తగిలిన గాయంతో చెవి కాన్సు ఉంటే లోపల పుండు ఏదో ఉన్నదని అర్థం. తడిగుడ్డతో చెవిలోపల తుడిచి, ఆ తర్వాత బోరిక్ యాసిడ్ (Boric acid) పొడిని వెయ్యాలి. కుక్కలకు జూలు ఉంటే (మనుష్యులకు వాటి వలె) వాటితో జాగ్రత్తగా లోపలగా కూడా తుడిస్తే మంచిది. ఈవిధంగా వారానికి రెండు మూడు సార్లు చెయ్యాలి.

చీడ మొదలయిన చర్మవ్యాధులు

సాధారణంగా మనుష్యులకు వచ్చే చర్మ వ్యాధులే కుక్కలకు కూడా వస్తాయి. ఇవి అంటు వ్యాధులు కూడా.

(1) మొటిమలు : వేళ్ళ సందుల మధ్యా, ముక్కు దగ్గరా, ముఖంమ్మీదా వేరేచోటనెందు తలగు మొటిమలను పోలి వస్తాయి. వెంటనే డాక్టరు దగ్గరకు తీసుకుపోవాలి.

(2) చిడ : తెల్లటి చర్మం వంటిది వస్తే జాగ్రత్తగా ఉండాలి. ఇది మనుష్యులకు కూడా తగులుకోవచ్చు. డాక్టరు చికిత్స అత్యవసరం.

(3) తామర : ఇది కుక్కలకు కూడా వస్తుంది. మళ్ళీ డాక్టరు చికిత్స ఒకటే శరణ్యం. గృహవైద్యం పనికిరాదు.

జీర్ణకోశంలో పురుగులు

కుక్కలకు అతి త్వరగా కడుపులో పురుగులు పట్టుకుంటాయి. డాక్టరు సలహా చికిత్స పొందాలి. పెద్ద మందు షాపులలో వాటికి కావలసిన మాత్రలు (కుక్కలకు మాత్రమే) దొరుకుతాయి. (డాచ్‌మార్టిన్, డాక్టర్ ఖాన్ మొదలైనవి) వీటిని కూడా వాడుతూ ఉండాలి.

పు రు గు లు

కుక్కలు పెంచేవారికి ఇది ఎటువంటి సమస్య అయి కూర్చుంటుందో తెలుసు. ఒక్క పురుగు ఒక్కొక్క సారి రెండు వేల గుడ్లు పెడుతుంది. అందుచేత పురుగులు ఎన్ని తీసినా వస్తూనే ఉంటాయి.

దువ్వెనతో దువ్వినప్పుడు చాలా పడిపోతూ ఉంటాయి. వాటిని చంపితే చాలదు. నిప్పులో కాని, కిరసనాయిల్‌లో కాని పడెయ్యాలి. పెద్ద పురుగులను జాగ్రత్తగా తియ్యాలి. చిన్న పటకారు ఉంటే సరి. లేకపోతే దారంతో లాగివెయ్యవచ్చు. అనుభవం కలవారు చేతితోనే తీసివెయ్యగలుగుతారు

బాగా పురుగులు పట్టిన జాలు కుక్కను వెంటనే జుట్టు బాగా కత్తిరించివేసి స్నానం చేయించాలి.



శ్రీ కాంత్ ప్రొడక్షన్స్‌వారి "సతీసులోచన"లో ఎన్. టి. రామారావు, అంజలీదేవి.

చెవులలో, కాళ్ళ సందులలో ఇవి దట్టంగా ఉంటాయి టించర్ అయోడిన్ పురుగులు కరుచుకుని ఉన్నచోట్ల కొద్దిగా తడమాలి.

విరేచనాలు: మలబద్ధకం: వాంతులు

విరేచనాలకు డాక్టర్ చికిత్స అవసరం. ఈ సమయంలో వాటికి తేలికగా అరిగే ఆహారం యివ్వాలి.

మలబద్ధకంగా ఉన్నప్పుడు కొద్దిగా 'పెరాఫిన్' నూనె (Praffin oil) వాడవచ్చు.

[illegible] తక్కిన జబ్బులవల్ల రావచ్చు. సాధారణమైన వాంతి అయితే 'మిల్క్ ఆఫ్ బిస్మత్' కొద్దిగ వాడాలి.



ఫోటో: వి. కుటుంబరావు

పెంపుడు జంతువులు

దెబ్బలు

మనుష్యులకు తగిన చికిత్స వాటికి కూడా సరిపోతుంది. నెత్తురు కారిపోతూవుంటే కట్టు కట్టాలి

(Ar tery) తెగితే ఏ జంతువుకైనా చని పోయేవరకు రక్తం కారిపోతుంది. అందుచేత గాయమయిన చోట తాడుతో కాని గుడ్డపేలికతో కాని గట్టిగా కట్టు వేస్తే ఇది ఆగిపోతుంది.

ఎముకలు విరిగితే వెంటనే కట్టు కట్టి వెయ్యటం అవసరం. మనుష్యులకు కట్టేనట్టు విరిగిన ఎముకలు సరియైన విధంగా ఉండే



ఫోటో: వి. కుటుంబరావు

పోయేట్టు కఱ్ఱ పేళ్ళతో సహా కట్టు కట్టాలి. కట్టుకట్టే సమయాలలో కుక్కకి చిక్కం వేస్తే సౌకర్యంగా ఉంటుంది.

శిక్షణ

సర్కస్‌లో, పోలీసు శాఖలోనే కాక ఇళ్ళలో కూడా కుక్కలను వింతగా శిక్షణ చేయవచ్చు. కాని తొందరపడి సహనం లేనివారు కుక్కలకు శిక్షణ పూనుకొనడం మంచిదికాదు.

చేయకూడని పనులు సూచించేందుకు, ఆమోదాన్ని తెలియపరచేందుకు, రమ్మనటానికి, కూర్చో మనటానికి, పడుకొనమనటానికి చాలిన మాటలు నేర్పాలి. ఇక్కడ మీకు ఇష్టమైన భాష నేర్పవచ్చు. కుక్కలకు ఇంగ్లీషు మాత్రమే అర్థమవుతుం దనుకునేవారు కొందరున్నారు!

కాలర్

మెడకు కాలర్ గుర్రలకు వేసే జీను వంటి బంధం కన్నా మంచిదని ఇప్పు డంటు న్నారు. ఏదైనా హాయిగా ఊపిరి సరిపేందుకు వీలుగా ఉండేట్టు కట్టాలి.

కొన్ని చెయ్యకూడనివి

(1) కుక్కలను ఎప్పుడూ కట్టివేసి ఉంచ కూడదు.

(2) కుక్కలను చెవులను పట్టుకుని, మెడను పట్టుకుని ఎత్తకూడదు.

(3) కుక్కలను అనవసరంగా శిక్షించకూడదు మన కోపాన్ని తెలియజేసే విధానం అలవాటు చేస్కో వాలి.


4. వీలైనంతవరకూ పెద్ద కుక్కలను పెంచకపోవడం మంచిది. అల్సేషియన్లు ఇష్టం వచ్చినట్లు అందరూ పెంచబోయి వాటి జీవితాలను నరకప్రాయంగా చేస్తున్నారు. వేడి ప్రదేశాలలో జూలువున్న కుక్కలు చాలా బాధపడ్తాయి.

కుక్కలకు మందివ్వటం తేలిక పనికాదు. వాటికి నచ్చచెప్పి అల వాటుచేస్తే సరే; లేకపోయినట్లయితే నోట్లోకి మాత్రను తోసి వెంటనే నోరు మూసివేస్తే మాత్ర లోపలికి వెళ్ళిపోతుంది. ద్రవ పదార్థ మయితే ముందే నోరుమూసి ఆ తర్వాత నోటి పక్కగా పోయాలి. అటువంటప్పుడు కుక్క తల పైకి ఎత్తి ఉండాలి. ★

*

ఒక పెద్దమనిషికి బద్ధకం జాస్తి అవటంచేత చిన్న చీటీలమీద తన కుక్కకి కావలసిన ఫలహారాలను వ్రాసి ఇచ్చేవాడు. కుక్క ఈ చీటీలు తీసుకుని అంగడికి వెళ్ళేది. అంగడివాడు అందులో వ్రాసి ఉన్న వస్తువులు ఇస్తే అవిత లకు తీసుకుపోయి తినేది. కుక్క యజమాని ఎప్పుడూ కాగితం మీద ఒకటే వ్రాసేవాడు. అందుచేత క్రమంగా అంగడివాడు చీటీ చూడకుండానే వస్తువులిచ్చి పారేసే వాడు. ఒకరోజున ఎందుకో అను మానం వచ్చిచూస్తే, ఆ కాగితం వట్టిదని తేలింది! కుక్కకి విషయం బాగా అర్థమయింది కాబోలు. దారిలో చీటీ ఏది దొరికినా తీసుకు వచ్చేసేది!

గళ్ళనుడికట్టు 52



అడ్డం

1. పసితనములోనే ఋషి అయిపోయాడుట.
3. నేలమీద నడిచేది ఏది?
5. ప్రసిద్ధి : ప్రతి శిపినన్నూ ముందలా ఉంది.
7. అతను ఒక ప్రత్యయంతో దేహంలేని వాడవు తాడు.
9. మనిష్ని సగంతో ఎగుమతివంటిదవాలి.
12. ప్రతివాది ప్రతి!
13. తినబోయేముందు అడగక్కరలేనిది.
15. గుడిక్కైన పురం కలదా?
17. పరువు చివరతీసి మారిస్తే వేగమునం!
19. ప్రిందవడి, కొలమానము.
20. జడ తర్వాత చేరిస్తే నిశ్చితనమా?
21. కొన్ని సందర్భాలలో కొడవలి సహవాసం చేసేది!
23. ఆరోహణావరోహణంలో సరి! పది! తీస్తే మిగిలినది ఇలా అమర్చాలి.
25. కొడుకువంటి ఉద్యానవనం!
28. పిడుగు గర్వానికి కారణం తలక్రిందే!
30. వాలి, కాని సీరు.
31. ఖనుక తిప్ప
34. పట్టణమునకా చేర్చితే సంసారము?
38. ఒకరి పరిపాలనతో చేర్చిన సంవత్సరము.
39. శివుడు.
40. అరచినగా నడవడి, ఎక్కడ?

51-వ గళ్ళనుడికట్టుకు జవాబు

	1 వే		2 శి	వ		3 మో	4 సం		5 వి	
	6 పా	వ	ల				7 గ	రి	డి	
8 ఆ	కు		9 లు	10 మే		11 య	తి		12 ది	13 వి
ప				14 ఘ	న	ము				ద్రి
15 ము	16 పా		17 సా	ము		18 న	19 బి		20 కా	య
	21 ద	డి	య				22 వి	ధ	వ	
23 లో	ప		24 ము	25 క్కో		26 మాం	య		27 డి	28 సా
కు				29 వ	ల	ను				సి
30 వ	31 శ		32 ప	త్ర		33 క	34 ను		35 పాం	క
	36 కుం	డ	లి				37 దు	డు	కు	
	తి		38 కీ	ర్తి		39 తో	రు		డు	

నిలువు

1. కృశించిన శరీరం కలది.
2. ఖనుకనేల పసితనములోనే ఉంది.
3. నేరుగాఉంటే భక్తుడు!
4. బంట్రోతులు
5. ప్రతి మనుష్యుడిలోనూ ఉండే బొమ్మ.
6. తిలకించండి నువ్వు!
7. ఇది కానిది.
8. స్నిగ్ధము!
10. గుడారం
11. తిరుగుడులోనే శ్రీ శబ్దం
12. వర్షం
14. పెద్దకి వ్యతిరేకం
15. ఆడగుర్రం. గోపాలుడి గదిలోకి వెతికి చూడండి పోసి!
16. నీలి చెట్టు
17. వసంతటసి పరీక్షిస్తే పడిపోవటం తప్పదు.
18. గొణుగు—తలక్రిందులుగా
22. పాపీ! పాత్ర నెక్కడ దాచావు?
24. తమ తమ మాటల్లో కోరికదాగి ఉంది
25. భయం
27. అరికాలు మంట నెత్తికెక్కితే ముందు శత్రువు ఉన్నాడన్నమాటే!
29. తలక్రిందులుగా సంజ్ఞ
30. గడ్డి—
32. సిరా నింపుకుని ఉన్నాము!
33. శేత తర్వాత గుణం.
34. కాలుని పొడిగిస్తే యముడు కనిపిస్తాడు.
35. పర జన్మములో కొంతభాగం సంపాదనేగా మరి!
36. పేరాశలో ఉండేదే
37. నీటిలో పనికివచ్చే విద్య

గోపీ! పూర్వకాలంలో ప్రజలలో శైవవైష్ణవ మతాలకు ఎలాంటిస్థానం వుండేదో చెప్పగలవా?

గోపీ: ప్రజలు అనే మంచంలో వైష్ణవమతం నిలువు పట్టెలుగాను, శైవమతముఅడ్డ పట్టెలుగాను అల్లుకుపోయింది సార్!

శనగవరపు మోహనకృష్ణ,
(పేటపాలెం)

ముందు జాగ్రత్త

కొత్తగా పెళ్లయిన భార్యాభర్తలు కాపురం చేస్తూ ఉండగా భార్య అన్నగారు వచ్చి ఇంట్లో తిష్ఠ వేశాడు. ఎన్నాళ్ళకు కదలలేదు. ఇద్దరూ ఆశ్చర్యపోతున్నారు. ఏడాది గడిచింది. రెండేళ్ళునిండాయి. కాని బావమరది వెళ్లే సూచనలు కనపడక భర్త, భార్యతో ఇలా అన్నాడు.

"నాకో ఉపాయంతోచింది. ఇవాళ భోజనాల సమయంలో పులుసు వేడిగావుందని నేనూ, చల్లగావుందని నీవూ వాదించుకొందాము. మీ అన్నయ్య ఎవరి పక్షం పలికితే రెండవవారు అతనిని వెళ్ళిపొమ్మని చెప్పాలి."

సరే భోజనాలవేళ వాదం ప్రారంభించారు. కాని ఏమీ జరుగలేదు. చివరకు వారిరువురూ కలిసి అతనితో ఇలా అన్నారు.

పులుసు వేడిగావుందా? చల్లగావుందా? నీ అభిప్రాయమేమిటి?

"నే చెప్పలేను. ఇంకో రెండేళ్ళు నేనిక్కడ వుండబోతున్నాను" అన్నాడు అతగాడు నిర్లిప్తంగా.

ముద్దినేని సత్యనారాయణచౌదరి,
(యనమదల)

* * *

గుణదోషం

అవి ఎలక్షన్ రోజులు. ఎక్కడచూచినా మీటింగులు. ఒక మీటింగులో ఓ రాజకీయవేత్త పదే పదే చెప్పిందే చెప్పి, అస్తమానం బల్లగుద్ది చెబుతూ ప్రేక్షకుల్ని విసిగిస్తున్నాడు.

ఓ సరసిజతల ఆసామి యిట్లా అన్నాడు విసుగెత్తి ప్రక్కవానితో: ఏమిటండీ చెప్పేది చప్పగా వున్నా అస్తమానం బల్ల గుద్దుతాడేం?

ప్ర-(చిరాకుతో) ఆ...... ఏముంది, పార్టీలో చేరకముందు బహుశా పోస్టాఫీసులో ముద్రలు కొట్టేవాడేమో.

కె. వి. వసుంధర (భీమవరం)



"మీరింత గొప్పవక్త అని నాకు తెలియదు సుమా!! మా చెరిటివారి పేరకాల కార్తికోత్సవంలో మీ ఉపన్యాసం ఉండాలని అంతా అంటున్నారు.

* * *

"గల్లంతు"

ఒకచోట హరిదాసుగారు కథ చెబుతూ తప్పు తాళం వెయ్యగా, సభలో కూర్చున్న మరో హరిదాసుగారు అది భరించలేక—"ఏమండోయ్ ఆ పాటేదో మీరు పాడుతూ వుండండి, తాళం సంగతి నేను చూస్తా" అని అన్నాడు. ఇదంతా వింటున్న ఒక సుబ్బారావు గారు యిల్లా సలహాయిచ్చారు: "తమరు ఎల్లాగా తాళం వేస్తా వున్నారు కనుక, ఆ పాట కూడా మీరే పాడెయ్యండి." "మరి నేనో" అని అన్నారు కథ చెబుతున్న హరిదాసు గారు. దానికి సుబ్బారావుగారు "మీకేం గంతు వెయ్యండి హాయిగా" అని సెలవిచ్చారు.

ఎం. భుజంగరావు, (భీమవరం)

* * *

రామయ్య — ఏమండీ! సుబ్బయ్యగారూ! మీ డాబా మీద, నాలుగు వైపులా నాలుగు 'మైక్' లు పెట్టి రెండురోజులనుండి విసుగు, విరామం లేకుండా 'రికార్డులు' వేసి, మోతపుట్టిస్తున్నారు. ఏమిటి విశేషం? ఏదైనా శుభకార్యమా?

సుబ్బయ్య-అబ్బే! అలాంటి దేమీ లేదండి మొన్ననే, మా చేలో పండిన 'పండు మిరపకాయలు' ఇంటికి వచ్చాయి. వాటిని డాబామీద ఆరబోశాం. కాకులు, గ్రద్దలు వచ్చి వాటిని తన్నుకుని పోకుండా వుండటానికిగాను ఆ 'రికార్డుల' మోత పెట్టించాము-అంతే!...

లంకా వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి
(గుంటూరు)

★



కనులకింపగు సొగసు
మీరు చల్లని, హాయి గలిగించే, "'హేజ్‌లైన్' స్నో,"
అత్యుష్ణ ప్రాంతములందు చర్మసౌందర్యమును
గలిగించుటకు దివ్యమైనట్టిది, వాడుచున్నప్పుడు, అది
అతిసున్నితమైన చర్మమును శమనపర్చుచూ, మృదువుగాను,
తెల్లగాను వుంచును. చోరనిరోధక ప్యాకింగ్
అసలైన సరుకును గ్యారంటీ చేయుచున్నది.
For the Skin
HAZELINE SNOW
"'HAZELINE' SNOW"
"'హేజ్‌లైన్' స్నో"
ట్రేడ్ మార్కు
బ్రోస్ వెల్కమ్ ఉత్పత్తి



CHITRALEKHA